ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
9-7-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 159, పేజీలు : 10+2 వెల : 8.00

కేదార్‌నాథ్‌లో ఇక మొబైల్స్ బంద్
5లో
అలసిపోను.. వెనకడుగు వేయను: శరద్ పవార్


శనివారం హన్మకొండలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తున్న ప్రధాని మోదీ. చిత్రంలో తెలంగాణ గవర్నర్ తమిళిసై, కేంద్రమంత్రి గడ్కరీ, కిషన్ రెడ్డి ఉన్నారు.

## కెసిఆర్‌పై 'నిఘా' గురి

- తొమ్మిదేళ్లుగా నియంత పాలనలో మగ్గుతున్న తెలంగాణ
- బిఆర్ఎస్, కాంగ్రెస్ జూటా పార్టీలు
- దళితులకు మూడెకరాల భూమి ఏదీ?
- రైతు రుణమాఫీ, నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్ ఇళ్లు.. అన్నీ హుళక్కి
- వరంగల్లు విజయోత్సవ సంకల్ప సభలో ప్రధాని మోదీ

**హన్మకొండ, జులై 8, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ కుటుంబం చేసిన అవినీతిపై కేంద్ర దర్యాప్తు సంస్థలు గురిపెట్టాయని ప్రధాని నరేంద్ర మోడీ సంచలన వ్యాఖ్యలు చేశారు. చేసిన స్కాంల నుండి బయటపడేందుకే కెసిఆర్ కొత్త నాటకాలను తెరపైకి తెస్తున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిపై తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. వరంగల్ పర్యటనలో భాగంగా శనివారం హన్మకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సభ వేదికగా రూ.6100 కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ప్రధాని అనంతరం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభలో కెసిఆర్ టార్గెట్‌గా కీలక వ్యాఖ్యలు చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు మోడీని తిట్టడం.. కుటుంబ పార్టీని పోషించడం.. తెలంగాణ ఆర్థిక వ్యస్థను నాశనం చేయడం.. రాష్ట్రాన్ని అవినీతిలో కూరుకుపోయేలా చేయడమే నాలుగు ప్రధాన పనులని విమర్శించారు. దేశంలో అందరికంటే అతిపెద్ద అవినీతి సర్కార్ కెసిఆర్‌దేనని దుయ్యబట్టారు. తెలంగాణలో ఆరంభమైన బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి ఢిల్లీ వరకు చేరిందన్న ఆయన అందుకే కేంద్ర నిఘా సంస్థలు తెలంగాణపై గురిపెట్టాయని అన్నారు.

చారిత్రాత్మకమైన నేపథ్యం కలిగిన వీరవనితలు సమ్మక్క, సారక్కలు ఏలిన, కాకతీయ వంశీయులైన రాణిరుద్రమదేవి పరిపాలించిన ప్రాంతాన్ని సందర్శించడం గొప్పవరంగా ఆ అవకాశాన్ని కల్పించిన ఓరుగల్లు ప్రజానీకానికి మొదటగా అభినందనలు తెలుపుతున్నానని ప్రధాని మోడీ తెలుగులో ప్రసంగాన్ని ప్రారంభించారు. తెలంగాణలో సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలను ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ విస్మరించిందన్నారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలను బీఆర్ఎస్ ప్రభుత్వం దగా చేసిందని, కేసీఆర్ తన కుటుంబానికి మాత్రం ఉపాధి కల్పించుకున్నారని ఎద్దేవా చేశారు. మిగులు రాష్ట్రంగా ఏర్పడ్డ తెలంగాణ ≫2


శనివారం హర్యానాలోని సోనిపట్‌లో దుక్కిదున్ని నాట్లువేస్తున్న రాహుల్ 2లో

### ట్రాక్టర్‌తో దుక్కి దున్ని.. నాట్లు వేసిన రాహుల్

# వచ్చేది కురుక్షేత్ర యుద్ధమే


శనివారం కళ్యాణదుర్గంలో బటన్ నొక్కి రైతుల ఖాతాల్లో నగదును జమచేస్తున్న సిఎం జగన్

## ప్రజలంతా సైనికులు కావాలి
### ప్రపంచానికే ఆదర్శంగా ఆర్‌బికెల రూపకల్పన
### రైతు సంక్షేమమే సర్కార్ లక్ష్యం
### వైఎస్సార్ రైతు దినోత్సవ సభలో సిఎం జగన్

**అనంతపురం, జులై 8 ప్రభాతవార్త బ్యూరో :** రానున్నది మహాకురుక్షేత్ర సంగ్రామం అని మీ బిడ్డమీకు మేలు చేసిఉంటే సైనికుల్లా మీరే అండగా నిలబడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. వైఎస్ఆర్ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గంలో నిర్వహించిన వైఎస్ఆర్ రైతు దినోత్సవంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శనివారం పాల్గొన్నారు. తొలుత వేదికపై దివంగత నేత వైఎస్ఆర్ విగ్రహానికి ముఖ్యమంత్రి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రైతులందరికీ మేలు చేయాలన్నదే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విధానం అన్నారు. దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి రైతుల గుండెల్లో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచి ఉంటారన్నారు. నాన్న గుర్తుకువస్తే రైతులు గుర్తుకు వస్తారని, ఉచిత విద్యుత్ గుర్తుకు వస్తుందని, జలయజ్ఞం గుర్తుకు వస్తుందని, ఆరోగ్యశ్రీ, 108, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇళ్ల నిర్మాణాలు వంటి ప్రతి పథకంలోనూ మహానేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి గుర్తుకు వస్తారన్నారు. దివంగతనేత వైఎస్ఆర్ భౌతికంగా లేకున్నప్పటికీ ఆయన కొనసాగించిన సంక్షేమ పథకాలు ఎప్పటికీ ప్రజలు మర్చిపోరని, మహానేత జ్ఞాపకార్థమై నేడు అనేక పథకాలకు వైఎస్ఆర్ పేరును పెడుతున్నామన్నారు. రైతులను ఆదుకోవాలన్న లక్ష్యంతో ఏ సీజన్‌లో నష్టపోయిన పంటలకు ఆసీజన్‌లోనే భీమాపరిహారాన్ని అందిస్తున్నామన్నారు. గత ఏడాది నష్టపోయిన పంటకు నేడు రూ.1117 కోట్లు భీమా పరిహారాన్ని 10.2 లక్షల మంది రైతులకు అందించడం జరుగుతోందన్నారు. అంతేకాకుండా గతనాలుగేళ్లలో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీపాలనలో మీబిడ్డ రూ.7802 కోట్లు రైతుసంక్షేమానికిభీమాను అందిస్తే.. ≫6

## సంక్షేమానికి ప్రతిరూపం వైఎస్
### సిఎం జగన్‌లో ప్రజలు వైఎస్‌ను చూస్తున్నారు..
### రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ 74వ జయంతి వేడుకలు
### డిజిటల్ క్యాంపెయిన్ నిర్వహించిన కార్యకర్తలు


శనివారం వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సభలో ప్రసంగిస్తున్న సజ్జల

**విజయవాడ, జూలై8, ప్రభాతవార్త ప్రతినిధి :** సిఎం జగన్‌లో రాష్ట్ర ప్రజలు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని చూసుకుంటున్నారన్నారని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జలరామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. తండ్రి ఆశించిన ప్రజాసంక్షేమాన్ని సిఎం జగన్ అమలుచేస్తున్నారన్నారు. సంక్షేమానికి పర్యాయపదంగా నిలిచిన నాయకుడు దివంగత వైయస్ రాజశేఖరరెడ్డి అన్నారు. తెలుగు ప్రజలకు ఆయన ఆదర్శంగా నిలిచారన్నారు. ఉభయ తెలుగురాష్ట్రాల చరిత్రలో నిలిచిన మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి అన్నారు. ప్రజల మధ్య నుంచి వచ్చిన నాయకునిగా రాబోయే తరాలుకూడా వైఎస్సాఆర్‌స్మరించుకుంటూనే ఉంటారన్నారు. ఆయన హయాంలో రైతులకు అనేక సంక్షేమ ఫలాలు అందాయి. రైతులకు వ్యవసాయాన్ని పండుగ చేసిన మహానేత వైయస్ఆర్. వైయస్ఆర్ జయంతిని రైతు దినోత్సవంగా సిఎం జగన్ ప్రకటించారన్నారు. తండ్రి స్ఫూర్తితోనే సిఎం జగన్ రైతులకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారు. రాష్ట్ర ప్రజలకు సిఎం జగన్ సుపరిపాలన అందిస్తున్నారన్నారు.

గత నాలుగేళ్ల సిఎం జగన్ తన పరిపాలనలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాయన్నారు. ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. సిఎం జగన్ పాలనకు నిదర్శనంగా జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతమైందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పూర్తి సంతృప్తి స్థాయిలో ఉన్నారన్నారు. సిఎం జగన్ పరిపాలనను ప్రకృతి కూడా దీవించడంతో సకాలంలో వర్షాలు పడుతున్నాయి. దివంగత మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యవహారాల సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మహానేత వైఎస్సార్ జయంతి వేడుకలు వైఎస్సాఆర్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మెరుగ నాగర్జున, ఎంపీ నందిగం సురేష్, శాసనమండలి చీఫ్‌విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వరరావు తదితరులతోకలిసి భారీకేక్‌ను కట్ చేసారు. అనంతరం ≫2



## రోజుకో ఘోరం ప్రతిచోట ప్రభుత్వ టెర్రరిజం
### ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయం: చంద్రబాబు

**అమరావతి, జులై 8, ప్రభాతవార్త ప్రతినిధి:** బకాయిలు చెల్లించాలని కోరినందుకు ధర్మవరంకు చెందిన చేనేతల వర్గ వస్త్ర వ్యాపారులపై విజయవాడలో వైఎస్సార్సీ గూండాలు అమానుష దాడికి పాల్పడ్డారని, బాధితులను నగ్నంగా వీడియోలు తీసి వికృతానందం పొందరని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు విమర్శిస్తూ ట్వీట్ చేశారు. రోడ్డువేయమని డిప్యూటీ సిఎంను అడిగిన దానికి చిత్తూరు జిల్లాలో దళిత వర్గానికి చెందిన కానిస్టేబుల్‌పై కేసు పెట్టి, సస్పెండ్ చేశారన్నారు. ప్రకాశం జిల్లాలో పింఛన్ డబ్బు అడిగిన వితంతు మహిళపై కేసు పెట్టారన్నారు. రోజుకో ఘోరం, ప్రతి చోటా ప్రభుత్వ టెర్రరిజం ఇదీ రాష్ట్రంలో ≫2



## 10 నుంచి ఫీవర్ సర్వే
### డెంగ్యూ, మలేరియా, ఇతర విషజ్వరాల నియంత్రణకు చర్యలు: మంత్రి రజని

**విజయవాడ, జులై8, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో తరుణ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజని తెలిపారు. ఈ నెల 10 నుంచి ఫీవర్ సర్వే ప్రారంభించే విధంగా అధికార యంత్రంగాన్ని సంసిద్ధం చేసామన్నారు. డెంగీ, మలేరియా వంటి విషజ్వరాల నియంత్రణకు ఇప్పటికి కార్యాచరణ చేపట్టామన్నారు. గతంలో జ్వరాలు ప్రబలిన ప్రాంతాలను హాట్ స్పాట్లుగా గుర్తించి, నియంత్రణ చర్యలు ప్రాంభించాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసామన్నారు. రాష్ట్రంలో తరుణం(సీజన్) మారుతున్న పరిస్థితి అన్నారు. వర్షాలు కురుస్తున్న క్రమంలో పారిశుద్ధ్య నియంత్రణ చర్యలను తీసుకుంటామన్నారు. దోమలు నివారణకు ఫాగింగ్, దోమ తెరల పంపిణీ కార్యక్రమాలు ప్రారంభించాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. ఆసుపత్రుల్లో వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు. మందుల కొరత రానీయకూడదన్నారు. డెంగీ, మలేరియా జ్వరాల నిర్ధారణ కిట్లు సబ్ ≫2

## జెసి, కేతిరెడ్డి మధ్య సవాళ్ల పర్వం
### తాడిపత్రిలో వేడెక్కిన వాతావరణం
### జెసి వ్యాఖ్యలకు ఘాటుగా స్పందించిన ఎమ్మెల్యేలు


**తాడిపత్రి,జులై8,ప్రభాతవార్త:** తాడిపత్రిలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డిల మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లు తీవ్రస్థాయికి చేరుకోవడంతో వాతావరణం వేడెక్కింది. తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డిని ఉచిత పంట బీమా విషయంలోనూ, ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డిని ఆహార్యం, శుభోదయం విషయంలోనూ జెసి ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం విమర్శించడంతో వారిద్దరూ శనివారం ఘాటుగా స్పందించారు. అనంతపురం జిల్లా తాడిపత్రిలోని పెన్నానది వంతెన సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్కును, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి భారీ విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించిన ఎమ్మెల్యే పెద్దారెడ్డి మీడియాతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. ఎమ్మెల్యే అయినంత మాత్రాన వ్యవసాయం చేయకూడదని చట్టం లేదని, అందరి రైతుల్లాగా మా కుటుంబ సభ్యులకు కూడా పంటల బీమా మంజూరైందని ఆయన తెలిపారు. మార్కెట్ ధరలకు తక్కువకాకుండా తాము ఇతరులతో భూములు కొనుగోలు చేశామని, జెసి కుటుంబంలా ఇతరుల భూములను దౌర్జన్యంగా లాక్కునే సంస్కృతి మాది కాదని ఆయన అన్నారు. గత రెండు నెలలుగా జెసి ప్రభాకర్‌రెడ్డి వైఎస్సార్సీ నాయకులను విమర్శించడమే పనిగా పెట్టుకున్నాడని, తన వద్ద ఉన్న సాధారణ వ్యక్తులతో పనికిరాని విమర్శలు చేయిస్తూ తన ఉనికిని చాటుకోవడానికి ప్రయత్నిస్తున్నాడని విమర్శించారు. రాజకీయంగా తన ఉనికిని కోల్పోతున్నాననే భయంతో ఏది పడితే అది మాట్లాడుతున్నాడని, వ్యవసాయంపై నాకున్న మక్కువతోనే పండ్లతోటలను పెంచుకుంటున్నాని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయంలేని జేసీకి ఎలా వ్యవసాయం చేయాలో నేర్పిస్తానని, ప్రజలపై పడి దోచుకుంటూ, వారిని మభ్యపెడుతూ మళ్లీ అధికారం చేజిక్కించుకోవాలని చూస్తున్నాడని ఎద్దేవా చేశారు. మున్సిపల్ అభివృద్ధికి తాము పనిచేస్తుంటే అడ్డుకునేది జెసియేనని, పోలీసు అధికారులను ఎదిరించే బెదిరించే సంస్కృతి జెసిదేనని ఎమ్మెల్యే విమర్శించారు. దమ్ముంటే నీవు గాని, నీకు చెందిన వ్యక్తులు గాని నా తోటలో అడుగుపెట్టి చూడాలని, వైఎస్ జగన్ పెట్టిన బిక్షగా భావిస్తున్న ఎమ్మెల్యే పదవి లేకపోతే నీ కారుకూతలకు తాడిపత్రి వీధుల్లో మెట్టుతో కొడుతూ తిప్పేవాడినని ఎమ్మెల్యే ఘాటుగా మాట్లాడారు.

నేను పెద్దపప్పూరుకు వచ్చి ఒకసారి మాట్లాడితేనే ఏడుస్తున్నావ్, రెండోసారి వచ్చి మాట్లాడితే రక్తం కక్కుకొని చస్తావంటూ జెసి ప్రభాకర్‌రెడ్డిని ఉద్దేశించి ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఘాటుగా విమర్శించారు. తన కటింగ్ గురించి, వాడే వాహనం గురించి మాట్లాడిన జెసిపై ఆయన తీవ్ర వ్యక్తిగత విమర్శలు గుప్పించారు. నడవడం చేతగాని జేసీకి రాజకీయాలు ఎందుకని, తాడిపత్రిని సంకనాకిచ్చిందని జెసినే కదా అని ఆయన విమర్శించారు. తాను విదేశాల్లో చదువుకున్నప్పుడు వెయిటర్‌గా పని చేశానంటూ తప్పుడు మాటలు మాట్లాడుతున్న జెసి తన కొడుకును విదేశాల్లో చదివిస్తున్నప్పుడు మసాజ్‌లు చేసేవాడా అంటూ వ్యంగంగా మాట్లాడారు. తెలంగాణా నుంచి వలసవచ్చిన జెసి కుటుంబం అడ్డదారుల్లో సంపాదించి ప్రజలను దోచుకున్నారని ఆయన విమర్శించారు. సిమెంట్ ఫ్యాక్టరీల వద్ద, గ్రానైట్ ఫ్యాక్టరీల వద్ద దోచుకొనే మీరా నన్ను విమర్శించేదని పేర్కొన్నారు.

### సోము వీర్రాజు సహా 10మందితో బిజెపి జాతీయ కార్యవర్గం 2లో

## వచ్చే ఎన్నికల్లో 'వారాహి' యాత్ర ప్రభావం అధికం
### జనసేన అధినేత పవన్
### నేటినుంచి మలివిడత యాత్ర

**విజయవాడ,జులై8,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలను తన వాదనతో ఏకీభవిస్తున్నారనే బలీయమైన నమ్మకం తనకుందని జెఎస్సీ నేత పవన్ కళ్యాణ్ స్పష్టం చేసారు. ఆయన జనసేన ముఖ్యనేతలు, పార్టీ కీలక నేతలు, ముఖ్య కార్యకర్తలతోను, వారాహి యాత్రపై తన అవగాహన అంశాన్ని వెల్లడించారు. శనివారం పవన్ ఇక్కడి పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా పదేళ్లుగా మనం చేస్తున్న రాజకీయ పోరాటాన్ని ప్రజలు గుర్తిస్తున్నారన్నారు. మనచిత్తశుద్ధిని నమ్ముతున్నారన్నారు. అధికారంముఖ్యంగా మనం ఉద్యమించడం లేదు. ప్రజలు అధికారపార్టీ ట్రిక్కులకు, జిమ్మిక్కులకు నష్టపోకుండా ప్రయత్నిస్తున్నామన్నారు. ప్రజలు మన వాదన వింటున్నారు. తొలి విడుత వారాహియాత్ర సార్వత్రిక ఎన్నికల్లో గట్టి ముద్ర వేస్తుందన్నారు. వారాహి యాత్రకోసం పడిన కష్టం వృథాకాదన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన అదికార పార్టీ గట్టి ప్రతిఘటనను ఇస్తుందన్నారు. మలి విడుత యాత్రను కుడా ఇదే విధంగా పట్టుదలతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మనం ఎంత బలంగా ముందుకెళ్తే, రాష్ట్రానికి అంత మేలు జరుగుతుందన్నారు. ఈ నెల9వ తేది ఆదివారం నుంచి రెండో దశ వారాహి విజయయాత్ర ప్రారంభమవుతుంది. ఏలూరు నుంచి ఈ యాత్రను



ప్రారంభిస్తారు. ఆదివారం సాయంత్రం 5గంటలకు ఏలారులో పాత బస్‌స్టాండ్ అంబేద్కర్ కూడలిలో బహిరంసభ నిర్వహించనున్నారు.

10వ తేదిన మధ్యాహ్నాం 12 గంటలకు ఏలూరు జనవాణి నిర్వహించనున్నారు. సాయంత్రం ఆరు గంటలకు ముఖ్యనాయకులు, వీర మహిళలతో పవన్ సమావేశం అవుతారు. 11వ తేదిన మధ్యాహ్నాం 12 గంటలకు దెందులూరు నియోజకవర్గ ముఖ్యనాయకులు, వీరమహిళలతో జనసేనాని భేటీ అవుతారు. సాయంత్ర 5గంటలకు తాడేపల్లి గూడెం చేరుకుంటారు. 12వ తేదిన సాయంత్రం 5గంటలకు తాడేపల్లిగూడెంలో బహిరంగ సభలో పవన్ కల్యాణ్ ప్రసంగిస్తారు.



శనివారం వైఎస్ఆర్ సమాధి వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పిస్తున్న సిఎం వైఎస్ జగన్

# తండ్రికి తనయుడి నివాళులు

## ఇడుపులపాయలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

**వేంపల్లె, జూలై 8, ప్రభాతవార్త :** తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సమాధి వద్ద ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఘనంగా నివాళు లర్పించారు. డాక్టర్ వైఎస్ఆర్ 74వ జయంతి సందర్భంగా శనివారం ఇడుపులపాయకు ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేరుకున్నారు. ముందుగా హెలిప్యాడ్ వద్ద జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, జిల్లా కలెక్టరు విజయరామరాజు, జేసీ గణేష్ కుమార్, డీఐజీ సెంథిల్‌కుమార్, ఎస్పీ అన్బు రాజన్, తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వైఎస్ఆర్ సమాధి వద్దకు చేరుకున్న సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన తండ్రి సమాధి వద్ద పుష్ప గుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. మౌనం పాటించి ప్రార్థనలు చేశారు. అక్కడే ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. వైఎస్ భారతి, వైఎస్ విజయమ్మ, కుటుంబ సభ్యులు నివాళులర్పించారు. అలాగే ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, రాష్ట్ర అటవీ, విద్యుత్, పర్యావరణ శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, జడ్పీ ఛైర్మన్ ఆకెపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీలు గోవిందురెడ్డి, గంగుల ప్రభాకర్‌రెడ్డి, పోతుల సునీత, రమేష్‌యాదవ్, ఎమ్మెల్యేలు రాచమల్లు ప్రసాద్‌రెడ్డి, డాక్టర్ సుధ రఘురామిరెడ్డి, గడికోట శ్రీకాంత్‌రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, మేడా మల్లికార్జునరెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు, డిప్యూటి మేయర్ జఖియాఖనం, ఆర్టీసీ ఛైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డి, పరిశ్రమల సలహాదారు రాజోలి వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అలాగే కలెక్టరు విజయరామరాజు, ఎస్పీ అన్బురాజన్, జేసీ గణేష్‌కుమార్, ఆర్డీవో వెంకటేశ్వర్లు, పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఇడుపులపాయలో సింహాద్రిపురం మండల ప్రజా ప్రతినిధులు, నాయకులతో సీఎం సమావేశమై పలు అంశాలపై చర్చించారు.

# ఫీవర్ సర్వే

≫ సెంటర్లు, విలేజీ,అర్బన్ క్లినిక్‌ల్లో అందు బాటులో ఉంచామన్నారు.పారిశుద్ధ్యం విషయంలో పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలు సమన్వ యంతో చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసామన్నారు.సురక్షిత మంచినీరు,వ్యక్తిగత పరిసరాల శుభ్రతపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు 15 రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసామన్నారు. ప్రజలకు అందుతున్న మంచినీరు విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు. సురక్షిత మైన మంచినీరు ప్రజలకు అందించాలన్నారు. పంచాయతీల కార్యదర్శులతో వైఎస్సార్ విలేజీ హెల్త్ క్లినిక్‌లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది కలిసి పని చేయాలన్నారు. ప్రజలు ఆరోగ్యం విషయంలో అందరు బాధ్యతగా ఉండా లని సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖముఖ్యకార్యదర్శి మువ్వ తిరుమల కృష్ణప్రసాద్, కార్యదర్శి మంజుల తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్‌పై 'నిఘా' గురి

≫రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి దించారని ధ్వజమెత్తారు. తెలంగాణలో ఉన్న గిరిజనులకు, దళితులను, బడుగు బలహీన వర్గాలను దగా చేశారన్నారు. ఎన్నికల సమయంలో దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పిన మాట విస్మరించారని తెలిపారు. పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కట్టిస్తానన్న మాటలు నీటి మూటలయ్యాయని తెలిపారు. నిరుద్యోగులకు భృతి నెలకు మూడు వేల రూపాయలు ఇస్తానని నిరుద్యోగులను సైతం మోసం చేశారని కేసీఆర్‌పై నిప్పులు చెరిగారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బిఆర్ఎస్ కాంగ్రెస్ రెండు పార్టీలు జుటా పార్టీలని తెలిపారు. దేశంలో కాంగ్రెస్ సుదీర్ఘ పరిపాలనలో దేశం అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉండేదని గత పది సంవత్సరాలుగా కేంద్రంలో తమ ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రపంచ దేశాల్లో అతిపెద్ద ఐదవ ఆర్థిక శక్తిగా ఎదగడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అవినీతి లేని పరిపాలనను అందిస్తున్నామని తెలంగాణలో సైతం అవినీతి లేని పాలన కావాలంటే రాబోయే రాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో బిజెపి పార్టీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం అన్ని రకాలుగా సహకరిస్తూ నిధులు మంజూరి చేస్తుంటే అట్టి నిధులు తామే ఇస్తున్నట్లు కేసీఆర్ ప్రభుత్వం మభ్య పెడుతున్నదన్నారు. కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్‌గడ్కరీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇతర రాష్ట్రాలతో అనుసంధానం చేస్తూ అనేక జాతీయ రహదారులను వేల కోట్ల రూపాయలతో నిర్మించామన్నారు. తెలంగాణ ఇతర రాష్ట్రాలకు సౌకర్యవంతమైన నాలుగు లైన్ల రోడ్డలను నిర్మించడంతో ఇతర రాష్ట్రాలకు రవాణా ఎగుమతులు, దిగుమతులకు రహదారులు కేంద్రబిందువుగా నిలిచాయన్నారు. తెలంగాణ బిజెపి అధ్యక్షులు కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బిజెపి రాష్ట్ర అధ్యక్ష స్థానాన్ని ఇచ్చినందుకు మొదటగా ప్రధాని మోడి, కేంద్రపార్టీకి కృతజ్ఞతలు తెలుపుతున్నానని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి తేవడానికి రాష్ట్ర నాయకుల సమన్వయం చేసుకొని తన శక్తివంచనలు లేకుండా కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో ఉన్న బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలే కలుస్తాయని తాము ఏ పార్టీతో కలువబోమని స్పష్టం చేశారు.

## బిజెపి జాతీయ కార్యవర్గంలోకి సోము వీర్రాజు, బండి సంజయ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై8:** బిజెపి అధిష్ఠానం నూతనంగా బిజెపి జాతీయ కార్యవర్గంలో 10 మంది నేతలకు చోటు కల్పించింది. ఎంపీ, తెలంగాణ బిజెపి మాజీ రాష్ట్ర అద్యక్షుడు బండి సంజయ్, ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షులు సోము వీర్రాజులను జాతీయ కార్యవర్గంలోకి తీసుకుంది.వీరితో పాటు హిమాచల్ ప్రదేశ్ మాజీ అధ్యక్షుడు సురేశ్ కశ్యప్, బిహార్ మాజీ అధ్యక్షుడు సంజయ్ జైశ్వాల్, చత్తీస్‌గఢ్ సీనియర్ నేత విష్ణుదేవ్ సాయి, పంజాబ్ మాజీ అధ్యక్షుడు అశ్విని శర్మ, జార్ఖండ్ మాజీ అధ్యక్షుడు దీపక్ ప్రకాశ్, రాజస్తాన్ సీనియర్ నాయకుడు కిరోడీ లాల్ మీనా, రాజస్థాన్ మాజీ అధ్యక్షుడు సతీష్ పూనియాలకు కూడా బిజెపి జాతీయ కార్యవర్గంలో చోటు లభించింది.

# ట్రాక్టర్‌తో దుక్కి దున్ని.. నాట్లు వేసిన రాహుల్

**సోనిపట్, జులై 8:** కాంగ్రెస్‌లో అగ్రనేత రాహుల్ గాంధీ రైతుగా మారారు. శనివారం ఉదయం హర్యానాలోని సోనిపట్‌లో ఆకస్మికంగా పర్యటించిన ఆయన, పొలంలోకి దిగి ట్రాక్టర్‌తో దుక్కిదున్నారు. నాట్లేశారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలను కాంగ్రెస్ తమ ట్విట్టర్ ఖాతాలో పంచుకోగా, ప్రస్తుతం ఇది వైరల్‌గా మారాయి. ఢిల్లీ నుంచి సిమ్లా వెళ్తున్న ఆయన మార్గమధ్యంలో సోనిపట్‌లో ఆగారు. బరోడా, మదీనాలోని పలు గ్రామాల్లో తిరిగిన ఆయన, పొలం పనుల్లో ఉన్న రైతులతో ముచ్చటించారు. ఆ తర్వాత పొలంలోకి దిగి ట్రాక్టర్ నడిపారు. రైతులతో కలిసి వరి నాట్లేశారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భారత్ జోడో యాత్ర చేపట్టిన తర్వాత నుంచి రాహుల్ ఈ మధ్యకాలంలో అనేక రంగాలకు చెందిన ప్రజలతో మమేకమవుతున్నారు. ఇటీవల ఢిల్లీ-ఛండీగఢ్ హైవేపై ట్రక్కు నడిపి లారీ డ్రైవర్ల సమస్యలను స్వయంగా తెలుసుకున్న ఆయన, ఆ తర్వాత ఓ మెకానిక్ దుకాణంగా బండిని రిపేర్ చేస్తూ కనిపించారు. ఇటీవల అమెరికాలో పర్యటించిన సమయంలోనూ రాహుల్ ట్రక్కులో ప్రయాణించిన విషయం విదితమే.



శనివారం హరిద్వార్‌లో గంగా స్నానంకోసం అధికసంఖ్యలో వచ్చిన కన్వరియాలు

# దేశ రాజకీయాల్లో వైఎస్సార్సీ స్వతంత్రంగా ఉంటుంది

## ఇండిపెండెంట్‌గా ఉండే సిఎం జగన్ కేంద్రం నుంచి నిధులు తీసుకుని వస్తున్నారు:సజ్జల

**విజయవాడ, జులై8, ప్రభాతవార్తప్రతినిధి:** దేశ రాజకీయాల్లో తమ పార్టీ స్వతంత్రంగానే వ్యవహ రిస్తుందని వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఏపీ ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు.సీఎం జగన్మోహన రెడ్డి తమ ప్రభుత్వం కేంద్రంతో సహకారించే వైఖరినే అవలంభిస్తుందని వెల్లడించిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.

శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్రంతో తమ ప్రభుత్వం స్నేహపూర్వకంగా వ్యవహరిస్తోందన్నారు.పేదరికాన్ని నిర్మూలించే రీతిలో రా ష్ట్రాభివృద్ధి జరగాలన్నదే తమ ప్రభుత్వ కీలక లక్ష్యమన్నారు.స్వతంత్రంగాను ఉంటూ కేంద్రంతో సీఎం జగన్ సఖ్యతను కలిగి ఉంటున్నా రన్నారు. చంద్రబాబు ఎన్ని కారుకూతలు కూసినా, సీఎం జగన్ కేంద్రంతో సమన్వయంతో ఉంటూ రాష్ట్రాభివృద్ధికి నిధులు తీసుకుని వస్తున్నారన్నారు. రాజకీయ విధానాల విషయంలో తమ పార్టీ వైఖరి తమకు ఉందన్నారు. ఎన్డీఏతో కలవాలని తెలుగు దేశం పార్టీ ఆరాటపడుతుందన్నారు. ఎన్డీఏ మీటింగ్‌కు టిడిపిని పిలుస్తారా?, చంద్రబాబు వెళ్తారా! అన్నది భారతీయ జనతాపార్టీకి, తెలుగు దేశం పార్టీకి సంబంధించిన విషయమన్నారు. అధికారం కోసమే కలిసే ప్రయత్నం చేస్తే ఆ కూటమికి రంగు,రుచి,వాసన ఉండదన్నారు. మోడీని ఇష్టం వచ్చినట్లు తిట్టిందీ చంద్రబాబునేని అన్నారు. బీజేపీకి పార్టనర్‌గా ఉండి కుడా చంద్ర బాబు కేంద్రం నుంచి ఒక్కటి కుడా సాధించకు రాలేకపోయారన్నారు. జగన్ ఇండిపెండెంట్‌గా ఉండి కుడా కేంద్రం నుంచిఇ నిధులు తీసుకుని రాగలుగుతున్నారన్నారు.అవసరం అయినప్పుడు ఏ అంశంపైనైనా అభిప్రాయాలను నిర్భయంగా చెప్పగలుగుతున్నారన్నారు.

2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలనే చంద్రబాబు మళ్లీ ఇప్పుడు వల్లె వేస్తున్నారన్నారు.ఆ హామీలు నేరవేర్చకుండా ప్రజలను ఆయన ఘోరంగా మోసం చేసిన విషయం స్పష్టమైందన్నారు.ప్రజలకు జ్ఞాపక శక్తి తకువని చంద్రబాబు అనుకుంటున్నారన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా వ్యక్తిత్వ హననం చేసిందే చంద్రబాబేనన్నారు. దుర్మార్గపు ఆలోచన లతో వ్యవహరించే నైజం చంద్రబాబు దన్నారు. పవన్ కల్యాణ్‌కుడా ఆతాను ముక్కేనన్నారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:08/07/23

DAY - SINGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 774281
2nd Prize Rs.7000/- 30143
3rd Prize Rs.3500/-
05181 08982 09013 12605 16560
21919 58339 62849 73331 78590
4th Prize Rs.200/-
0576 2689 3182 3828 7256 8138 8174
8959 9176 9639
5th Prize Rs.100/-
3410 5182 5849 7094 7696 7735 8611
9294 9546 9671
6th Prize Rs.50/-
0053 1314 2466 3936 6306 7784 9197
0092 1359 2572 4200 6347 7845 9349
0230 1547 2654 4256 6495 8006 9456
0244 1571 2746 4310 6571 8094 9507
0268 1619 2765 4468 6632 8115 9531
0446 1647 2915 4519 6850 8253 9577
0511 1692 3109 4549 6892 8255 9703
0531 1825 3130 4668 7128 8269 9746
0573 1838 3158 4786 7143 8449 9844
0666 1843 3179 5151 7235 8592 9890
0676 1943 3396 5337 7319 8715
0843 2021 3470 5705 7423 8849
0968 2050 3489 5977 7427 8919
1131 2062 3695 6009 7477 9120
1167 2260 3902 6243 7627 9146

DAY - KUIL SERIES Dr No:194
1st Prize Rs.100000/- 132546
2nd Prize Rs.7000/- 49298
3rd Prize Rs.3500/-
03794 19102 35596 36110 36359
44002 49365 59866 67935 72951
4th Prize Rs.200/-
0318 0503 1039 1212 5278 6422 6994
7614 8828 9983
5th Prize Rs.100/-
0929 2879 4177 4560 5671 7104 8123
8634 8961 9092
6th Prize Rs.50/-
0082 1157 2473 4296 5873 6960 8765
0096 1323 2653 4297 5883 7171 8774
0106 1399 2671 4450 5951 7421 9058
0169 1636 2675 4628 6019 7430 9059
0188 1654 2804 4669 6064 7733 9261
0227 1660 2953 4860 6164 7936 9572
0338 1733 3250 4885 6168 7937 9683
0599 1743 3265 5245 6227 7946 9734
0664 1865 3430 5361 6364 8110 9851
0674 1895 3796 5384 6378 8113 9854
0881 1971 3891 5570 6382 8115
0927 2139 4048 5621 6411 8429
1004 2254 4065 5628 6429 8618
1008 2287 4112 5812 6437 8661
1124 2400 4145 5849 6459 8731

**ROSA DEAR DIAMOND SATURDAY**
DrawDate on:08/07/23

DAY - ROSA SERIES Dr No:194
1st Prize Rs.100000/- 452138
2nd Prize Rs.7000/- 28473
3rd Prize Rs.3500/-
17170 21997 44637 47155 54122
57250 79640 82125 85285 94873
4th Prize Rs.200/-
2702 3135 3979 4170 5626 5983 6647
7000 7159 7357
5th Prize Rs.100/-
1445 1667 3895 6030 7864 8006 8056
8064 9164 9854
6th Prize Rs.50/-
0022 1753 2825 4756 5885 7269 9281
0065 1754 2993 4758 5929 7328 9436
0137 1839 3093 4799 6072 7391 9383
0206 1939 3115 4859 6114 7395 9514
0434 2024 3157 4892 6147 7440 9577
0465 2127 3559 5142 6231 7525 9628
0468 2229 3720 5200 6320 7776 9802
0575 2390 3729 5352 6325 7898 9831
0749 2437 3810 5401 6491 7933 9881
0991 2461 3858 5458 6512 7941 9888
1003 2562 3871 5636 6770 7995
1116 2587 3877 5743 6799 8181
1214 2591 3950 5755 6801 8316
1223 2769 4150 5760 7046 8395
1583 2790 4492 5792 7068 9049

DAY - DEAR SERIES Dr No:194
1st Prize Rs.100000/- 539423
2nd Prize Rs.7000/- 55568
3rd Prize Rs.3500/-
02508 30525 37286 45991 58664
62458 70200 81716 93739 98263
4th Prize Rs.200/-
0987 3097 4111 4882 8090 8134 8558
7093 9199 9207
5th Prize Rs.100/-
1568 3784 4546 4680 5709 5769 7950
8408 8884 9523
6th Prize Rs.50/-
0028 1031 2873 4362 6002 7782 9253
0041 1080 2892 4696 6181 7802 9257
0092 1135 3091 4853 6319 7939 9266
0138 1240 3100 4855 6399 8027 9400
0155 1481 3131 4869 6411 8441 9431
0224 1611 3190 4959 6419 8590 9695
0274 1650 3230 4975 6702 8603 9781
0304 1765 3533 5080 6779 8914 9895
0633 1889 3787 5150 7127 8923 9953
0694 1919 3953 5388 7268 9032 9982
0734 1936 4033 5397 7517 9089
0745 2085 4039 5427 7539 9095
0751 2177 4044 5750 7586 9163
0878 2439 4101 5957 7602 9170
1021 2654 4191 5999 7748 9240

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:08/07/23

DAY - THANGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 775779
2nd Prize Rs.7000/- 35082
3rd Prize Rs.3500/-
00390 12005 34415 37608 46711
70635 83496 91892 98450 98843
4th Prize Rs.200/-
0058 1698 2111 4239 4244 5466 5514
6172 8508 8639
5th Prize Rs.100/-
0275 0825 2084 2441 2565 5035 5426
6044 6646 6740
6th Prize Rs.50/-
0119 1305 2550 4274 5206 7252 8605
0374 1415 2586 4288 5429 7316 8653
0443 1569 2610 4300 5511 7329 8871
0587 1650 2651 4371 5674 7368 8916
0657 1730 2968 4394 5681 7615 9065
0737 1748 3383 4490 5915 7729 9103
0781 1791 3397 4583 5953 7837 9377
0784 1816 3410 4602 5982 7970 9418
0786 1843 3882 4658 6017 7983 9588
0898 1949 3902 4720 6143 8106 9737
0992 2037 3913 4887 6453 8132
1079 2041 3955 4943 6967 8169
1120 2079 4055 5016 7040 8259
1173 2165 4124 5055 7157 8390
1301 2180 4171 5125 7227 8457

DAY - VAIRAM SERIES Dr No:53
1st Prize Rs.50000/- 256890
2nd Prize Rs.7000/- 22461
3rd Prize Rs.3500/-
13875 20399 21682 35143 38140
39710 45081 48679 66567 73722
4th Prize Rs.200/-
0066 1004 3771 4651 5229 5861 8410
8445 8753 9995
5th Prize Rs.100/-
0743 2046 2386 2776 3232 4162 7491
7968 8453 8711
6th Prize Rs.50/-
0060 1883 3149 5179 6958 7799 8890
0074 1947 3227 5335 7025 7991 8947
0265 2124 3262 5368 7058 8030 9134
0301 2125 3300 5432 7080 8174 9140
0811 2261 3541 5433 7093 8177 9204
0859 2295 3653 5751 7117 8316 9273
1123 2394 3672 5768 7265 8328 9696
1133 2641 3690 5899 7295 8401 9794
1138 2644 4039 5929 7528 8606 9860
1171 2692 4171 5933 7552 8607 9987
1248 2807 4323 5947 7571 8727
1276 2889 4400 5970 7652 8740
1339 2956 4850 6219 7721 8744
1451 3043 5033 6309 7723 8763
1644 3133 5077 6852 7757 8794

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:08/07/23

DAY - NALLANERAM SERIES Dr No:194
1st Prize Rs.50000/- 862208
2nd Prize Rs.7000/- 97067
3rd Prize Rs.3500/-
07960 17117 17694 21534 24416
25328 27842 29960 54188 57101
4th Prize Rs.200/-
0848 2285 2479 3464 4062 4265 4947
7000 7315 7872
5th Prize Rs.100/-
0037 0829 2862 3479 3853 4566 6331
8716 8854 9452
6th Prize Rs.50/-
0248 1609 2519 4039 5695 7462 9049
0281 1731 2646 4191 5759 7935 9061
0367 1850 2700 4231 5793 7999 9078
0462 1890 2739 4365 5936 8044 9409
0493 1970 2882 4498 6031 8121 9414
0791 1998 2893 4694 6060 8178 9455
0853 2034 3060 4744 6063 8211 9657
0874 2103 3119 4879 6246 8251 9790
0935 2254 3217 4890 6463 8341 9835
1045 2332 3515 4910 6563 8606 9865
1364 2339 3573 4928 6767 8622
1413 2450 3627 5470 6898 8676
1438 2481 3761 5474 7120 8702
1544 2517 3912 5478 7229 8796
1602 2518 3954 5626 7231 8979

DAY - MANI SERIES Dr No:53
1st Prize Rs.50000/- 178637
2nd Prize Rs.7000/- 93652
3rd Prize Rs.3500/-
10416 32371 38573 41897 46641
48701 54615 60452 61439 63434
4th Prize Rs.200/-
0406 0768 1070 1303 2893 2974 3933
6249 7001 8300
5th Prize Rs.100/-
1392 2183 3513 4411 4716 5168 7348
9592 9636 9789
6th Prize Rs.50/-
0117 2885 4251 5556 6948 8117 9126
0364 3079 4337 5626 7033 8127 9156
0370 3204 4389 5753 7076 8130 9224
0462 3339 4443 5877 7107 8139 9365
0559 3439 4510 5889 7283 8251 9385
0640 3460 4693 6169 7373 8370 9494
0888 3560 4784 6328 7453 8431 9496
1164 3749 4846 6345 7588 8443 9561
1203 3769 4967 6426 7594 8537 9741
1280 3805 5034 6472 7718 8596 9792
1671 3821 5181 6494 7812 8597
2053 3882 5276 6584 7850 8650
2817 3923 5314 6748 7906 8730
2825 4030 5325 6909 7950 8765
2834 4172 5447 6923 8073 9053

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:08/07/23

DAY - KUMARAN SERIES Dr No:194
1st Prize Rs.50000/- 938295
2nd Prize Rs.7000/- 62303
3rd Prize Rs.3500/-
10893 27201 34990 39631 47234
74522 81565 83058 92674 94329
4th Prize Rs.200/-
1607 2179 2788 3165 4157 4556 4977
5193 5888 7142
5th Prize Rs.100/-
1562 1959 3370 3432 3459 3802 5922
5964 7978 9355
6th Prize Rs.50/-
0001 2004 3270 4805 6448 7512 9164
0048 2040 3405 5124 6452 7573 9214
0645 2060 3444 5241 6591 7633 9231
0798 2117 3518 5515 6680 7801 9304
0919 2385 3549 5577 6859 7834 9422
0979 2430 3648 5634 7006 7959 9501
1056 2468 3997 5714 7029 8087 9537
1138 2519 4133 5801 7067 8109 9597
1170 2569 4154 5867 7213 8226 9676
1180 2816 4231 5878 7228 8418 9966
1302 2873 4292 6009 7279 8456
1343 2952 4529 6051 7313 8650
1536 2967 4581 6091 7338 8961
1590 3100 4667 6202 7369 9037
1899 3186 4801 6228 7449 9120

DAY - VISHNU SERIES Dr No:194
1st Prize Rs.50000/- 938135
2nd Prize Rs.7000/- 57968
3rd Prize Rs.3500/-
07694 14149 21803 36981 41412
50106 63316 67555 69584 93383
4th Prize Rs.200/-
0088 0654 0778 1276 3465 5242 8161
8230 8836 9617
5th Prize Rs.100/-
1243 1371 5509 5546 6323 7668 7681
8535 8675 8904
6th Prize Rs.50/-
0058 1669 2245 3758 5788 6912 8442
0116 1686 2261 3788 5865 7074 8663
0128 1691 2444 3885 5924 7167 8713
0170 1730 2674 3946 6233 7177 8889
0208 1809 3048 4013 6283 7263 8939
0262 1826 3063 4190 6578 7327 9035
0569 1881 3077 4536 6593 7379 9326
0686 1894 3132 4552 6648 7618 9717
0799 1903 3161 4961 6653 7725 9769
0835 1948 3235 5002 6709 7801 9861
1052 1951 3303 5005 6741 7917
1232 1964 3438 5068 6746 7978
1314 2048 3519 5204 6803 8171
1595 2071 3588 5205 6805 8210
1601 2088 3697 5627 6806 8290

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:08/07/23

SWARNALAXMI SERIES Dr No:194
1st Prize Rs.50000/- 454610
2nd Prize Rs.7000/- 98961
3rd Prize Rs.3500/-
19656 21429 32327 32667 43862
65222 65741 76371 76817 87746
4th Prize Rs.200/-
1041 2279 3587 5383 6265 6396 6657
7661 8185 9020
5th Prize Rs.100/-
2653 2951 2963 4658 4810 6099 6601
8441 9111 9239
6th Prize Rs.50/-
0050 1413 2685 4813 6926 8238 9253
0137 1464 3227 4909 7161 8436 9415
0192 1551 3378 4928 7240 8526 9447
0208 1600 3513 5022 7328 8574 9538
0451 1624 3814 5162 7432 8625 9587
0587 1737 3856 5164 7480 8636 9644
0590 1759 3864 5361 7515 8637 9657
0609 1812 3878 5461 7560 8720 9915
0707 2080 3920 5615 7713 8774 9958
0779 2249 3974 5630 7769 8884 9998
1127 2289 4030 5635 7777 8888
1138 2359 4231 5664 7951 8929
1318 2562 4311 5897 8013 8985
1355 2577 4322 5980 8208 9094
1361 2668 4692 6019 8215 9204

DAY - LION SERIES Dr No:53
1st Prize Rs.50000/- 742754
2nd Prize Rs.7000/- 64746
3rd Prize Rs.3500/-
18162 29636 31449 42384 53810
64301 75645 86176 97206 97629
4th Prize Rs.200/-
0597 0966 1262 1992 3846 4480 6061
6481 6923 7441
5th Prize Rs.100/-
0202 3920 5270 6574 7287 7677 7758
8309 9540 9812
6th Prize Rs.50/-
0007 1260 2817 4255 5975 7686 9551
0119 1277 2855 4291 6005 7687 9619
0218 1344 3041 4494 6113 7752 9639
0241 1542 3217 4572 6135 8062 9680
0474 1685 3327 4786 6350 8224 9760
0491 1789 3373 4915 6721 8473 9810
0551 1875 3499 5001 6776 8514 9849
0566 1887 3515 5096 6793 8544 9963
0635 1967 3652 5376 6844 8676 9970
0658 2121 3700 5412 6872 8801 9979
0724 2288 3744 5604 6926 8920
0816 2405 3816 5649 7126 8948
0877 2452 3829 5728 7414 9024
0956 2608 3921 5772 7608 9215
1089 2733 3956 5819 7658 9403

# ఎసి చైర్‌కార్, ఎగ్జిక్యూటివ్ క్లాస్‌లలో 25% డిస్కౌంట్

## రైల్వే బోర్డు కొత్తనిర్ణయం.. తక్షణమే అమల్లోకి..

**న్యూఢిల్లీ,జులై 8:** ఎసీ చైర్‌కార్, ఎగ్జిక్యూటివ్ క్లాస్ టికెట్‌దరలపై రైల్వేశాఖ కీలకనిర్ణయం తీసుకుంది. ఈ తరగతులు ఉన్న అన్ని రైళ్లలో టికెట్‌ధరపై 25 శాతం వరకూ డిస్కౌంట్ ఇచ్చేందుకు నిర్ణయించింది. వందేభారత్ సహా అనుభూతి, విస్టాడోమ్‌కోచ్‌లు ఉన్న రైళ్లకు కూడా ఇది వర్తిస్తుంది. ఆక్యుపెన్సీ ఆధారంగా టికెట్‌ధరలపై ఈ డిసౌంట్ ఇస్తారు. ఆక్యుపెన్సీ పెంచే లక్ష్యంతోరైల్వేబోర్డు ఈనిర్ణయం తీసుకుంది. టికెట్‌ధరలను నిర్ణయించే అధికారి ఆయా రైల్వేజోన్లలో ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్‌మేనేజర్లకు అధికారాలు దఖలుపరిచింది. దేశవ్యాప్తంగా వందేభారత్ రైళ్లు విరివిగా అందుబాటులోకి వస్తున్నాయి. కొన్ని రూట్లలో ఆదరణ బాగానే ఉన్నప్పటికీ మరికొన్ని రూట్లలోమాత్రం టికెట్‌ధరలు అధికంగా ఉన్న కారణంగా ఆక్యుపెన్సీ తక్కువగా ఉంటోంది. ఈనేపథ్యంలో రైల్వేబోర్డు కొత్త పథకంతో ముందుకువచ్చింది. అనుభూతి, విస్టా డోమ్ కోచ్‌లున్న రైళ్లసహా ఏసి చైర్‌కార్, ఎగ్జిక్యూటివ్ క్లాస్‌లున్న అన్నిరైళ్లకు ఈస్కీం వర్తిస్తుందని రైల్వేబోర్డు ప్రకటించింది. డిస్కౌంట్ మొత్తం మూలధరలో గరిష్టంగా 25శాతంవరకూ ఇస్తారు. రిజర్వేషన్, సూపర్‌ఫాస్ట్ సర్‌ఛార్జి, జీఎస్టీ వంటి ఇతర చార్జీలు అదనంగాఉంటాయి. గడచిన 30 రోజుల్లో 50శాతంకన్నా తక్కువ ఆక్యుపెన్సీ కలిగిన రైళ్లను పరిగణనలోనికి తీసుకోవచ్చని పేర్కొంది. డిస్కౌంట్‌నిర్ణయించే ముందు ప్రత్యామ్నాయ రవాణా సదుపాయాలను కూడా పరిగణనలోనికి తీసుకుంటారు.

# సంక్షేమానికి ప్రతిరూపం వైఎస్

≫ సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎంతోమంది నాయకులు వచ్చినా అరుదైన నాయకుడిగా డా.వైయస్.రాజశేఖరరెడ్డి నిలిచిపోయారన్నారు. మహానేత వైఎస్సార్ చనిపోయి ఇప్పటికి 10 సంవత్సరాలు దాటినా, ఇంకా దశాబ్దాలు దాటినా ప్రజలు ఆయనను మరిచిపోలేరని పేర్కొన్నారు. చరిత్రను ఒక మేలి మలుపు తిప్పి ప్రజల సంక్షేమం కోసం పాటుపడే నిజమైన పాలకుడు ఎలా ఉండాలో ప్రపంచానికి చాటిచెప్పిన మహానాయకుడు డా.వైయస్ఆర్ అన్న విషయం ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదన్నారు. చరిత్రలో యుద్ధాలు చేసారని, అశోకుడు చెట్లు నాటించెను అని పుస్తకాల్లో చదివామని సజ్జల పేర్కొన్నారు. అయితే ఆ రోజుల్లో ప్రజలకు ఏది అవసరమో, పాలకుడు ఏది చేసారో అలాంటి వారిని ప్రజారంజక పాలకులని, మహానాయకుడని, ప్రజల మనిషని, మహామనిషి అని సజ్జల కీర్తించారు. అయితే ఇప్పుడు రాచరికం పోయి ప్రజాస్వామ్యం వచ్చిందన్నారు. విధానపరంగా నిర్ణయాలు తీసుకుని పనులు చేసిన నాయకులు ఉండవచ్చు అని సజ్జల తెలిపారు. అయితే పార్టీల పరిమితులు ఉన్నప్పటికీ ఒక వ్యక్తిగా ఉమ్మడి రాష్ట్రంలో 8కోట్లమంది ప్రజల భాగ్యవిధాతగా చరిత్రలో మరచిపోలేని మహామనిషిగా నిలిచిపోయిన ఘనతను వైయస్ఆర్ సాధించారని సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. డా.వైయస్ఆర్ నాయకునిగా కోట్ల మందికి బంగారు భవిష్యత్తుకు నాంది పలికారని, భవిష్యత్ తరాలు కూడా చెప్పుకుంటారని సజ్జల తెలిపారుఒక వ్యక్తిగా డా.వైయస్ఆర్ తన కుటుంబాన్ని ప్రేమించారని, రాష్ట్రాన్ని తన కుటుంబమని అనుకున్నారని తెలిపారు. దేశానికి నేత అయితే దేశాన్ని కూడా తనకుటుంబమే అని డా.వైయస్ఆర్ అనుకునే వారని సజ్జల పేర్కొన్నారు. ఒక వ్యక్తి నుండి సమాజంలో మనిషిని ఎలా తీసుకువెళ్లవచ్చో డా.వైయస్ఆర్ చూపించారన్నారు. అలాంటి మహానేత వైఎస్సార్ మనమధ్య లేకపోవడం, రాష్ట్రం విడిపోవడం మన దురదృష్టమని సజ్జల ఆవేదన వ్యక్తం చేసారు. అయితే దివంగత వైయస్ఆర్ తనయుడు వై.యస్. జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా పరిపాలించడం మనం చేసుకున్న అదృష్టమని సజ్జల పేర్కొన్నారు. టిడిపి హయాంలోని గత ఐదేళ్ల చీకటి రోజులు తీసేస్తే సిఎం జగన్ బాధ్యతలు చేపట్టిన తరువాత ఈ నాలుగేళ్లలో జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రజానీకం చూస్తున్నారన్నారు. జగన్ ముఖ్యమంత్రి పీఠం అధిష్టించినప్పటినుండి రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు పడుతున్నాయన్నారు. అలాగే వైయస్ఆర్ అధికారంలో రాష్ట్రం ఎంత పచ్చగా ఉందో, ఈ రోజు జగన్ పాలనలో కూడా రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. ఎప్పుడూ చరిత్రలో ఊహించని విధంగా రాయలసీమకు వరదనీరు పంపించడం జరిగిందని సజ్జల తెలిపారు. రాష్ట్రమంతా చెరువులు, డ్యామ్‌లు నిండాయని, ఇప్పుడు ముందస్తుగా వర్షాలు పడ్డాయని, ముఖ్యమంత్రి జగన్ పాలనను ప్రకృతి దీవించిందని సజ్జల శ్లాఘించారు.ఒక నాయకుడిగా, పాలకుడిగా, ముఖ్యమంత్రిగా తిరుగులేని మెజారిటీతో అధికారంలోకి వచ్చిన వైయస్ జగన్మోహనరెడ్డి ఏమి చేస్తున్నారో ఎన్నిసార్లు చెప్పినా కూడా తనివితీరదని సజ్జల అన్నారు. ఇప్పటికే ఏడాది కాలంలో మేనిఫెస్టోలో చెప్పినవన్నీ పూర్తి చేసారని, సంక్షేమ క్యార్యక్రమాలపై క్యాలెండర్లు కూడా విడుదల చేసారని సజ్జల తెలిపారు.

**వైఎస్ రాజశేఖరెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్**

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోను వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి ఉత్సవాలు రాష్ట్రమంతటా ఘనంగా నిర్వహించారు. పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఆధ్వర్యంలో వైఎస్ జయంతి ఉత్సవాలు అన్ని జిల్లాల్లో జరిగాయి.రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా నివాళులర్పిస్తూ ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే ట్వీట్ చేసారు.వైఎస్సార్ తన చివరి శ్వాస వరకు ఆంధ్రప్రదేశ్ ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేసారు.ప్రజలంటే ఎనలేని ప్రేమ కలిగిన నాయకుడు వైఎస్సార్, ప్రజలు, కాంగ్రెస్‌కు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేనిదని ఖర్గే వ్యాఖ్యానించారు.

# టెర్రరిజం

≫పరిస్థితి అని పేర్కొన్నారు. ప్రజలకు రక్షణగా ఉండాల్సిన పోలీసుశాఖను వైఎస్సార్సీ అనుబంధ విభాగంగా మార్చిన దుస్థితే ఈ పరిస్థితికి కారణమని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వానికి తమ పోకడలపై ప్రజలు ఏమనుకుంటారో అని లేదన, సమాజం గమనిస్తోందని కూడ లేదన్నారు.. ఈ వైకాపా ప్రభుత్వ పాపాలకు ప్రజలు తిరుగులేని గుణపాఠం చెప్పటం మాత్రం ఖాయం అన్నారు.

**వారం - వర్జ్యం**

9-7-2023 ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తి పునర్వసు
సప్తమి రా.12-04; ఉత్తరాభాద్ర రా.12-59
వర్జ్యం ఉ.11-23 ల 12-53
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

**వార్తాఫలం**

**మేషం:** కుటుంబ సమస్యలు పరిష్కారం. శ్రమ అధికం. విద్యార్థులకు విజయం.

**వృషభం:** ప్రశాంతత కరువవుతుంది. వృథా కాలక్షేపం చేస్తారు.

**మిథునం:** సమస్యలు తీరి ప్రశాంతత లభిస్తుంది. శుభ వార్తలు వింటారు.

**కర్కాటకం:** వాహన యోగం. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**సింహం:** క్రయ-విక్రయాలు లాభసాటిగా సాగుతాయి. కీర్తి ప్రతిష్ఠలు సాగుతాయి.

**కన్య:** వ్యతిరేకతలున్నా పనులు పూర్తి. సామాన్య ధన లాభం.

**తుల:** గృహ సౌఖ్యం. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయడం ఏమాత్రం మంచిది కాదు.

**వృశ్చికం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. సహనం అవసరం.

**ధనుస్సు:** సామాన్య ధన లాభం. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి.

**మకరం:** క్రయ-విక్రయాలు సామాన్యం. కుటుంబ సమస్యలు పరిష్కారమవుతాయి.

**కుంభం:** బంధు, మిత్రులతో మనస్పర్థలకు అవకాశం. సంయమనం పాటించండి.

**మీనం:** ఉత్సాహంగా గడుస్తుంది. కుటుంబంలో సమస్యలుంటాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## టిటిడి ఆలయాల్లో ఇక యుపిఐ చెల్లింపులు

**తిరుమల,జులై 8ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వ ర్యంలోని అన్ని ఆలయాల్లో ఇకపై భక్తులు నగదుతో పనిలేకుండా యుపిఐ చెల్లింపులు అనుమతించ నుంది. టిటిడి స్థానిక ఆలయాలతోబాటు ఉప ఆలయాల్లోనూ యుపిఐ చెల్లింపులకు తగిన ఏర్పాట్లు చేస్తోంది. ఆలయాల్లో ప్రతిరోజూ నిర్వ హించే సేవలకు సంబంధించి సేవాటిక్కెట్లు, ప్రసాదాలు, అగరబత్తీలు, పంచగవ్య ఉత్పత్తులు, డైరీలు, క్యాలెండర్లు కొనుగోలుచేసే భక్తుల సౌకర్యార్థం ఫోన్‌పే, క్యూఆర్‌కోడ్ స్కానర్ ద్వారా యుపిఐ ,డెబిట్‌కార్డు ఆన్‌లైన్‌ద్వారా చెల్లించేందుకు చర్యలు చేపట్టింది. టిటిడి అనుబంధ ఆలయాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ఆయా ఆలయాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా యుపిఐ చెల్లింపులు జరిగేలా చూస్తారు. టిటిడి ఆలయాల గురించి, సేవల గురించి తెలిసేలా సూచిక బోర్డులు ఏర్పాటు, అన్ని ఆలయాల్లో కల్యాణోత్సవంతోబాటు ఆర్జితసేవలు నిర్వహించేలా చూస్తారు.



## నేడు అయోధ్యకాండ అఖండపారాయణం

**తిరుమల,జులై 8ప్రభాతవార్తప్రతినిధి:** లోకకల్యాణార్థం ఏడుకొండల వేంకటేశ్వరస్వామినిప్రార్థిస్తూ తిరుమలలోని నాదనీరాజనంవేదికపై (నేడు) ఆదివారం ఉదయం అయోధ్యకాండ తొలివిడత అఖండ పారాయణం చేపడుతున్నారు. ఉదయం 7గంటల నుంచి 9గంటల వరకు జరగనున్న ఈ కార్యక్రమంలో అయోధ్యకాండలోని 1,2,3 సర్గులు కలిపి 156 శ్లోకాలను పారాయణం చేస్తారు. ధర్మగిరి వేదవిజ్ఞానపీఠం పండితులు రామానుజాచార్యులు ప్రతి శ్లోకం ప్రాముఖ్యతను వివరిస్తారు. అనంత వేణుగోపాల్ శ్లోక పారాయణం చేస్తారు.

## ప్రత్యేక రైళ్లు సెప్టెంబర్ వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, జులై 8 ప్రభాతవార్త :**తెలుగు రాష్ట్రాల ప్రజల సౌకర్యార్థం, ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుతం నడుపుతున్న పలు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను సెప్టెంబర్ వరకు నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రతి గురువారం సికింద్రాబాద్ నుంచి అరిసికెర బయల్దేరే నెంబర్ 07233 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 28 వరకు పొడిగించారు. అలాగే ప్రతి శుక్రవారం అరిసికెర నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07234 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 29 వరకు, ప్రతి మంగళవారం హైదరాబాద్ నుంచి అరిసికెరకు బయల్దేరే నెంబర్ 07265 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 26 వరకు, ప్రతి బుధవారం అరిసికెర నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07266 సెప్టెంబర్ 27 వరకు, బెల్గాం నుంచి మణుగూరుకు వెళ్లే నెంబర్ 07335 డైలీ ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 30వరకు, మణుగూరు నుంచి బెల్గాంకు వెళ్లే నెంబర్ 07336 డైలీ ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 1 వరకు పొడిగించారు. ప్రతి శనివారం కాచిగూడ నుంచి బికనీర్‌కు బయల్దేరే నెంబర్ 07053 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 26 వరకు, ప్రతి మంగళవారం బికినీర్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07054 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 29 వరకు పొడిగించారు.

ప్రతి బుధవారం దాణాపూర్ నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 03245 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 16 వరకు, ప్రతి శుక్రవారం బెంగ ళూరు నుంచి దాణాపూర్‌కు బయల్దేరే నెంబర్ 03246 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 18 వరకు, ప్రతి బుధవారం ఖాజీపేట నుంచి దాదర్ వెళ్లే నెంబర్ 07195 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 30 వరకు, ప్రతి గురువారం దాదర్ నుంచి ఖాజీపేట వెళ్లే నెంబర్ 07196 వీక్లీ ఎక్స్‌ను ఆగస్టు 31 వరకు, ప్రతి శనివారం ఖాజీపేట నుంచి దాదర్ వెళ్లే నెంబర్ 07197 ఆగస్టు 26 వరకు, ప్రతి ఆదివారం దాదర్ నుంచి ఖాజీపేట వెళ్లే నెంబర్ 07198 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 27 వరకు, ప్రతి ఆదివారం తిరుపతి నుంచి సాయినగర్ షిర్డికు బయల్దేరే నెంబర్ 07637 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 27 వరకు, ప్రతి సోమవారం సాయి షిర్డి నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07638 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 28 వరకు పొడిగించారు. హైదరాబాద్ నుంచి షోలాపూర్ వెళ్లే నెంబర్ 07003 డైలీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 31 వరకు, షోలాపూర్ నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07004 డైలీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆగస్టు 31 వరకు పొడిగించారు. గుంతకల్లు నుంచి మంత్రాలయ రోడ్ వెళ్లే నెంబర్ 07411 రోజు వారి ప్రత్యేక పాసింజర్ రైలును జులై 10 వరకు, మంత్రాలయం రోడ్ నుంచి గుంతకల్లు మధ్య తిరిగే నెంబర్ 07412 రోజువారి ప్రత్యేక పాసింజర్ రైలును జులై 11 వరకు పొడిగించారు.

### చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని మోసుకెళ్లేది

# మన బాహుబలి రాకెట్టే



చంద్రయాన్-3ని మోసుకెళ్లే రాకెట్ నిర్మాణ దృశ్యం

### షార్‌లో చంద్రయాన్ ప్రయోగంపై ఆసక్తి

### గంటల్లోనే 9వేలమంది వీక్షకుల దరఖాస్తులు

**శ్రీహరికోట (తడ), జూలై 8 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి ఈ నెల 14న జరగనున్న చంద్రయాన్-3 ప్రయోగంపై దేశ ప్రజలు ఎంతో ఆసక్తి చూపిస్తున్నారు. ఇందుకు నిదర్శనంగా ఈ ప్రయోగ వీక్షణ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు క్షణాల్లోనే పూర్తయిపోయాయి. శుక్రవారం మధ్యాహ్నం 1.30కు ఇస్రో వెబ్‌సైట్ ఓపెన్ చేస్తే సాయంత్రం 5.30కే తొమ్మిది వేల మందికి పైగా వీక్షకులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులుచేసుకున్నారు. ఇది ఇప్పటికి షార్ వీక్షకుల గ్యాలరీ తెరిచిన తర్వాత ఒక రికార్డు. చంద్రయాన్-3పై ఉన్న ఆసక్తి, మధ్యాహ్నం ప్రయోగం, ఎండలు తగ్గుముఖం పట్టడంతో ఈ సారి దగ్గరగా రాకెట్ ప్రయోగాన్ని వీక్షించడానికి ఉత్సాహం చూపుతున్నట్లు తెలుస్తోంది.

**మన బాహుబలి రాకెట్‌తోనే..**

భారత బాహుబలి రాకెట్ జిఎస్ఎల్‌వి మార్క్3 ద్వారా మరోసారి చంద్రయాన్ ఉపగ్రహాన్ని జాబిల్లిపై పరిశోధనలకు పంపిస్తున్నారు. ఈ సారి ఈ రాకెట్ పేరు ఎల్‌విఎం3-ఎం4గా ఉంది. శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తున్న రాకెట్లలో ఇది అత్యంత బరువైనది, శక్తివంతమైనది. అంతరిక్షంలోకి ఎక్కువ బరువు ఉన్న ఉపగ్రహాలను అలవోకగా చేర్చగలిగిన శక్తి దీనికి ఉంది. అందుకనే విదేశీ శాస్త్రవేత్తలు సైతం ఈ రాకెట్‌పై ఆధారపడుతున్నారు. ఇటీవల వన్‌వెబ్ సంస్థ వారు ఏకంగా 36 చొప్పున రెండుమార్లు 72 ఉపగ్రహాలను ఈ రాకెట్ ద్వారా విజయవంతంగా ప్రయోగించడానికి ముందుకువచ్చారు. ఆ నమ్మకాన్ని భారత శాస్త్రవేత్తలు వమ్ము చేయలేదు. 2019లో చంద్రయాన్-2 ఉపగ్రహాన్ని కూడా ఇదే రాకెట్ ద్వారా ప్రయోగించారు. అప్పట్లో కొన్ని అవాంతరాలు ఎదురైనప్పటికీ రాకెట్ ప్రయాణం మాత్రం ఫెయిల్ కాలేదు. సాఫ్ట్ ల్యాండింగ్ జరగకపోవడం వల్ల ఆ ప్రయోగం విజయవంతం కాలేకపోయింది. మన మార్క్3 రాకెట్ మరో సారి చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని అనుకున్నమేర అంతరిక్షంలోకి తీసుకెళుతుందని శాస్త్రవేత్తలు నమ్మకంగా ఉన్నారు. ప్రస్తుతం శ్రీహరికోటలోని సెకండ్ లాంచ్‌ప్యాడ్‌పై ఉపగ్రహంతో కూడిన ఈ రాకెట్ ప్రయోగానికి సిద్ధంగా ఉండగా, దీని నిర్మాణంలోని వివిధ దశల వివరాలను ఇస్రో ఇప్పటికే విడుదల చేసింది.

# నిరుపేదల డాక్టర్ వైఎస్సార్


వైయస్ఆర్ జయంతి సందర్భంగా అన్నదానం జరుపుతున్న అంజూరు శ్రీనివాసులు

### జయంతి సందర్భంగా ఘనంగా అన్నదానాలు

**శ్రీకాళహస్తి,జూలై 8 ప్రభాతవార్త:** దివంగత నేత పేదల గుండె చప్పుడు,రైతు బాంధవుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతోత్సవాలను శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సూచనలతో శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ఆర్ సర్కిల్ వద్ద వైయస్‌రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం జరిపారు. విశేష అలంకారాలు నిర్వహించారు. వేలాది మందికి అన్నదానం జరిపారు. ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ నిజాయితీ, నిస్వార్థనికి నిలువెత్తు రూపం డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆయన పరిపాలన నిరుపేదలకు స్వర్ణయుగంగా అభివర్ణించారు. ముఖ్యంగా పేద ముస్లిం మైనారిటీలకు ఆయన కల్పించిన ప్రత్యేక రిజర్వేషన్ అవకాశంతో వారి పిల్లలు డాక్టర్లు, ఇంజనీర్లు అయ్యారన్నారు. ఆయన పంచకట్టు మన సంప్రదాయానికి నిలువెత్తు నిదర్శనం, ఆయన నడకలో రాజసం మన తెలుగువారి కీర్తికి చాటి చెబుతుంది ఢిల్లీ దర్బారుకే ఆంధ్ర ప్రదేశ్ తెలుగువాడి రాజసం చూపిన ఏకైక నాయకుడుడాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి అని వివరించారు. విద్య, వైద్య,వ్యవసాయ, పరిశ్రమల రంగంలో ఆయన సాధించిన ప్రగతి ఆయనకు ఆయనే సాటి అన్నారు.ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌కు మంజూరు అయినా ఒకే భారీపరిశ్రమ మన్నవరం ప్రాజెక్టును ఎక్కడైనాఏర్పాటుచేసి ఉండవచ్చు కానీ శ్రీకాళహస్తిలో ఏర్పాటుకు అనుమతించారంటే ఈ ప్రాంతంపై ఇక్కడి ప్రజలపై డాక్టర్ రాజశేఖర్‌రెడ్డికి గల గుర్తింపుకు నిదర్శనం అన్నారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డికి శ్రీకాళహస్తితో ఎనలేని అనుబంధం ఉందన్నారు. ముఖ్యమంత్రిగా శ్రీకాళహస్తిలోని నిరుపేదలు 7వేల మందికి గూడు సదుపాయం కోసం 300 ఎకరాల్లో రాజీవ్‌నగర్ నిర్మాణం ఆయన చలువే అన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గానికి 50వేల ఇళ్లు మంజూరు చేసిన ఘనత ఆయనదే అన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ ంరైతుల సంక్షేమానికి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఎస్ఎస్ కాలువకు రూ.432కోట్లు బడ్జెట్ మంజూరు ఇచ్చిన రైతు బాంధవుడు అన్నారు.ఇలా ఒకటేమిటి శ్రీకాళహస్తికి విడదీయరాని అనుబంధం డాక్టర్ రాజశేఖర్‌రెడ్డికి ఉండేదని అంజూరు శ్రీనివాసులు అన్నారు.

## శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో అగ్ని ప్రమాదం



**శ్రీకాళహస్తి,జూలై 8 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటి ఆవరణలో శనివారం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. అగ్నిమాపక దళ శాఖ సకాలంలో స్పందించడంతో భారీ ప్రమాదం తృటిలో తప్పింది.అగ్నిప్రమాదం జరిగిన చోటుకు సమీపంలోని గోదాములో శ్రీకాళహస్తి,తొట్టంబేడు రైతులు సుమారు 2వేల బస్తాల వరిధాన్యం నిల్వ చేసుకొని ఉన్నారు. రైతు బంధు పథకం ద్వారా ఇక్కడ రైతులు గిట్టుబాటు ధరలు లభించేవరకు దాచుకునే అవకాశం ఉంది. ఈ నేపధ్యంలో ఇక్కడ నిల్వచేసారు.ఈ వరిధాన్యానికి ఇన్సురెన్సు, మార్కెట్‌కమిటికి బాడుగ చెల్లించి నిల్వ ఉంచుకుంటున్నారు. ఇలా మూడు నెలల పాటు నిల్వ చేసుకునే అవకాశం ఉంది.

**ప్రమాదం ఎలా జరిగింది?**

శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటి ఆవరణ సుమారు 11 ఎకరాల్లో ఉంది. ఇక్కడ నాలుగు గోదాములు ఉన్నాయి. ఇవి రైతు బంధు పథకం, సివిల్ సప్లైస్‌కు సంబంధించిన సరకులు నిల్వలు చేసుకునే అవకాశం ఉంది. అయితే గతంలో ఇక్కడ సంత నిర్వహించే వారు. సుమారు 3 సంవత్సరాలుగా ఇక్కడ సంతను రద్దు చేసారు. అయితే ఇటీవల నాయకులు రాజకీయ లబ్ధికోసం మళ్లీ సంతను ప్రారంభించారు. సంత ఏర్పాటు చేయటంతో చెత్తాచెదారాలు ఇక్కడ పడేస్తున్నారు. వేస్ట్ అంతా మార్కెటింగ్ కమిటియార్డువెనుకనే వేసారు. రెండు వారాలుగా ఇక్కడ సంత నిర్వహించటంతో చెత్త చెదారాలు కూడా ఇక్కడే పడేసినట్లు తెలుస్తుంది. శనివారం ఎవరో గుర్తుతెలియని ఆకతాయిలు పొగతాగి నిప్పును పడేసినట్లు దాంతో ప్రమాదం జరిగినట్లు తెలిసింది.

శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటికి జిల్లాలో మరే మార్కెట్ కమిటికి రానంత ఆదాయాలు సెస్సుల ద్వారా వస్తున్నాయి.అయితే ఇక్కడ ప్రభుత్వాలు నియమిస్తున్న కమిటిల్లోని పాలకులను గమనిస్తే కేవలం రాజకీయ పలుకుబడికి పదవుల అవకాశం కల్పిస్తున్నారు తప్ప రైతు సంక్షేమానికి పథకాలురచించే వారికి అవకాశంకల్పించటం లేదు. దాంతో ఇక్కడ నామినేట్‌చేసే నాయకులు 'పదవుల అలంకారానికి' పరిమితమౌతున్నారు. ఇక మార్కెట్ కమిటి ఆవరణలో 'సంత' నిర్వహణ అనాలోచితమైనదిగా పరిశీలకులు భావిస్తున్నారు.ఈ సంత ఏర్పాటుతో మున్సిపల్ ఆదాయాలకు భారీగా గండిపడుతుంది.

**కార్యదర్శి వివరణ:**

శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటిలో శనివారం చోటు చేసుకున్న భారీ అగ్ని ప్రమాదానికి సంబంధించి మార్కెటింగ్ కార్యదర్శి సెల్వకుమారిని వివరణ కోరగా తాము ఇక్కడ పారిశుద్ధ్యానికి సంబంధించి మున్సిపల్‌శాఖతో సమన్వయం చేసుకోవటానికి ప్రయత్నిస్తున్నామని ఇంతలో ప్రమాదం .జరిగిందని వివరణ ఇచ్చారు.

# శనీశ్వరునికి విశేషాభిషేకాలు



### కన్నులు మిరుమిట్లుగొల్పే అలంకరణలు, శివనామస్మరణతో పునీతం

**శ్రీకాళహస్తి, జూలై 8 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. ఇక్కడకు వచ్చిన భక్తులకు దర్శనాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు, మరో వైపు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షించారు. సమయ పాలనను పాటిస్తూదర్శనాలు కల్పించారు.సుమారు 25వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు అంచనా.

**అభయవెంకటేశ్వరునికి విశేషాలంకారం:**

కాగా స్వామి దర్శనం తరువాత అభయవెంకటేశ్వరునికి నిర్వాహకులు ఆభరణాలతో విశేష అలంకారాలు జరిపారు. పక్కనే శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. వేద పండితులు,అర్చకులు స్వామిసన్నిధిలోవేద మంత్రాలనుపఠిస్తూ షోడషాభిషేకాలుజరిపారు. ఇక రాహు కేతుదోష నివారణ పూజలుకూడా రికార్డు స్థాయిలో జరిగాయి. శనివారం ఓవైపు సామాన్య భక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళకళ లాడింది.

**అనూహ్యంగా పెరిగిన రద్దీ:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వేసవి సెలవుల ప్రభావం కనబడుతుంది. శనివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 25వేల మంది శనివారం స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు వివరించారు.

**శివానందైక నిలయం జనంతో కిట కిట:**

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిటకిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది.అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు ఆదేశాలతో వారి సిబ్బంది పరుగులు తీసారు.మరో వైపు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు క్యూలైన్లను పర్యవేక్షించారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది.

**శనీశ్వరునికి షోడషాభిషేకాలు**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరునికి విశేషంగా షోఢశాభిషేకాలు నిర్వహించారు. దక్షిణభారత దేశంలో ఎక్కడా లేని విధంగా వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసినదివ్యక్షేత్రంలో శనీశ్వరుడు విగ్రహ రూపంలో వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు.

ఈ నేపధ్యంలో శనీశ్వరునికి షోఢషాభిషేకాలు అందించారు. ఈ ఆలయం వద్ద భక్తుల తాకిడి అధికంగా కనబడింది. అయితే దళారుల ఆట కట్టించుటకు అధికారులుసిసి కెమెరాలను పరిగణలోకి తతీసుకున్నారు.


వైఎస్ఆర్ సమాధి వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పిస్తున్న వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిళ, కుటుంబ సభ్యులు.

## పథకాలు అమలు చేయడం వైఎస్ఆర్‌కే సాధ్యం

### వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు షర్మిల

**వేంపల్లె, జూలై 8, ప్రభాతవార్త:** పేద ప్రజల కోసం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వ పథకాలు అమలు చేయడంలో దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికే సాధ్యమైందని తెలంగాణ వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. దివంగత నేత వైఎస్ఆర్ 74వ జయంతి సందర్భంగా శనివారం వేంపల్లె మండలంలోని ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలో ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సమాధి వద్దకు ఉదయం 8.00గంటలకు వైఎస్ షర్మిల, తన తల్లి విజయమ్మ, కుమార్తె అంజలి, కుమారుడు రాజారెడ్డితో కలిసివిచ్చేశారు. అనంతరం దాదాపు గంట పాటు వైఎస్ఆర్ ఘాట్‌వద్ద కూర్చుని చర్చి ఫాదర్లచే ప్రత్యేక ప్రార్థనలుచేశారు.

అనంతరం తల్లి విజయమ్మతో కలిసి తన తండ్రి వైఎస్ఆర్ సమాధికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే సమీపంలోని వైఎస్ఆర్ విగ్రహానికి కూడా పూలమాలలు వేశారు. అక్కడికి వచ్చిన వైఎస్సార్సీ నాయకులతో ఆమె కాసేపు ముచ్చటించారు. అనంతరం వైఎస్ షర్మిల విలేకర్లతో మాట్లాడుతూ దివంగతనేత వైఎస్ఆర్ గొప్పనాయకుడు అన్నారు. వైఎస్ఆర్‌ను గుర్తుకు తెచ్చుకునే అవకాశం మరోసారి వచ్చిందన్నారు. ఆయన గురించి ప్రత్యేకంగా చెప్పా ల్సిన అవసరం లేదని, ఎందుకంటే రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, ఫీజు రీఎంబర్స్‌మెంట్ లాంటి పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో ఆయన శాశ్వతంగా నిలిచిపోయారని షర్మిల అన్నారు. అధికారం చేపట్టిన ఐదేళ్లలో 46 లక్షల పేదలకు ఇళ్లు కట్టించి ఇచ్చిన ఘనత ఆయనకే సాధ్యం అయిందన్నారు. వైఎస్ఆర్‌ను అభిమానించే ప్రతి ఒక్కరికీ మన స్ఫూర్తిగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. సిఎం వైఎస్ జగన్ బాబాయ్ వైఎస్ సుధీకర్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి, ఏపీఐఐసి డైరెక్టరు చంద్ర ఓబుళరెడ్డి, సివిల్ సప్లైస్ డైరెక్టరు షబ్బీర్‌వలి, మాజీసర్పంచి ఆర్ఎల్‌వి ప్రసాద్‌రెడ్డి, అయ్యవారిపల్లె సర్పంచి రామగంగిరెడ్డి, ఎంపీటీసీలు భారతి, శ్రీనివాసులు, వైఎస్సార్సీ నేత కృష్ణయ్య, మాజీ జడ్పీటీసీ సభ్యుడు డాక్టర్ ఎస్ఎఫ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలన మీ అడుగు జాడల్లోనే నాన్న!

### తండ్రి జయంతి సందర్భంగా సిఎం జగన్ భావోద్వేగ ట్వీట్

**విజయవాడ.జూలై8,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా ఆయన కుమారుడు సిఎం జగన్మోహన రెడ్డి తన తండ్రే తనకు మార్గదర్శకుడని వ్యాఖ్యానించారు.నాన్న చూపిన బాటలోనే ప్రజల సంక్షేమం కోసం అంకితమై పని చేస్తానని స్పష్టం చేసారు.రాజశేఖరరెడ్డి 74వ జయంతిని సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి భావోద్వేగ ట్వీట్ చేశారు.ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలని, ప్రతి ఇంట్లో గొప్ప చదువులు చదవాలని, సుఖ సంతోషాలతో ప్రతి ఒక్కరూ ఉండాలని మీరు నిరంతరం తపించారునాన్న. అదే ప్రజలందరి హృదయాల్లో మీ స్థానాన్ని సుస్థిరం చేసింది. ఆ ఆశయాల సాధనల మీ స్ఫూర్తిని నన్ను ప్రతి క్షణం చేయిపట్టి నడిపిస్తోంది.మీ జయంతి మాకు పండుగ రోజని జగన్" వ్యాఖ్యానించారు. చెదరని చిరునవ్వే నువ్వు పంచిన ఆయుధం... పోరాడే గుణమే నువ్వు ఇచ్చిన బలం. మాట తప్పని నైజం నువ్వు నేర్పిన గుణం. నీ ఆశయాలే నాకు వారసత్వం. ప్రజల ముఖాల్లో విరిసే సంతోషంలో నిను చూస్తున్నా... పాలనలో ప్రతిక్షణం నీ అడుగుజాడను స్మరిస్తూనే ఉన్నా.. జన్మదిన శుభాకాంక్షలు నాన్నా" అంటూ సిఎం జగన్ తన తండ్రిని స్మరించుకున్నారు. సిఎంవో నుంచి విడుదలైన ప్రకటనలో పేద ప్రజలకు విద్యా,వైద్యం ఉపాధిని అందించేందుకు రాజశేఖరరెడ్డి అనితర సాధ్యంగా శ్రమించారన్నారు. ఆయన చూపిన మార్గంలో తమ ప్రభుత్వం పేదరిక నిర్మూలనలో ముందుకు సాగుతుందన్నారు.వైఎస్ జగన్ తన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా రాష్ట్ర మంతటా జరుగుతున్న రైతు దినోత్సవం సందర్భంగాను ఆయన రైతులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతపురం జిల్లా కల్యాణదుర్గంలో తొలుత ఆయన రైతు దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఖరీఫ్-2022 రైతు బీమా మొత్తాలను విడుదల చేసారు.

## వైఎస్ రాజశేఖరరెడ్డికి రాహుల్ గాంధీ నివాళి

**విజయవాడ,జూలై 8,ప్రభాతవార్త ప్రతినిధి:** దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి ట్విటర్ వేదికగా ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ నివాళిని అర్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడు అని శ్లాఘించారు. ఆయన చిరస్మరణీయ నేతని వ్యాఖ్యానించారు. ఆయన నాయకత్వ పటిమ మరువలేనిదన్నారు,రాహుల్ ట్వీట్‌కు వైఎస్సార్ తెలంగాణా పార్టీ అధినేత వైఎస్ షర్మిల రీట్వీట్ చేసారు. ప్రజాసేవ కోసం నిబద్దతతో పనిచేసిన కాంగ్రెస్ నేత వైఎస్సార్ చివరి క్షణం వరకు ఆయన ప్రజాసేవలోనే గడిపారు,రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వైఎస్సార్ విశ్వసించారు.నాడు ఆయన అమలు చేసినయ పథకాలే ఈ రోజు దేశవ్యాప్తంగా సంక్షేమ పాలనకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయన్నాని షర్మిల తన రీట్వీట్‌లో పేర్కొన్నారు,ఆయన పట్ల ఎంతో ప్రేమాభిమానాలతో స్పందించిన రాహుల్ గాంధీకి తమ కృతజ్ఞతలు తెలిపారు.ఆయన జయంతి సందర్భంగా వైఎస్సార్‌ను స్మరించుకున్నందకు ధన్యవాదాలు తెలిపారు షర్మిల.ఆయన్ను ఇంకా మీ గుండెల్లో పెట్టుకున్నందుకు థ్యాంక్యూ సార్ అని రాహుల్ గాంధీకి షర్మిల కృతజ్ఞతలు తెలిపారు.

## కిడ్నీమార్పిడి చికిత్స కోసం జనసేన రూ.10లక్షల సాయం

### కొడుక్కి కిడ్నీ ఇచ్చేందుకు ముందుకొచ్చిన కన్నతల్లి


శనివారం గుంటూరులో మూత్రపిండాల మార్పిడి చికిత్స నిమిత్తం చందు సాయికుమార్‌కు 'జనసేన' తరపున రూ.10లక్షల ఆర్థిక సాయం అందిస్తున్న నాదెండ్ల మనోహర్

**అమరావతి, జూలై 8, ప్రభాతవార్త ప్రతినిధి:** వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ద్వారా అద్భుత పాలన అందిస్తున్నామని చెబుతున్న వైఎస్సార్సీ ప్రభుత్వం పేదలకు సమస్య వచ్చినా స్పందించే పరిస్థితులు లేవని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. పేదలకు ఆరోగ్యపరమైన ఆపద వచ్చిన వైఎస్సార్సీ పాలకులు పట్టించుకోవటం లేదన్నారు.. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకునేందుకే ఎపుడూ ముందుండే పార్టీ జనసేన మాత్రమేనని మనోహర్ పునరుద్ఘాటించారు.. శనివారం ఉదయం గుంటూరులోని వేదాంత ఆసుపత్రిలో మూత్రపిండాల సమస్యతో చికిత్స పొందుతున్న తెనాలి నియోజకవర్గం చక్రాయపాలెంకు చెందిన చందు సాయికుమార్‌ను ఆయన పరామర్శించారు. వైద్యుడు డాక్టర్ చింతా రామకృష్ణతోమాట్లాడి సమస్య తీవ్రత, చికిత్స వివరాలు అడిగి తెలుసుకున్నారు. మూత్రపిండాల మార్పిడి చికిత్స నిమిత్తం పార్టీ తరపున రూ.10లక్షల ఆర్థికసాయాన్ని అందజేశారు. సాయికుమార్ తల్లిదండ్రులు రామారావు, దుర్గ దంపతులకు ధైర్యం చెప్పారు.. ఈసందర్భంగా మనోహర్ మాట్లాడుతూ, కోవిడ్ తదనంతర చికిత్స సందర్భంగా సాయికుమార్‌కు రెండు మూత్రపిండాలు దెబ్బతిన్నాయని గుర్తించారని, తెనాలి పర్యటన సందర్భంగా చక్రాయపాలెం వెళ్లనపుడు విషయం మా దృష్టికి వచ్చిందన్నారు.ఆ కుటుంబ దయనీయ స్థితి చూపి జనసేన తరపున అండగా నిలబడాలని నిర్ణయించామన్నారు. సమస్యను అధినేత పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లగా ఆదుకుందామని భరోసా ఇచ్చారని, సాయికుమార్ తల్లి కిడ్నీ ఇచ్చేందుకు ముందుకు వచ్చారన్నారు. ఆసుపత్రి వైద్యులు సానుకూలంగా స్పందించారని, శనివారం మూత్రపిండాల మార్పిడినిమిత్తం రూ.10 లక్షల ఆర్థిక సాయం చేసినట్లు తెలిపారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, కార్యక్రమాల నిర్వహణ విభాగం కన్వీనర్ కళ్యాణ శ్రీనివాస్, గుంటూరు నగర అధ్యక్షుడు నేరెళ్ల సురేష్, రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలానీ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండారు రవికాంత్, పార్టీ నేతలు ఆళ్లహరి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌తో పోటీలో కాంగ్రెస్, బిజెపి నువ్వానేనా!

వచ్చే ఎన్నికలను దృష్టిలోఉంచుందుకు కమలనేతలుముందుకు వెళ్తున్నారు. బిజెపి అధికారంలోకి రావాలంటే అధికార పార్టీతో పాటు, ఇతర పార్టీలను సైతం ధీటుగా ఎదుర్కొవాల్సి న పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపిలు అధికారంలోకి రావాలంటేచాలా శ్రమించాల్సి న పరిస్థితులు. అధికారపార్టీ బిఆర్ఎస్‌తో నువ్వానేనా అన్న రీతిలో ఎదుర్కొవాల్సి ఉంటుంది. ఏమాత్రం తేడా వచ్చిన వచ్చే ఎన్నికలలో నేతలు ఓడిపో వడంతోపాటుడిపా జిట్లు గల్లంతుఅయ్యే అవకాశాలు ఉన్నాయి. క్షేత్రస్థాయిలో నేతలను కలుపు కుపోవడంతో ప్రచారాలను ముమ్మరంగా ఎదుర్కొవాల్సి ఉంటుంది. పార్టీలో కొత్తవారిని చేర్చుకునేందుకు చేస్తున్న ప్రయత్నంలో అతిగా విశ్వసిస్తే, పార్టీని నమ్ముకున్న వారి నుంచి తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సి వస్తుంది.



కాంగ్రెస్, బిజెపి పార్టీలు కదనానికి కాలుదూవుతున్నాయి, ఈక్రమంలో పార్టీ గెలిపించేందుకు కింది స్థాయి కార్యకర్తకు సైతం ప్రాధాన్యత ఇస్తే తప్ప మనుగడ సాధించే పరిస్థితి లేదు. ఎన్నికలు సమయం సమీపిస్తుండడంతో కాంగ్రెస్, బిజెపి పార్టీలో నేతలు తమ తమ ప్రయత్నాలను ముమ్మరం చేయగా, అధిష్టానాలసై తమ వంతు రాష్ట్రాలపై దృష్టిసారిం చారు. ఇలాంటి పరిస్థితులలో బిజెపి, కాంగ్రెస్‌లలో వచ్చిన మార్పులను ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అధికార బిఆర్ఎస్‌పై నువ్వు ఒక్కటి వేస్తే, నేను పదివేస్తా అన్న రీతిలో బిజెపి, కాంగ్రెస్‌లు పోటాపోటీ పడుతున్నాయి.

**తిరుమలరావు**

రాష్ట్రంలో ఎన్నికల వేడి మొదలైంది. ఎన్నికల వేడి మొదల వ్వడంతో కిందిస్థాయి కార్యకర్తల మొదలు పోటీ చేసే అభ్యర్థులు, పోటీచేసిన అభ్యర్థులు, గతంలో ఓడిపోయిన వారు పరిస్థితులను తమవైపుకు మార్చుకోవడానికి తమతమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. అందులో భాగంగానే ఈ సారి పోటీ చేసేందుకు సై అంటున్నారు. కార్యకర్తలను తమవైపు తిప్పుకునేందుకు కసరత్తు మొదలు పెట్టారు. ఈక్రమంలో పార్టీలలో కదలికలు మొదలయ్యాయి. పలు పార్టీలలో ఇతర పార్టీ నుంచి వచ్చిన వారు చేరడంతో పాత వారికి ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలోనప్రధాన పార్టీలలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఏనేత ఎప్పుడు పార్టీ మారుతాడో, ఎలాంటి వ్యాఖ్యలు చేస్తాడేమోనన్న టెన్షన్ మొదలైంది. అధికార పార్టీతో పాటు ప్రతిపక్ష పార్టీ నేతలు, కార్యకర్తలు ఎప్పుడు ఎక్కడ ఉంటారో, ఎక్కడికి పోతారో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో పార్టీ బలంగా ఉందని భావించిన స్థానాల్లో బలహీనపడటం, దీంతో అక్కడ గెలుస్తామని అనుకునే క్రమంలో ఓడిపోయే పరిస్థితులు కనిపిస్తున్నారు. అధికార పార్టీని మినహాయిస్తే రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపిలలో పోటాపోటీగా చేరికలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో పార్టీలో కీలక పరిణామాలు కనిపిస్తున్నాయి. ఇటీవల కాలంలో కాంగ్రెస్‌లో, బిజెపిలో నేతలు చేరుతున్నారు. అధికార పార్టీ నుంచి బయటకు వచ్చిన వారితో పాటు గతంలో వివిధ పార్టీలు మారినవారు చేరుతున్నారు. పార్టీలలో కొత్తగా చేరుతున్న నేతల కారణంగా ఇప్పటికే పార్టీలో ఉన్నవారికి తలనొప్పిగా మారుతున్నాయి. కానీ పార్టీల అధిష్టానాలు మాత్రం ఇవేది పట్టించుకోకుండా కొత్త చేరికలను ప్రోత్సహిస్తున్నారన్న వాదన వినిపిస్తున్నాయి. అంతేకాకుండా స్థానిక పరిస్థితుల నేపథ్యంలో చేరికలను ప్రోత్సాహిస్తున్నామని అంటున్నారు. తాజాగా ఇటీవల కాంగ్రెస్ పార్టీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సమక్షంలో పొంగులేటి చేరడం స్థానికంగా ఉండే నేతలకు ఏ మాత్రం ఇష్టం లేదు. కానీ ఏమి అనలేకపోయారు. ఖమ్మం ఇప్పటికే పార్టీ పటిష్టంగా ఉందని, కొత్తగా వచ్చినంత మాత్రాన ఏ మాత్రం ప్రభావం ఉంటుందన్నదానిపై పలు సార్లు రహస్య సమావేశాలు నిర్వహించుకుని చర్చించినా, చివరకు పొంగులేటి చేరడం అయిష్టంగానే ఒప్పుకున్నారు. స్థానిక జిల్లాకు సంబంధించి సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క, మాజీ మంత్రి రేణుకా చౌదరితో పాటుచాలా మంది నేతలు కొత్తవారి కంటే ఇప్పటికే ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా పార్టీ మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని అంటున్నారు. పార్టీ జెండాలు




మోసిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలని, వారికి అవకాశాలు కల్పించాలని కోరుతున్నారు. మరో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపి వి.హనుమంతరావు సైతం పలు రకాల వ్యాఖ్యలు చేశారు. కొత్తగా వచ్చిన వారికి తక్షణమే ప్రాధాన్యత ఇవ్వోద్దని కనీసం ఐదు సంవత్సరాల తరువాత పదవులు ఇస్తే బాగుంటుందన్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇవ్వండి, తమకు న్యాయం చేయాలన్న డిమాండ్ రోజురోజుకు పెరుగుతుంది. గత కొంత కాలంగా కాంగ్రెస్‌ను వీడిని వారే ఎక్కువ మంది ఉన్నారు. ఎమ్మెలతో పాటు మంత్రులుగా చేసిన వారు కూడాపార్టీని వీడారు. వీరందరు అధికార పార్టీలో ఉన్నారు. గడిచిన తొమ్మిది సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చిందని చెప్పినప్పటికీ పార్టీని ఎవరూ పట్టించుకున్న దాఖలాలు లేవు. పార్టీని వీడే వారు ఎక్కువయ్యారు. తాజాగా ఎన్నికల నామసంవత్సరం కావడంతో పార్టీలోకి టికెట్‌లు ఆశించిచేరే వారి సంఖ్యపెరుగుతుంది. ఇప్పుడిప్పుడే చేరికలు మొదలవుతుండడంతో నేతల మధ్య విభేదాలు మొదలయ్యాయి. ఇలాంటి పరిస్థితుల్లో సయోధ్య లేకపోతే ఎన్నికల సమయంలో బోల్తా పడటం ఖాయం అన్న వాదన వినిపిస్తుంది. అంతేకాకుండా పార్టీలో ఒక వర్గానికి ప్రాధాన్యత ఇస్తున్నారని అంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నేతల మధ్య విభేదాలు వస్తే పార్టీ పరిస్థితి మొదటికొచ్చే పరిస్థి తులు నెలకొన్నాయి. అంతేకాకుండా పార్టీకి సంబంధించి మేనిఫెస్టోలను ఒక్కొక్కటికి ప్రకటిస్తున్నారు. పార్టీ అధికారంలో వస్తే ఎలాంటి తాము ఏం చేస్తామో పేర్కొంటున్నారు. రైతు డిక్లరే షన్, యూత్ డిక్లరేష న్ ఇలా డిక్లరేషన్‌ను ప్రకటిస్తూ ముందుకు వెళ్తున్నారు. అంతేకాకుండా రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీల పర్యటనలు, నేతలు యాత్రలు చేస్తూ ముందుకు పోతున్నారు. మరోవైపు రాష్ట్రంలో బిజెపిసైతం తన స్థానాన్ని కాపాడుకునేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. హైదరాబాద్ నగరంలో జిహెచ్ఎంసి ఎన్నికల తరువాత బిజెపి ఓటు బ్యాంకు పెరిగింది. ఒకటి, రెండు స్థానాలకు పరిమితమైన స్థానాలు రెండు అంకెలకు చేరుకున్నారు. అధికార పార్టీతో నువ్వంటే, నువ్వు అన్న రీతిలో గతంలో ఉన్న అధ్యక్షులు బండి సంజయ్ పార్టీని తీసుకుని రావడంలో విజయవంతం సాధించారని చెప్పొచ్చు. ప్రజాసంగ్రామ యాత్ర పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమాలు పార్టీ ఒక స్థాయికి తీసుకుని వెళ్లాయన్నారు. జిహెచ్ఎంసి, ప్రజసంగ్రామ యాత్ర కీలకంగా మారాయి. దుబ్బాక, హుజురాబాద్ ఎన్నికలతో పార్టీ విజయం సాధించడంతో బిజెపి నువ్వానేనా అంటూ పోటీ జరిగింది. అంతేకాకుండా పార్టీలోకి ఈటల రాజేందర్, కొమటిరెడ్డి రాజగోపాల్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డితో పాటు పలువురు నేతలు సైతం చేరడంతో పార్టీకి కొత్తనీరు చేరింది. అంతేకాకుండా కాంగ్రెస్ అగ్రనేతలు సైతం తరుచుగా పర్యటనలు చేస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడితో పాటు హోంమంత్రి అమిత్‌షా, కేంద్ర మంత్రులు తరుచుగా పర్యటనలు చేస్తూ కార్యకర్తలల్లో ఉత్సాహం నింపుతున్నారు. గత రెండు రోజులక్రితం అనుకోని పరిణామం ఒక్కసారి షాక్‌నిచ్చింది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా విధులు నిర్వహించిన బండి సంజయ్‌స్థానంలో కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. రానున్న రోజుల్లో పార్టీని మరింత ముందుకు తీసుకుని వెళ్తానని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. వచ్చేది బిజెపి ప్రభుత్వం అన్నారు. రానున్న రోజల్లో బిఆర్ఎస్‌ను దించి బిజెపి అధికారంలోకి తీసుకుని వస్తామన్నారు. మరోసారి మోడి, తెలంగాణలో బిజెపి అన్న నినాదంతో ముందుకు వెళ్తున్నామని అంటున్నారు. బిజెపి అధికారంలోకి మాటల కాదు, పోటీ చేసేందుకు అభ్యర్థుల లేరంటూ ఇతర పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నారు. వచ్చే ఎన్నికలను దృష్టిలోఉంచుందుకు కమలనేతలుముందుకు వెళ్తున్నారు. బిజెపి అధికారంలోకి రావాలంటే అధికార పార్టీతో పాటు, ఇతర పార్టీలను సైతం ధీటుగా ఎదుర్కొవాల్సి న పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపిలు అధికారంలోకి రావాలంటేచాలా శ్రమించాల్సి న పరిస్థితులు. అధికారపార్టీ బిఆర్ఎస్‌తో నువ్వానేనా అన్న రీతిలో ఎదుర్కొవాల్సి ఉంటుంది. ఏమాత్రం తేడా వచ్చిన వచ్చే ఎన్నికలలో నేతలు ఓడిపోవడంతోపాటుడిపా జిట్లు గల్లంతు అయ్యే అవకాశాలు ఉన్నాయి. క్షేత్రస్థాయిలో నేతలను కలుపుకుపోవడంతో ప్రచారాలను ముమ్మకరంగా ఎదుర్కొవాల్సి ఉంటుంది. పార్టీలో కొత్తవారిని చేర్చుకునేందుకు చేస్తున్న ప్రయత్నంలో అతిగా విశ్వసిస్తే, పార్టీని నమ్ముకున్న వారి నుంచి తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సి వస్తుంది. కాంగ్రెస్, బిజెపి పార్టీలు కదనానికి కాలుదూవుతున్నాయి, ఈక్రమంలో పార్టీ గెలిపించేందుకు కింది స్థాయి కార్యకర్తకు సైతం ప్రాధాన్యత ఇస్తే తప్ప మనుగడ సాధించే పరిస్థితి లేదు. ఎన్నికలు సమయం సమీపిస్తుండడంతో కాంగ్రెస్, బిజెపి పార్టీలో నేతలు తమ తమ ప్రయత్నాలను ముమ్మరం చేయగా, అధిష్టానాలసై తమ వంతు రాష్ట్రాలపై దృష్టిసారించారు. ఇలాంటి పరిస్థితులలో బిజెపి, కాంగ్రెస్‌లలో వచ్చిన మార్పులను ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అధికార బిఆర్ఎస్‌పై నువ్వు ఒక్కటి వేస్తే, నేను పదివేస్తా అన్న రీతిలో బిజెపి, కాంగ్రెస్‌లు పోటాపోటీ పడుతున్నాయి. ●

# ఎత్తులు..పైఎత్తులు

మహారాష్ట్ర

**ఎ.వి.వి ప్రసాద్**

రాజకీయాలలో అంతా ప్రశాంతంగానే ఉందని ఎవరైనా అంటే, కాదు ఏదో జరుగుతోందనే అంతరార్థం. మహారాష్ట్రలో సంభవిస్తున్న పరిణామాలను గమనిస్తే అదే అనిపిస్తుంది. కొద్ది నెలల క్రితం ఎన్సీపి అధినేత శరద్‌పవార్ తాను పదవికిరాజీనామా చేస్తానన్నప్పుడు అదో పెద్ద సంచలన వార్త అయింది. ఆ నిర్ణయానికి పార్టీ కార్యకర్తల నుండి భారీగానే వ్యతిరేకత రావడంతో దానికి ఆయన కట్టుబడి ఆలోచన నుండి తప్పుకున్నారు. అప్పట్లో అజిత్‌పవార్ కూడా 'మీరే మా దేవుడు, మీరు కొనసాగాలి' అంటే శరద్ కూడా సరేనన్నారు. అంతటితో అది సర్దుమణిగింది. కానీ చాపకింద నీరులా కథ అజిత్ చుట్టూ తిరుగుతూనే ఉంది. అజిత్ వల్లే శరద్ ఆ నిర్ణయం తీసుకున్నారని కూడా అంతా అనుకున్నారు. 'మేం ఎప్పటికి మీ విధేయులమే. మీ వెంటే ఉంటాం' అన్న అజిత్ ఆ తర్వాత సందర్భం వచ్చినప్పుడల్లా కథను మలుపు తిప్పుదామనే అనుకొన్నారు కానీ పండు పక్వానికి రాలేదనుకున్నారోఏమో! కాలయాపన చేశారు. అంతలో ఎన్సీపీలోనే మరో పరిణామం సంభవించింది. పవార్ కుమార్తె ఎంపీ అయిన సుప్రియాసూలెను పార్టీలో 'నంబర్-2' చేస్తూ, కార్యనిర్వాహక అధ్యక్ష పదవి అప్పగించిన పరిణామం కూడా సంచలనమే సృష్టించింది. ఆ పదవి అజిత్‌కు లభించవచ్చనే ప్రచారం జరగడంతో అది హఠాత్పరిణామమే అయింది. అప్పుడు కూడా అజిత్ తన ఇష్టంతోనే పవార్ ఆ నియామకం జరిపారనీ, పవార్ ఏ నిర్ణయం తీసుకొన్నా దానికి తానుకట్టుబడి ఉంటాననీ అన్నారు. కానీ అంతర్లీనంగా చాపకింద నీరుచాలావేగంగా కదులుతున్నదని ఎవరూ ఊహించ లేకపోయారు. కొందరికి తెలిసిఉండవచ్చు. కాదనలేం. ప్రఫుల్‌పటేల్, దిలీప్‌వాల్సే-పాటిల్, ఛగన్ భుజబల్ వంటి సీనియర్ నేతలు, పవార్ అనుయాయులు అజిత్‌కు మద్దతు పలికారంటే అదిఏదో ఒక నిముషంలో జరిగిందికాదనే అనిపిస్తుంది. చాలా రోజులుగా లేదా నెలలుగా ఏదో జరుగుతోంది కానీ ఏమీఎరుగనట్లే అంతా కనిపించారు. కానీ మూడు నెలల క్రితంసుప్రియ ఓ మాట అన్నారు. అతిత్వరలో మూడు షాకింగ్ విషయాలు అంతా వినబోతున్నారని, అది ఇప్పుడు మరోసారి గుర్తుచేసుకోవాలి. మొదటిది పవార్ రాజీనామా నిర్ణయం అనుకుంటే, రెండోది ఆమెకు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇస్తూ పవార్ తీసుకున్న మరోనిర్ణయం. అక్కడితో రెండు అయిపోయాయి. మూడోది ఏంకావచ్చని అంతా ఆలోచిస్తుండ గానే అజిత్ తన తిరుగుబాటు ప్రకటించారు. ఒట్టి ప్రకటనకాదు. అదేరోజుఅంటే గత ఆదివారం(2, జులై) ప్రభుత్వంలోకి ప్రవే శించి డిప్యూటీసీ ఎంగా ప్రమాణం చేసేశారు. ఆయనతో పాటు మరో ఎనిమిది మందిఎమ్మెల్యేలుమంత్రులుగా ప్రమాణం చేయడం కూడా జరిగిపోయింది. 'అంతా ప్రశాంతంగానే ఉంది' అంటూనే వారం తా ఇంత వ్యవహారం నడిపారు. అజిత్‌పవార్



అజిత్‌కుమార్

జితుడుకాదు, అజితుడే అనిపించుకొన్నా రు. ఆయన శరద్‌పవార్‌కుఅన్నకొడుకు. అజిత్‌కు కూడా బాబాయే అంటే చాలా అభిమానమే. పవార్ అడుగుజాడల్లో నడిచి అంతవాడు కావాలనుకొన్నారు. పవార్ కుమార్తె చాలాకాలం సింగపూర్‌లోనే ఉండడంతో ఆమె భారత్ రాజకీయాల్లోకి రాకపోవచ్చనీ, ఎన్సీపిలోశరద్‌తర్వాత తానేకింగ్ అనీ అజిత్ భావించారు. అది సహజమే కూడా. కానీ ఆమె దేశంలోకివచ్చి, రాజకీయ ప్రవేశం కూడా చేసినతర్వాత 'సుప్రియ రాష్ట్ర రాజకీయాల్లోకి రాదు, ఎంపిగానే ఉంటుం'దని పవార్ చెప్పడంతో తనకుదక్కగల రాజ మకుటానికి ఇబ్బంది ఏమీ ఉండదని అజిత్ భావిం చారు. కానీ దాదాపు రెండేళ్ల నుంచి సుప్రియ శరద్ పవార్ కుమార్తె హోదాలో, ఎంపిహోదాలో రాష్ట్రంలో కూడా నెమ్మదిగా కీలక పాత్ర పోషిస్తుండడంతో తన భవిష్యత్తు గురించి అజిత్ ఆలోచించడం ప్రారంభించారు. పవార్ ఎప్పటికప్పుడు భరోసా ఇస్తున్నా అజిత్‌కు అనుమానంగానే ఉంది. తాను పార్టీ అధ్యక్షు డైతే కుమారుడు పార్థుకు కూడా పార్టీలో సముచిత స్థానం ఇచ్చి తనస్థానం పదిలం చేసుకోవాలని అజిత్ భావించారుగానీ, కిందటి నెల సుప్రియకు వర్కింగ్‌ప్రెసిడెంట్ పదవి ఇచ్చేయడంతో అజిత్ నీరుగారిపోయారు. పైకి గంభీరంగా మాట్లాడుతున్నా, ఇక తిరుగుబాటు చేయకతప్పదనేనిర్ణయానికి వచ్చేశారు. సరిగ్గా ఆ సమయానికి ప్రభుత్వంలో కూడా 'అవసరం' కనిపించింది. అజిత్ గ్రూపుపై వలవిసిరిన బిజెపికి తేలిక గానే ఫలితం లభించింది. అజిత్‌కుకూడా గట్టిఆసరా దొరికినట్లయింది. అందుకే హఠాత్తుగా తన వర్గం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లను వెంటబెట్టుకొని ఆలస్యం చేయకుండా శివసేన-షిండే, బిజెపి కూటమిలోకి దూకేశారు. అక్కడ షిండే గ్రూపు ప్రస్తుతంప్రమాదానికి దగ్గరలోఉంది. ఆ గ్రూపు ఎమ్మెల్యేలపై ఏక్షణంలో నైనా అనర్హత వేటుపడవచ్చు. అది జరిగితే ప్రభుత్వం పడిపోకుండా కాపుకాయడానికి వారికి అజిత్ గ్రూపు అవసరం ఏర్పడింది. ఆ గ్రూపు గాలానికి చిక్కగానే మంత్రి పదవులిచ్చేసి రాచమర్యాదలు చేశారు. ఇక శరద్‌పవార్ వైపు ఉన్నది ఓ డజనుమంది ఎమ్మెల్యేలే అని వినిపి స్తోంది. అయినా తన గాంభీర్యంతగ్గకుండా 'నేనేఎన్సీ పి అధ్యక్షుడిని. అజిత్ గ్రూపు బహిష్కరిస్తా అంటున్నారు. అసలు శరద్‌కు ఇదంతా తెలియకుండానే జరుగుతున్నదా? అని ప్రశ్నిస్తున్నవారు కూడాఉన్నారు. ఇడి వలలో చిక్కకుండా ఉండేందుకు ఆయన రెండేళ్లగా బిజెపివైపు మొగ్గచూపుతున్నారనీ, అంతటి 'పెద్ద మనిషి' బిజెపిలో చేరడంభావ్యం కాదుగనుక, అజిత్‌కు ఓ మూడు డజన్ల మంది ఎమ్మెల్యేలను కూడా ఇచ్చి ఎన్డీయెలోకి పంపారనిభావిస్తున్నవారు కూడాఉన్నారు. నిజం ఏమిటో మరికొద్దిరోజులలోతెలుస్తుంది. అజిత్ సిఎం కూడా అవుతారనీ, ఆయన కల కూడా అదే గనుక కొద్దిరోజులలోనే ఆ ముచ్చటా తీరుతుం దనీ అంటున్నారు. అదికూడా జరిగితే ఈ మొత్తం వ్యూహంలో పవార్‌పాత్రలేదని కూడా చెప్పలేం. చూడాలి. ●

# ఎన్నికల బరిలోకి కంప్యూటర్ ఇంజినీర్

మెక్సికో

**గన్ని మోహన్**

లాటిన్ అమెరికా దేశం, ఉత్తరఅమెరికా దేశాల్లో భాగంగా ఉన్న మెక్సికో ఇపుడు అధ్యక్ష ఎన్నికలకు సమాయత్తం అవుతోంది. ప్రస్తుత అధ్యక్షుడు ఆండ్రెజ్ మాన్యుయేల్ లోపెజ్ ఒబ్రెడార్ పదవీ కాలం పూర్తి కావస్తుండటంతో ఇపుడు ప్రధాన ప్రతిపక్ష నేతగా ఒక పారిశ్రామిక వేత్త, కంప్యూటర్ ఇంజనీర్ అధ్యక్షపదవి రేసులోకి వచ్చింది. మెక్సికో చరిత్రలోనే మొదటిసారిగా ఇపుడు దేశ ప్రథమ మహిళగా ఎన్నికయ్యేందుకు తానుసైతం పోటీలో ఉన్నట్లు గ్జోచిట్లె గాల్వెజ్ ప్రకటించింది. ప్రస్తుతం ప్రతిపక్ష సెనేటర్‌గా ఉన్న గాల్వెజ్ మెక్సికో మూలాలున్న మహిళగా వివిధ కార్యక్రమాల్లో పేరు గాంచింది. వచ్చే ఏడాదిజరిగే ఎన్నికలకుగాను ఈ 60యేళ్ల కంప్యూటర్ ఇంజినీర్, టెక్నాలజీ కంపెనీ యజమాని ఇపుడు వార్తల్లోకి వచ్చింది. మెక్సికో మొత్తంగా ఇపుడు ఈమె పేరు మారుమోగుతోంది. అధికారపార్టీని ఓడించేందుకు ఆమెకు అన్ని అర్హతలు సామర్థ్యం ఉందని ప్రతిపక్షం భావిస్తోంది. వచ్చే ఏడాదిజరిగే ఎన్నికల్లో గాల్వెజ్‌కనుక గెలిస్తే లాటిన్ అమెరికా దేశంలో మొదటిసారి మహిళ దేశ అధ్యక్షపదవిని చేపట్టిన రికార్డును గాల్వెజ్ సాధిస్తుంది. ఆమెకున్న తెరవెనుక నేపథ్యమే ఆమెపేరును ప్రతిపక్షం వెలుగులోకి తెచ్చిందని మెక్సికో అధికారపక్ష నేతలు పేర్కొంటున్నారు. సాధారణ మెక్సికన్లపై సామాన్య, మధ్యతరగతిపై ప్రస్తుత అధ్యక్షుడు ఎంత మాత్రం ఫోకస్ పెట్టలేదన్నది ప్రతిపక్ష సభ్యులవాదన. సంపన్నులు, వర్ణవివక్ష, శ్వేతజాతి టైకూన్ల వంటి వారికి మాత్రమే ఎక్కువప్రాధాన్యత లభించిందని అందువల్లనే ఈసారి లోపెజ్ ఒబ్రేడార్‌కు ఎన్నికల్లో వ్యతిరేకత పెరుగుతుందన్న అంచనాలు కూడా లేకపోలేదు. ప్రస్తుతం ఆమె కన్సర్వేటివ్ ప్రతిపక్షం తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ ఆమె అబార్షన్ హక్కులకు మద్దతిచ్చారు. ఎల్జీబిటిక్యూ హక్కులు, అధ్యక్షుడి సాంఘిక సంక్షేమ పథకాలు సైతం అమలు చేయాల్సి న అవసరం ఉందంటూ ఆమె గళమెత్తి పార్లమెంటులో తన వాణిని సమర్థవంతంగా వినిపించారు. ప్రస్తుతం ప్రజల్లో ఉన్న ఆదరణను చూస్తే అధ్యక్షుడు లోపెజ్ఒబ్రెడార్‌కు 68శాతంరేటింగ్ లభిస్తోంది. ఎలాంటి ప్రయోజనాలు పొందలేని మెక్సికన్లను దగ్గరుకు తీసుకునేందుకు ఇపుడు లోపెజ్ చేస్తున్న ప్రణాళికలే రేటింగ్‌పెరగడానికి దోహదంచేసాయి. ఆరేళ్ల కాలపరిమితి తర్వాత వామపక్ష కూటమి ఏక స్వామ్య విధానాలున్న అధ్యక్షుడి స్థానంలో మరొకరికి ప్రాధాన్యతనిస్తేనే మెక్సికో అన్నిరంగాల అభివృద్ధికి దోహదంచేసినట్లవుతుందని అక్కడిప్రజలు కూడా భావిస్తున్నారు. అందువల్లనే కంప్యూటర్ ఇంజినీర్ మహిళ గాల్వెజ్ ఈ అధ్యక్షపదవికి రేసులోకి వచ్చారు. అంతేకాకుండా ఎన్నికలకుముందు తన అభ్యర్థిత్వం రిజిస్ట్రేషన్‌కు ఆమె ఎంతోనిరాడంబరంగా ఒక సైకిల్‌పై వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారంటే ప్రజల్లోకి వెళ్లేందుకు అవసరమైన ఆకర్షణీయ మార్గాలన్నింటిపైనా ఆమెకు అవగాహన ఉన్నట్లు స్పష్టం అవుతోంది. ప్రస్తుత మూడుపార్టీల సంకీర్ణ కూటమి ప్రభుత్వంలో ఆమెప్రధాన ప్రత్యర్థి వృద్ధ చట్టసభ ప్రతినిధి శాంటియాగో క్రీల్. ఇపుడున్న మెక్సికో రాజకీయ వాతావరణంలో ప్రస్తుత అధ్యక్షుడు ఇప్పటికే ప్రత్యర్థులపై విమర్శల బాణాలు సంధించడం ప్రారంభించారు. గాల్వెజ్‌ను ఒక మాఫియాగా అభివర్ణించడం ప్రారంభించి ఆదిలోనే విమర్శల పాలయ్యారు. ఒక మహిళ, వాణిజ్యవేత్తపై ఇలాంటి విమర్శలు చేయడం చూస్తుంటే లోపెజ్ఒబ్రెడార్‌కు ఓటమి భయం మొదలయిందని తెలుస్తోందని విపక్షాలు ధనుమాడుతున్నాయి. లాటిన్ అమెరికా దేశాల్లోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ ఉన్న దేశంగా ఉన్న మెక్సికో అమెరికాతో సరిహద్దులు పంచుకుంటున్నది. డ్రగ్స్ మాఫియా మూలాలు కూడా ఇక్కడే ఎక్కువ. తరచూ తుపాకుల మోతలతో దద్దరిల్లే సరిహద్దుప్రాంతంలో అమెరికా నిత్యం మెక్సికోనుంచి వస్తున్న అక్రమ వలసలపై పటిష్టమైన నిఘా వ్యవస్థను అమలు చేస్తోంది. మెక్సికోకు చుట్టూ కూడా అమెరికాలోని కాలిఫోర్నియా, ఆరిజోనా, న్యూమెక్సికో, టెక్సాస్‌లు సరిహద్దును కలిగి ఉన్నాయి. మొత్తం మూడుదేశాలతో సరిహద్దు ఉన్నప్పటికీ అత్యధికంగా అమెరికాతోనే 3141 కిలోమీటర్ల సరిహద్దును కలిగి ఉండటంతో మెక్సికో ఎన్నికల్లో అమెరికా ప్రభావం కూడా భారీగా ఉంటుందనడంలో సందేహంలేదు. ప్రపంచ ఆర్థిక వేదిక అధ్యయనంలోనే గాల్వెజ్‌ను భవిష్యత్తు వంద మంది వాణిజ్య, పారిశ్రామిక వేత్తల్లో ఒకరిగా గుర్తించింది. ఎలాంటి సమస్యపైన అయినా సరే నిష్కర్షగా మాట్లాడే గాల్వెజ్‌కు ప్రజల్లో కూడా ఇప్పటినుంచే ఆదరణ పెరుగుతోందని అక్కడ పత్రికలే ఘోషిస్తున్నాయి. 2000 సంవత్సరం నుంచి రాజకీయంగా కెరీర్‌ప్రారంభించిన గాల్వెజ్ వెనుదిరిగి చూడలేదు. మెక్సికో సిటీకి మూడేళ్లపాటు మేయర్‌గా పనిచేసిన ఆమెకు క్రియాశీల రాజకీయాల్లో ఆరితేరిన అనుభవం ఉన్నదృష్ట్యా ఇపుడు మహిళా అధ్యక్షురాలిని ఎన్నుకునేందుకు మెక్సికోప్రజలు ఆసక్తి చూపిస్తున్నట్లు సర్వేలు చెపుతున్నాయి. ప్రస్తుత అధ్యక్షుడు లోపెజ్ ఒబ్రెడార్‌పై ఇప్పటికే విమర్శలు సంధించారు. తనపై అనుకోని విధంగా అప్రజాస్వామిక విమర్శలు సంధిస్తున్నాడని అయినా తనను గౌరవిస్తే చాలని, ముందు మహిళలను గౌరవించడం నేర్చుకోవాలంటూ గాల్వెజ్ తన రాజకీయ ప్రచారం షురూ చేసింది. ఇపుడు అధ్యక్ష ఎన్నికలకు రిజిస్ట్రేషన్‌ప్రక్రియ మాత్రమే ముగిసింది. తదనంతరం ఇక ప్రచారంలో ఇరువురునేతలు పోటాపోటీగా కత్తులు దూసేందుకు తమతమ అస్త్రశస్త్రాలను సిద్ధంచేసుకుంటున్నారు. ఎన్నికల్లో కనుక గాల్వెజ్ గెలుపు ఖాయం అయితే మెక్సికో చరిత్రలోనే మొదటిసారి ఒక మహిళ లాటిన్ అమెరికా అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టినట్లవుతుంది. ●



గ్జోచిట్లె గాల్వెజ్

# ఆధునిక నాగరికత నేర్పిన అవలక్షణమే మద్యపానం!



సుంకవల్లి సత్తిరాజు

మంచి కంటే చెడుకు ఆకర్షణ ఎక్కువ. వ్యసనాలకు దూరంగా ఉంటూ సక్రమమైన పద్ధతిలో జీవించమని ఉద్భోదిస్తే అది ఎవరికీ నచ్చదు. చెడును ఆస్వాదిస్తూ, జీవితాలను ఆర్థికంగానూ, ఆరోగ్య పరంగానూ నాశనం చేసుకుంటూ రేపటి సంగతి మనకెందుకులే ఈ రోజు ఆనందంగా బతికేద్దాం అనే తాత్కాలిక మానసికానందం కోసం వ్యసనాల్లో మునిగి తేలుతూ ఆ వ్యసనాలలోనే సుఖాలను అన్వేషించే నూతన తరం రూపొందింది. వ్యసనాలతో యువత నాశనమైపోతున్నది. జూద క్రీడతోపాటు మద్యం కూడా అతిపెద్ద వ్యసనంగా జనబాహుళ్యంలోకి చొచ్చుకువచ్చింది. మాదకద్రవ్యాలు కూడా అందుబాటులోకి రావడం అత్యంత ఆందోళనకరం. తాగుడు అనే ఒక అలవాటు పలురకాలుగా రూపాంతరం చెంది, పాశ్చాత్య నాగరిక భాషలో 'ఆల్కహాలిజం'గా స్థిరపడింది. దీనినే స్థూలంగా మద్యంపానం అంటారు. మన ప్రాచీన గ్రంథాల్లోను, చరిత్రలోను మద్యం గురించిన ప్రస్తావన గమనించవచ్చు. ప్రాచీన సంస్కృతికి, సమాజానికి మద్యానికి మధ్య అవినాభావ సంబంధమున్న మాట వాస్తవం. సురాపానం దానవ సంస్కృతిలో ఒక భాగంగా మారి, అదొక వ్యసనంలా తయారై, దేవదానవ సంగ్రామంలో అసురుల పతనానికి దారితీసింది. మద్యంమత్తులో పడి, పరాక్రమవంతులైన దానవులు పరాజితులుగా మారిన సంఘటనలు మత్తుకు దూరంగా ఉండవలసిన బాధ్యతను, నీతిని మనకు చాటిచెబుతున్నాయి. మానవ మస్తిష్కాన్ని చల్లబరిచి, శారీరక అలసటనుదూరం చేసి, మరుసటి రోజు పనులకు బలాన్ని చేకూర్చే సహజ సిద్ధమైన ప్రక్రియ నిద్ర. శారీరక శ్రమ చేసిన వారికి ఎలాంటి ఔషధాల సహాయం లేకుండా హాయిగా నిద్రపడుతుంది. మానసికంగా నలిగిపోయి, జీవితంలో అలసిపోయి, ప్రశాంతత కోల్పోయి, నిద్ర కూడా కరవైన వారు గతంలో అరుదుగా మద్యాన్ని ఆశ్రయించేవారు. 'కల్లు' మత్తును కలిగించే సహజసిద్ధమైన హానిరహిత పానీయంగా మన పూర్వీకుల కాలం నుండి ప్రతీతి. కల్లుగీత ఒక వృత్తిగా ఈనాటికీ కొనసాగుతున్నది. సారా కూడా ఒకప్పుడు హానిరహితంగా ఉండేది. దురదృష్టవశాత్తూ 'సారా' కూడా నేడొక పెద్ద వ్యాపార సామ్రాజ్యంగా మారింది. విపరీతమైన కల్తీ కారకాలతో నింపబడి, ప్రాణాలకు ప్రమాదంగా తయారైనది. నీరు, యూరియా, అమ్మోనియా, బ్యాటరీపొడి, కుళ్లిన పళ్లు, నల్లబెల్లం, ఇతర పదార్థాలతో సారా తయారు చేసి, చౌక ధరతో ప్రజలకు అందుబాటులో ఉంచడంవలన ఎక్కువమంది ప్రజలు సారా లేదా గుడుంబాకు అలవాటుపడుతున్నారు. హానికారకమైన రసాయనాలు సారాలో చేరడంవలన అనేక మంది మృత్యువాతపడుతున్నారు. ఆల్కహాల్ మత్తును కలిగించే ఒక గమ్మత్తయిన పానీయం. ఆల్కహాలిజం ఒక అనారోగ్యకరమైన వ్యసనం. ప్రపంచంలో కొన్ని దేశాల ప్రజలకు అక్కడి వాతావరణ పరిస్థితులను బట్టి మద్యాన్ని సేవించడం అలవాటుగా మారింది. అలాంటి దేశాలను చూసి మనం కూడా మద్యపానాన్ని ఒక ట్రెండ్‌గా మార్చుకోవడం దురదృష్టకరం. కాలప్రవాహంలో ఎన్నెన్నో కొత్త మార్పులు వచ్చాయి. ముమ్ముందు మరిన్ని మార్పులతో కొత్తప్రపంచం మన ముంగిటకు రానున్నమాట వాస్తవం. కాలానికి అనుగుణంగా మనం కూడా మారడం సహజం. అయితే ఈ మార్పు సక్రమంగా సజావుగా ఉండాలి. కాలప్రవాహంలో ఎన్నో సంస్కృతులు, అలవాట్లు, వ్యసనాలు కొట్టుకువస్తుంటాయి. చెడును వదిలేసి మంచిని స్వీకరించి, విజ్ఞతతో ప్రవర్తించి, దేశ భవిష్యత్తును దృష్టిలోఉంచుకొని, నిర్మాణాత్మక ఆలోచనలతో సహేతుకమైన మార్పును స్వీకరించి ముందుకు సాగడం మనకర్తవ్యం. భారతీయ సంస్కృతిలో పాశ్చాత్యనాగరికత విస్తృతంగా పెనవేసుకుపోయింది. ఇదే సందర్భంలో పాశ్చాత్య నాగరికతా ప్రవాహంలో భారతీయ విలువలు కూడా కొట్టుకుపోతున్నాయి. మంచి జీవన శైలిని, ఆహారపుఅలవాట్లను మనం కూడా వదిలేసాం. ఆధునికత్వం పెరుగుతున్నది. ఇదే సందర్భంలో విదేశీవ్యసనాలు కూడా స్వదేశంలో ఒక నాగరికతలా, ఆధునికతలా వచ్చి చేరాయి. ఈ నేపథ్యంలో మనదేశంలో మద్యం సేవించడం ఒక ఫ్యాషన్‌గా మారి, చివరికి మానుకోలేని వ్యసనంగా రూపాంతరం చెందింది. మద్యం వలన దేశ నిర్మాణంలో కీలకభూమిక పోషించవలసిన యువతరం శక్తి సన్నగిల్లుతున్నది. మద్యాన్ని ఏరూపంలో సేవించినా అది వ్యక్తిగత నష్టంతో



పాటు, కుటుంబాలకు, సమాజానికి ప్రమాదకరంగా మారుతున్నది. సరదాకోసమో, స్నేహితుల బలవంతం వల్లనో చిన్న మోతాదులో చిన్నఅలవాటుగా మొదలై అదొక పెద్ద వ్యసనమై మానసిక, బలహీనతగా మారి, మెదడును విధ్వంసం చేసి, శరీరాన్ని ఛిద్రం చేసి, చావును తుది బహుమతిగా అందిస్తున్నది. 'ఆల్కహాల్ సేవించడం సమాజాన్నితిరోగామి పథంలో నడిపించడమే. ఎన్నో కుటుంబాలు మద్యం మహమ్మారికి సర్వనాశనమైపోతున్నాయి. పగలంతా కాయకష్టం చేసి చిందించిన చెమట చుక్కల ప్రతిఫలమంతా పొద్దుపోయే సరికి మద్యం దుకాణాల్లో నోట్ల కట్టల రూపంలో నింపబడుతున్నది. తాగిన మత్తులో ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి. తప్పతాగి మద్యంమత్తులో అసభ్యంగా ప్రవర్తిస్తూ, రోడ్లపైపడి దొర్లడం, తోటివారికి ఇబ్బంది కలిగించడం వంటి ఒక మానసిక రుగ్మతలకు మద్యం ఒక కారణంగా మారింది. మద్యం తాగి కుటుంబంలోని భార్యాబిడ్డలను శారీరకంగా, మానసికంగా వేధించి చిత్రహింసలు పెట్టడం, నరకాన్ని చవిచూపించడం మద్యపాన ప్రియుల దానవత్వ లక్షణాలకు నిదర్శనం. స్త్రీలను హింసించి కుటుంబాల ఆర్థిక స్థితిని చిన్నాభిన్నం చేయడం తాచెడిన కోతి వనమంతా చెరిపిన చందంగా తాము చెడిపోవడమే కాకుండా ఇతరులను చెడగొట్టిమద్యం మత్తులోకి దింపి తాము ప్రశాంతతను కోల్పోయి ఇతరులకు మానసిక ప్రశాంతత లేకుండాచేయడం క్షంతవ్యమా? మద్యం మత్తులో పడి ఇల్లూ, ఒళ్లూ గుల్ల చేసుకొని కుటుంబ సభ్యులనుకూడా రోడ్డుకీడ్చడం మానవత్వమా? కుటుంబ బాధ్యతలు భుజాన వేసుకొని పెద్ద దిక్కుగా పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పి, సమాజానికి ఉత్తమపౌరులను అందించవలసిన పెద్దలు మద్యానికి దాసోహమై, తమ బాధ్యతను విస్మరించి, వారిముందే మద్యాన్ని సేవిస్తూ, అసభ్యంగా ప్రవర్తించడం వలన పిల్లలు కూడా చిన్న వయసులోనే మద్యపానానికి అలవాటుపడి భ్రష్టులుగా మారిపోతున్నారు. మద్యం దొరక్కపోతే నాటుసారావైపు దృష్టి మరల్చి భయంకరమైన విషపదార్థాలతో నిండిన సారాతాగి మరణించడం, మానసిక రుగ్మతలను తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకోవడం సమాజవికాసమా? వినాశనమా? ఆల్కహాల్ వినియోగం నేటి ప్రపంచంలో విస్తృతంగా ఉంది. భారతదేశంలో మద్యాన్ని నిషేధించాలన్న డిమాండ్ స్వాతంత్ర్య పోరాట కాలంలోనే మొదలైంది. 1977లో అప్పటి ప్రధాని మొరార్జీదేశాయ్ నాయకత్వంలోని జనతాప్రభుత్వం మద్యనిషేధానికి ప్రయత్నం చేసింది. జాతీయ మద్యపాన నిషేధానికై విధివిధానాలు రూపొందించింది. ఆ సమయంలో జనతాపార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో మద్యనిషేధం కొంతమేరకు అమలైంది. లక్షద్వీప్, గుజరాత్, బీహార్, నాగాలాండ్, మిజోరాం లాంటి రాష్ట్రాలుసంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తున్నాయి. కేరళ, తమిళనాడు రాష్ట్రాలు పాక్షిక నిషేధ చట్టాలను తీసుకువచ్చాయి. కొన్ని సందర్భాల్లో చట్టాలను సడలించాయి. హర్యానా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు మద్యనిషేధ చట్టాన్ని తీసుకువచ్చి అమలుచేయలేక ఉపసంహరించుకున్నాయి. 1991సంవత్సరంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరు జిల్లాలో దూబగుంటకు చెందిన రోశమ్మ మద్యపాన నిషేధ ఉద్యమాన్ని ప్రారంభించింది. ఒకేఒక మహిళ పట్టుదలతో ఆ గ్రామంలో మొదలైన మద్యపాన నిషేధ ఉద్యమం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అంతటా ఉవ్వెత్తున లేచి 1994లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంపూర్ణ మద్యపాన నిషేధానికి దారితీసింది. అయితే కల్తీసారా విచ్చలవిడిగా తయారు కావడం, ఇతరరాష్ట్రాల నుండి మద్యం అక్రమంగా రాష్ట్రానికి రావడంతోపాటు పలు ఆకస్మిక రాజకీయ పరిణామాల నేపథ్యంలో మద్యనిషేధం చివరకు ఎత్తివేయబడింది. గాంధీ పుట్టినరాష్ట్రం కాబట్టి గుజరాత్‌లో మద్యనిషేధం తప్పనిసరిగా అమలు చేస్తున్నారు. ఇక బీహార్‌లో 2016 ఏప్రిల్ 5నుంచి నిషేధం అమలవుతోంది. నాగాలాండ్, మిజోరం, లక్షద్వీప్‌లో కూడా మద్యనిషేధం ఉన్నాఅమలుతీరు ఆశాజనకంగా లేదు. మద్యనిషేధం వల్లప్రభుత్వాల ఆదాయం తగ్గినా కుటుంబాల ఆదాయం పెరుగుతుంది. జీవనప్రమాణాల స్థాయి పెరుగుతుంది. ఎక్కడైతే మానవమేధస్సును మత్తుఆవహిస్తుందో అక్కడఅభివృద్ధికి ఆస్కారముండదు. భవిష్యత్తుకు చోటుండదు. పొరపాటో, గ్రహపాటో తెలియని సందిగ్ధంలో ఆవహించి అలవాటు వ్యసనంగా మారితే మానవ మస్తిష్కాన్ని వశపరుచుకుని మన ఆలోచనా విధానాన్ని తప్పుదారి వైపుమళ్లిస్తే సమాజం వినాశనంవైపు పయనిస్తుంది. మద్యం సమాజానికి పెనుశాపం. మద్యం మత్తును వదిలించుకుంటేనే సమాజం సుఖశాంతులతో వర్ధిల్లగలదు. ●

# విజయవాడ వార్త



## దుండగుడికి కఠినశిక్ష విధించాలి

గుంటూరు కల్చరల్, జూలై 8, ప్రభాతవార్త : మధ్యప్రదేశ్‌లో ప్రవేశ్ శుక్లా అనే దుండగుడు ఆదివాసీపై మూత్ర విసర్జన చేసిన ఉదంతం దారుణమని ఆదుండగుడికి కఠినశిక్ష విధించాలని అవగాహన సంస్థ డిమాండ్ చేస్తుంది.అట్టడుగు కులాలవారిపై ఆధిపత్య కులాల హింసను అంతమొందించటంలో మహిళలపై నిత్యం సాగే అమానుషత్వాని న్ని అరికట్టడంలో మన సమాజం పదేపదే విఫలమవుతున్న తీరు ఆందోళన కలిగించే అంశమని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.ఆదివాసికి రూ.6.5లక్షలు పరిహారంగా ఇస్తున్నట్లు ప్రకటించి ఊరట నిచ్చే చర్యేనని ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ భాదితుడ్ని తన నివాసానికి పిలిపించుకొని అతని కాళ్ళు కడిగి తలపై చల్లుకోవడం సాధారణ ప్రజలకు భరోసా ఇచ్చినట్లయిందని అయితే నిందితుడికి చట్టం ద్వారా శిక్ష పడితే ప్రజలు శాంతిస్తారని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## చిరునవ్వుతో భావితరాలకు బాటలు వేసిన వైఎస్సార్

గుంటూరు కల్చరల్, జూలై 8, ప్రభాతవార్త : ప్రజాకాంక్షలను తీర్చడంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా చెదరని చిరునవ్వుతో భావితరాలకు బాటలు వేసిన జనహృదయనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు.సంస్థ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి కార్యక్రమం జరిగింది,ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.కార్యక్రమంలో అవగాహన సంస్థ సీనియర్ సిటిజన్స్ విభాగం అధ్యక్షులు సిరసవల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ 16వ ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పార్టీ నాయకునిగా




ప్రత్యేక గుర్తింపు పొందిన జనహృదయనేత రాజశేఖర్‌రెడ్డి అని తలపండిన నేతలను తలదన్నిన వ్యూహరచనా దురంధరుడని,రాజకీయాలకు సరికొత్త భాష్యం చెప్పిన చాణుక్యుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు.అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో చదువు కున్న బడుగు,బలహీన వర్గాల పిల్లలు ఇవ్వాళ ఉన్నతస్థానాల్లో ఉన్నారని ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్య పథకాలు,సేవలు ఎంత విలువైనవో ప్రత్యేకించి చెప్పనవరం లేదన్నారు.కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ నాయకులు ఎల్ వెంకటరత్నం,సంస్థ సీనియర్ సభ్యులు భావన్నారాయణ,ప్రసాద్,కోటేశ్వరరావులు నివాళులర్పించారు.

## ఫలక్‌నామాపై పెరిగిన హైలెవల్ విచారణ

గుంటూరు, జూలై 8, ప్రభాతవార్త : గుంటూరు మీదుగా వెళ్ళే హౌరా నుండి సికింద్రాబాద్ వెళ్ళే 12703ఫలక్‌నామా ఎక్స్ ప్రెస్ రైలు 6వ తేది ఉదయం 9.30గంటల సమయంలో ఎస్-4బోగిలో మంటలు చెలరేగాయి.ప్రమాదానికి గల కారణం ప్రత్యక్షసాక్షి చెప్పిన విధంగా సిగరెట్ తాగడం వల్ల అని అయితే దాదాపు 5బోగీలు పూర్తిగా కాలిపోయాయి.ఫైర్ ఎక్సిడెంట్ అయినా సెక్షన్ బొమ్మయిపల్లి పగిడిపల్లి గుంటూరు బ్రాడ్‌గేజ్ ఎలక్ట్రిఫైడ్ సిగ్నల్ సెక్షన్‌లోకి వస్తుంది.దానికి సంబంధించి హై లెవల్ ఎంక్వయిరీ వేశారు.ఈ విచారణ జూలై 10 ఉదయం 9.30నుంచి సాయంత్రం 6గంటల వరకు సంచాలనభవన్ సికింద్రాబాద్ 5వ అంతస్తులో ఆక్సిడెంట్ కు సంబంధించి విచారణ జరుగుతుందని పత్రికా ప్రకటనలో తెలిపారు.ఈ ఎంక్వయిరీ కమిటీలో గుంటూరు రైల్వే ఆఫీసర్స్ ఉండడం విశేషం.

## 105 గ్రాముల గంజాయి స్వాధీనం

నందిగామ, జూలై 8, ప్రభాతవార్త: నందిగామ శివారు చందాపురం ఫ్లైఓవర్ వద్ద ఇద్దరు వ్యక్తుల నుంచి 105 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ పండుదొర తెలిపారు.. పక్కా సమాచారం మేరకు అనుమానస్పందంగా ఉన్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా, వారి వద్ద నుంచి 105 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు.. అనంతరం పట్టుబడిన నిందితులను నందిగామ తహశీల్దార్ ఎదుట హాజరుపరిచారు. అనంతరం కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

## వికలాంగురాలిపై అత్యాచారం కేసు నమోదు

నందిగామ, జూలై 8, ప్రభాతవార్త: నందిగామ పట్టణంలోని చెరువు బజారులో వికలాంగురాలపై అత్యాచారం జరిగినట్టు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.. బాధితురాలికి వరుస మరిది వ్యక్తి ఈ దారుణానికి ఒడిగట్టారని బాధితురాలి బంధువుల ఫిర్యాదు మేరకు సిఐ హనీష్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

## శ్రావ్యంగా మోహన సంతానం గాత్ర శాస్త్రీయ సంగీత కచేరి

గుంటూరు కల్చరల్, జూలై 8, ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో గాయత్రీ మహిళా సంగీత సమ్మండలి ఆధ్వర్యంలో డాక్టర్ వింజమూరి వరదరాజ అయ్యంగార్ జయంతి మహోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం సాయంత్రం ఒగిరాల వీర రాఘవ శర్మ ఎండోమెంట్ అవార్డు గ్రహీత మోహన సంతానం,చెన్నై వారి శాస్త్రీయ సంగీత కచేరి సంగీతాభిమానులను అలరించింది.కచేరిని స్వరరంజని వర్ణంతో ప్రారంభించి వింజమూరి రచించిన కృతులను శ్రావ్యంగా గానం చేసి ఆహుతులను అలరించారు.వీరికి వయోలిన్‌పై డాక్టర్ కె.వి.కృష్ణ,తిరుపతి,మృదంగంపై కె.సద్గురు చరణ్,విజయవాడ,ఘటంపై సరస్వతుల హనుమంతరావు,తాడేపల్లి గూడెం వారు చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు.తొలుత కార్యక్రమాలను ముఖ్యఅతిథిగా పాల్గొన్నా చార్టర్డ్ అకౌంటెంట్ పులికాండ పిచ్చయ్య,ఆత్మీయ అతిథిగా పాల్గొన్న మోదుగుల రవికృష్ణ,వింజమూరి సంధ్య,చెన్నై,సంస్థ అధ్యక్షులు డాక్టర్ పి.విజయ,ప్రధాన కార్యదర్శి ఎం.వై.శేషురాణి,ఆలయ పాలకమండలి జ్యోతిప్రకాశం చేసి ప్రారంభించారు.కచేరి అనంతరం సంస్థ ఉపాధ్యక్షురాలు మాధవపెద్ది మీనాక్షి,డాక్టర్ రాజరాజేశ్వరీ,పాటిబండ లలిత,కార్యదర్శి మంగాదేవి,మాధవీ కృష్ణ కళాకారులను,అతిథులను సత్కరించి కార్యక్రమాలను నిర్వహించారు.

## వైఎస్సార్ 74వ జయంతి వేడుకలు

విజయపురిసౌత్, జూలై 8 ప్రభాతవార్త : ఊరు వాడ ఘనంగా జన నేతకు జేజేలు పలికారు. విజయపురిసౌత్, తాళ్ళపల్లి, నాగులవారం, కొత్తపల్లిలలో ఘనంగా వైఎస్సార్ 74వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, కేక్‌లు కట్ చేసి, పులిహోర పంచిపెట్టారు. అనంతరం వారు తాళ్ళపల్లిలో వ్యవసాయ సలహా మండలి సభ్యులు శౌరెడ్డి గోపిరెడ్డి, విజయపురిసౌత్‌లో బూడిద శ్రీనివాసరావు, నాగులవారంలో ఎంపీపీ బూడిద మంగమ్మలు మాట్లాడుతూ మరోసారి వైఎస్సార్‌ను గుర్తు చేసుకునే అవకాశం వచ్చిందన్నారు. ఎందుకంటే రుణమాఫీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ వంటివి పేదలకు ఆయన అందించిన ఫలాలేనన్నారు. ఐదేళ్ళలో 46 లక్షల పేదలకు ఇళ్ళు కట్టించి ఇవ్వడం వైఎస్సార్‌కే సాధ్యమైందన్నారు. మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్ ఇచ్చారని గుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రజల హృదయాలను దోచుకున్న నేత వైఎస్సార్ అభిమానులకు, ఆయనను ప్రేమించే ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలే రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, 108 అంబులెన్స్ సేవలు లాంటి అనేక సంక్షేమ పథకాలను వైఎస్ ప్రవేశపెట్టారన్నారు. రైతు రుణమాఫీలో, ఇందిరమ్మ ఇళ్ళు అందడంలో, పింఛన్ల మొత్తాన్ని పెంచడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. వై.ఎస్.ప్రవేశపెట్టిన పథకాలే ప్రజల గుండెల్లో ఆయన్ను చిరస్మరణీయుణ్ని చేశాయి. వైఎస్సార్‌ను అభిమానించే ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. కొత్తపల్లి సర్పంచ్ ఒరుగంటి జయప్రకాష్‌రెడ్డి, ఉప ఎంపీపీ సుజాత కోటిరెడ్డి, జూకురి వెంకట్రామయ్య, యాంద్రా గాలయ్య పాల్గొన్నారు.

## బందరు పట్టణానికి పూర్వ వైభవం రావాలి

మచిలీపట్నం, జూలై 8, ప్రభాతవార్త : మచిలీపట్నం భారత్ ఎలక్ట్రానిక్స్ నుండి రూ.1 కోటి 70 లక్షలతో సిటీస్కాన్ సమకూర్చడం జరిగిందని, అది పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి పేర్కొన్నారు. ఆయన శనివారం కృష్ణాజిల్లా మచిలీపట్నం నందు ప్రభుత్వ సరోజా ఆసుపత్రిలో రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ వారి సి.ఎస్.ఆర్‌కు సంబంధించి రూ.35 లక్షల నిధులతో బ్లడ్ కంపోనెంట్ పరికరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మచిలీపట్టణానికి మెడికల్ మరియు నర్సింగ్ కళాశాలలు రావడం ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, అదే విధంగా ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవలు పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఉంటాయని ఆయన వెల్లడించారు

# డాక్టర్ వైఎస్సార్ పేదల గుండె చప్పుడు

ఎ కొండూరు, జులై 8, ప్రభాతవార్త : జన హదయ నేత పేదల గుండెల్లో కొలువైన డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేద ప్రజల గుండె చప్పుడు పి.కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు అన్నారు. 74 జన్మదిన వేడుకలను ఎ కొండూరు మండలం కంభంపాడు విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ఉన్న డాక్టర్ వైఎస్సార్ విగ్రహం వద్ద ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు (రాడ్) ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి నాగలక్ష్మి మాట్లాడుతూ డాక్టర్ వైఎస్సార్ రాష్ట్రానికి ప్రజలకు చేసిన సేవలు మానసపుత్రిక ఆరోగ్యశ్రీ ఆరోగ్య పరీక్షలు మరువలేమని అదే బాటలో వారి తనయుడు ప్రస్తుత సిఎం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమంలో ముందుకు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు గంధం వెంకన్న చౌదరి, దాసరి సతీష్, ఎంపిటిసి మెంబర్ కోట పుల్లారావు చిమట రామకృష్ణ (రేజా) వైసిపి నాయకులు జాలా ముత్తు, కొచ్చెర్ల రాజు తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.



## 'వైఎస్సార్ పాలన స్వర్ణయుగం'

ఎ కొండూరు, జులై 8, ప్రభాతవార్త :దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలను ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు మాజీ ఎమ్మెల్యే దిరిశం పద్మజ్యోతి తిరువూరులో స్థానిక క్యాంప్ ఆఫీస్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దిరిశం పద్మజ్యోతి మాట్లాడుతూ డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి పరిపాలన స్వర్ణయుగమని, పేద ప్రజల కోసం ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు, పేద ప్రజలకు గుండె ఆపరేషన్‌లు ఉచితంగా ప్రవేశపెట్టి ప్రజల ప్రాణాలను కాపాడాని పేదల డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల గుండెల్లో దేవుడిలా కొలువై ఉన్నారని, నేటికి పేద ప్రజలు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి తమ గుండెల్లో పెట్టుకొని పూజిస్తున్నారని ఆమె అన్నారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో తిరువూరు ఎమ్మెల్యేగా తాము వున్న సమయంలో మెట్ట ప్రాంత అభివృద్ధికి ఎక్కువ నిధులు కేటాయించి తనకు ఎంతో సహకరించారని పద్మజ్యోతి




వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధిని గుర్తు చేసుకున్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తనయుడు డైనమిక్ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తనకు రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే సీటు కేటాయిస్తే జగన్మోహన్‌రెడ్డి సహకారంతో మెట్ట ప్రాంత తిరువూరు నియోజక వర్గాన్ని రెట్టింపు అభివృద్ధికి బాటలు వేసి సస్యశ్యామలంగా చేస్తానని మాజీ ఎమ్మెల్యే పద్మజ్యోతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక అమ్మ ఐడియాస్ అనాథ ఆశ్రమంలో పద్మజ్యోతి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్ అభిమానులు, వైసిపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి మాజీ ఎమ్మెల్యే పద్మజ్యోతితో పాటు ఘనంగా నివాళులర్పించారు.

## ఫ్రాన్స్ పరిణామాలు ఇతర ప్రజాస్వామ్య దేశాలకు కనువిప్పుకావాలి

గుంటూరు కల్చరల్, జూలై 8, ప్రభాతవార్త : స్వేచ్ఛా సమానత్వం సౌభ్రాతృత్వాలే మూలస్థంబాలనే పరిణిత ప్రజాస్వామ్యమైన ఫ్రాన్స్‌లో జరుగుతున్న అల్లర్లనుండి ఇతర ప్రజాస్వామ్య దేశాలు గుణపాఠం నేర్చుకోవాలని అవగాహన సంస్థ నిర్వహించిన చర్చా కార్యక్రమంలో పాల్గొన్న మేధావులు,విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.అవగాహన కార్యాలయంలో సమకాలీన ప్రపంచ రాజకీయాలు-ఫ్రాన్స్ అల్లర్లు,అంశంపై చర్చా కార్యక్రమం జరిగింది.చర్చా కార్యక్రమాన్ని విద్యావేత్త,విశ్లేషకులు చంద్రయ్య ప్రారంభిస్తూ సంపన్న సాంస్కృతిక వారసత్వం,చైతన్యశీలతతో ఒకప్పుడు ప్రశాంతంగా ఉండే ఫ్రాన్స్ ఇప్పుడు వీధుల్లోకి విస్తరించిన అసంతృప్తికీ,హింసాత్మక ప్రదర్శనలకు కేంద్రమవటం ఆశ్చర్యకరమన్నారు.ట్రాఫిక్ సిగ్నల్స్‌ను అతి క్రమించినందుకు కారు ఆపమన్నప్పుడు ఆపని పాపానికి,డ్రైవింగ్ లైసెన్స్‌లేని నేరానికి 17ఏళ్ళ నల్లజాతి టినేజర్‌ను ఓ పోలీసు అతి సమీపం నుండి తుపాకితో కాల్చి చంపిన వీడియో ప్రజాగ్రహాన్ని పెల్లుబికేలా చేసిందన్నారు.చర్చలో రాజకీక విశ్లేషకులు ఆర్.వి.సింగరయ్య,ప్రసాదరావు,వెంకటరత్నం తదితరులు ప్రసంగించారు.

## వైశ్యనేత్ర పవిత్ర సారె సమర్పణ

విజయవాడ, జులై 8, ప్రభాతవార్త: శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానంలో కొలువైన కనకదుర్గమ్మ ఆషాడ మాసంలో ప్రతి సంవత్సరం అత్యంత భక్తిశ్రద్దలతో జరుపుకునే పవిత్ర సారె సమర్పణ కార్యక్రమంలో భాగంగా విజయవాడ ఆర్యవైశ్యులచే సంఘం "వైశ్యనేత్ర" ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు, పూలు, పండ్లు, స్వీట్లు పసుపు, కుంకుమ, గాజులు అమ్మవారి ప్రతిమలతో ఊరేగింపుగా



మంగళ వాయిధ్యముల నడుమ ఆలయానికి రాగా ఆలయ బోర్డు మెంబర్ 'కేసరి నాగమణి' వారిని ఆలయ మర్యాదలతో స్వాగతించి, స్వామి అమ్మవార్ల దర్శించుకొని అమ్మవారికి పూజలు నిర్వహించి, సారె సమర్పణ అనంతరం సారె సమర్పణలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి 'తులసి మొక్కను' అందచేశారు. 'వైశ్యనేత్ర' ప్రెసిడెంట్ నంబూరు సాయి ప్రభు, ట్రెజరర్ పోలేపల్లి శాంతి, సెక్రటరీ బి.బద్రీనాద్, ఆర్యవైశ్యనేత్ర మెంబర్స్, ప్రముఖ వ్యాపారవేత్తలు కుటుంబ సభ్యులతో సహా అమ్మవారి సేవలో పాల్గొన్నారు.

## రైతును రారాజును చేసిన సిఎం జగన్

మచిలీపట్నం, జూలై 8, ప్రభాత వార్త : దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతును రాజును చేస్తే.. ఆయన తనయుడు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మరిన్ని సంక్షేమ పథకాలతో రైతును రారాజును చేశాడని రాష్ట్ర గృహనిర్మాణ శాఖా మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి శనివారం డా. వై.ఎస్.ఆర్ రైతు దినోత్సవం సందర్భంగా వరుసగా 4వ ఏడాది 10,20,127 మంది రైతన్నలకు రూ.1117.21 కోట్ల ఉచిత పంటల భీమా పరిహారం నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాలకు జమ చేయగా.. పెడన నియోజకవర్గంలోని వ్యవసాయ మార్కెట్ ప్రాంగణం నందు ఈ కార్యక్రమాన్ని జోగి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నిత్యం కృషి చేస్తున్నారని, విత్తనం నుండి విక్రయం వరకు రైతుభరోసా కేంద్రాల ద్వారా గ్రామంలోనే వారికి సౌకర్యాలు కల్పిస్తూ దళారి వ్యవస్థను నిర్మూలించి రైతులకు గొప్ప లాభాన్ని చేకూర్చుతున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ వై.ఎస్.ఆర్ రైతు దినోత్సవం సందర్భంగా రైతులకు ఉచిత పంటల భీమాను విడుదల చేయడం రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని, ముఖ్యమంత్రి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాల వలన సాగుచేస్తున్న ప్రతీ రైతు, ప్రతీ ఎకరం ఈ-క్రాప్ బుకింగ్ యాప్‌లో వ్యవసాయ శాఖచే నమోదు చేయించడం, ఎటువంటి ప్రీమియం కట్టనవసరం లేకుండా ఉచిత పంటల భీమా పథకంలో నమోదు కావడం సునాయాసంగా జరిగిపోతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెడన మున్సిపల్ ఛైర్మన్ కె.నాగకుమారి, జిల్లా వ్యవసాయ శాఖాధికారిణి పద్మావతి, ఉప సంచాలకులు మనోహర్‌రావు, జిల్లా వ్యవసాయ శాఖా మండలి ఛైర్మన్ రాఘవరావు, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు నాగేశ్వరరావు, జిల్లా పట్టు పరిశ్రమ శాఖాధికారి సత్యనారాయణ, వ్యవసాయ శాస్త్రవేత్త గిరిజారాణి, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## 'క్రైస్తవులపై దాడులను ఆపాలి'

పెదకాకాని,జులై.8,ప్రభాతవార్త: పెదకాకాని మండలపాస్టర్స్ ఫెలోషిప్ వారి అధ్వర్యంలో శనివారం విలేకరల సమావేశం జరిగింది,ఈ సమావేశంలో పాస్టర్స్ ఫెలోషిప్ గౌరవ అధ్యక్షులు డా॥యమ్.యస్.విక్రాంత్ వర్ధన్ మాట్లాడుతూ ఇటివల కాలంలో మంగళగిరిలో క్రైస్తవుల విషయంలో ప్రభుత్వం వారు బాప్తిస్మంల ఇచ్చుటకు కింత స్థలము కేటాయించగా అందులో బాప్తిస్మంల కొరకు



ఘాట్ కట్టు, కట్టుచుండగా బి.జె.పి వారు దానిని అడ్డుకున్నారు,ఇదిమంచిది కాదాని తెలిపారు,భారతదేవం లౌకికిరాజ్యం అన్ని మతాలకు సంప్రదాయలకు నిలయంఅని,మణిపూర్‌లోను క్రైస్తవులపై దాడులు నిర్వహించడం,చర్చిలను కాల్చడం,క్రైస్తవులను హింసించడం బి.జె.పి వారు అక్రమాలు మాపైజరిగిస్తున్నారాని.విటిని ఖండింస్తున్నామాని తెలిపారు, ఈకార్య క్రమంలో మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్, వి.ఎలీషా,సెక్రటరీ ఆర్,రాజశేఖర్, ట్రెజరర్.బి.కన్నయ్య,వైస్‌ప్రెసిడెంట్ ఆర్.అబ్రహము,జాయింట్ సెక్రటరీ.మరియదాసు,కమిటీ నెంబర్‌లు మోజెస్, రోశయ్య, యోహను, జయప్రకాష్, పమూయేలు తదితరులు పాల్గొన్నారు,

## 'మాటతప్పిన ప్రభుత్వానికి బుద్ధి చెబుతాం'

గుంటూరు కల్చరల్, జూలై 8, ప్రభాతవార్త : ప్రతిపక్ష నేతగా ఒకటికి పదిసార్లు తాను అధికారానికి వచ్చిన వారం రోజుల్లోపు పాతపెన్షన్ విధానాన్ని అమలు చేస్తానని ప్రకటనలు గుప్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గత నాలుగు సంవత్సరాలుగు మభ్యపెట్టారని ఇటీవల తీసుకొచ్చాన జిపిఎస్ తమకు ఎంత మాత్రం సమర్ధం కాదని పాత పించన్ విధానాన్ని తక్షణం ఆమోదించకపోతే తగిన మూల్యం చెల్లించుకోక



తప్పదని ఏపి సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు బాజీ పఠాన్ హెచ్చరించారు.శనివారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆంధ్రప్రదేశ్ సిపిఎస్ ఉద్యోగుల సంఘం పిలుపుమేరకు జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన,ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ముఖ్యవక్తగా పాల్గొన్న బాజీ పఠాన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల మంది సిపిఎస్ ఉద్యోగులు అన్ని ఉద్యోగ సంఘాల సమన్వయంతో ఆందోళనలు సాగిస్తున్న ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం శోచనీయమన్నారు ఎన్జీవో నాయకులు మూర్తి,యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు,ఏపిటిఎఫ్ బసవలింగ,మేకల బాబురావు,ఎస్టీయు గేరా మోహనరావు,ఏపియుఎస్ శ్రీనివాసరావు,ఎన్‌టిఏ జగదీష్‌బాబు పాల్గొని సంఘీభావం ప్రకటించారు.కార్యక్రమంలో జనసేన పార్టీ తూర్పు ఇన్‌చార్జి నేరేళ్ళ సురేష్,ఏపి సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ఎం కోటేశ్వరరావు,జిల్లా అధ్యక్షురాలు కల్పన,ఉపాధ్యక్షులు రామకోటేశ్వరరవు, ప్రధాన కార్యదర్శి ఉబేదుల్లా బేగ్,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇన్సూరెన్సు కంపెనీలు బాధితులకు అండగా ఉండాలి

**- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య**

**పొన్నూరు,జూలై 8,ప్రభాతవార్త:** ఇన్సూరెన్సు కంపెనీలు బాధితులకు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య సూచించారు. స్థానిక సాయి దివ్య ఫంక్షన్ హాలులో సాయి దివ్య మోటార్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిర రోడ్డు ప్రమాదాలు ఇనూ ్సరెన్సు ఆవశ్యకత పై ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడారు. ప్రతి వాహనదారుడు తప్పని సరిగా ఇనూ ్సరెన్సు చేయించడం ద్వారా ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు సంబంధిత బాధితులకు కంపెని అండగా ఉండే అవకాశం ఉంటుందన్నారు. నేషనల్ ఇనూ ్సరెన్స్ కంపెనీ పొన్నూరు ప్రాంతంలో విశేషమైన సేవలందిస్తూ వాహన దారుల మెప్పు పొందిందన్నారు. బాధితులకు ఏ ఇన్సూరెన్సు ద్వారా మంచి చేకూరుతుందో



వివరించాల్సిన బాధ్యత ఇన్సూరెన్సు కంపెనీలపై ఉందన్నారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు సంబంధిత బాధితుడికి లబ్ధి చేకూరే విధంగా ఆయా కంపెనీలు బాధ్యతగా ఉండాలన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో చల్లా ఏడుకొండలు మరణించారు. మృతుడి భార్య నామినిగా ఉండడంతో చల్లా యశోదకు కంపల్సరీ పర్సనల్ యాక్సిడెంట్ కింద రూ.15లక్షల చెక్కును ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నేషనల్ ఇనూ ్సరెన్స్ విశాఖపట్టణం రీజిన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ వై.రాజు స్టీవెన్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతలో భాగంగా నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ చేస్తున్న సేవలను వివరించారు. ప్రభుత్వపరంగా ఇనూ ్సరెన్స్‌లను నేషనల్ ఇనూ ్సరెన్స్ కంపెనీ ద్వారానే అందజేయడం జరుగుతున్నాయని ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరూ బీమా చేయడం ద్వారా కుటుంబానికి ధీమాగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా 100మంది మెకానిక్‌లకు ఉచితముగా జనతా పర్సనల్ యాక్సిడెంట్ పాలసీలను అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు, మైనార్టీ కమిషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా, పొన్నూరు బ్రాంచి మేనేజర్ గడ్డం రాజు, నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ వెలగా రాజేంద్రచౌదరి, కొల్లా సంజీవరావు, జి.రవీంధ్రనాథ్, వి.చంద్రశేఖర్, వెలగా రామకృష్ణ, వెలగా వీరయ్యచౌదరి, కుర్రా శివనాగేశ్వరరావు, కె.భావనారాయణ, సాయిదివ్య మోటార్స్ అధినేత శ్రీనివాసరావు తదితరులున్నారు.

## సంక్షేమం-అభివృద్ధి ఒంటిచేత్తో అందించిన ఘనత వైఎస్సార్‌దే

**పొన్నూరు,జూలై 8,ప్రభాతవార్త:** సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్ళుగా భావించి సుపరిపాలన అందించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికే దక్కుతుందని మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి, వైకాపా వ్యవసాయ విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి వడ్రాణం ప్రసాదరావు అన్నారు. మండల పరిధి చింతలపూడిలో ఎమ్మెల్యే అసమ్మతి నాయకుల ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి శనివారం వైఎస్సార్ జయంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోల్డ్ స్టోరేజిలోకి వెళ్ళిన కాంగ్రెస్ పార్టీని రెండుసార్లు అధికారంలోకి తెచ్చిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిదేనన్నారు. ఆయన పరిపాలనా



కాలంలో ప్రవేశపెట్టిన పథకాలు ఎందరికో చేయూతనిచ్చాయన్నారు. పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా పథకాలను అమలు చేశారన్నారు. అహర్నిశం రాష్ట్రాభివృద్ధికి పాటుపడిన ఘనత వైఎస్సార్‌దేనన్నారు. వైఎస్సార్ తనయుడిగా ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరెడ్డి మరో రెండడుగులు ముందుకేసి సంక్షేమ పథకాలను నేరుగా లబ్దిదారులకు అందజేస్తున్నారన్నారు. నాటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరెడ్డి ఆయన తనయుడు ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పేదల ప్రక్షపాతిగా రాష్ట్ర ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకొన్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్ సంస్కరణలు సత్ఫలితాలను ఇవ్వడంతోపాటు దేశ ప్రజలను కూడా ఆకర్షిస్తున్నాయన్నారు. సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థ, రైతు భరోసా కేంద్రాలు, నాడు-నేడు పథకాలు ఒకటేమిటి ఇలా అన్ని పథకాలు దేశ ప్రజలను విశేషంగా ఆకర్షిస్తున్నాయన్నారు. దేశంలో అనేక రాష్ట్రాలు జగన్ పథకాలను అమలు చేసేందుకు ఆలోచన చేస్తున్నారన్నారు. అనంతరం, పట్టణంలోని పలు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వృద్ధాశ్రమంలో వృద్దులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గేరా సుబ్బయ్య, డక్కుమళ్ళ రవి, షేక్ నాజర్, మొల్లా కరీమ్, బివిఎస్ కృష్ణ, జంగా రాజేష్, చింతలపూడి మురళీకృష్ణ తదితరులున్నారు.

## కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు

**పొన్నూరు,జూలై 8,ప్రభాతవార్త:** విద్యార్థులు కష్టపడి చదివితే ఫలితం ఎలా వస్తుందనే విషయాన్ని డిప్లమో విద్యార్థులు నిరూపించారని ఆర్‌విఐటి డిప్లమో కళాశాల ప్రిన్సిపాల్ దూళ్ళ శ్రీధర్ తెలిపారు. ఆర్‌విఐటి డిప్లమో విద్యార్థులు ఇటీవల విడుదల చేసిన ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ సాధించినట్లు చెప్పారు.



ప్రతిభ కనపరచడంతోపాటు అత్యధిక మార్కులు సాధించారన్నారు. కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన విద్యార్థుల అభినందన సభలో శ్రీధర్ మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్య ఉత్తమ ఫలితాలను ఇస్తుందన్నారు. ఈసీఈ విద్యార్థులు వి.యామిని-94.3, ఒ.రాఘవేంద్ర-93.4, సిఎస్‌ఈ విద్యార్థులు ఆర్.శరణ్యసాయి-85.4, డి.వెంకటేశ్వరరావు-90.2, ఏఐఎంఎల్ విద్యార్థి కె.లక్ష్మీకాంతరెడ్డి-92.9శాతం మార్కులు సంపాదించారని ప్రిన్సిపాల్ శ్రీధర్ వివరించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఆర్‌విఐటి కళాశాల ఛైర్మన్ గొట్టిపాటి మస్తాన్ చౌదరి, డైరెక్టర్ మాలెపాటి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ రావిళ్ళ వెంకటకృష్ణయ్య అభినందించారు.

## పేదలను ఆదుకోవడం మానవ ధర్మం

**- లయన్స్ జోన్ ఛైర్మన్ పరాశరం రంగవల్లి**

**పొన్నూరు,జూలై 8,ప్రభాతవార్త:** పేదలను ఆదుకోవడం మానవ ధర్మమని, ఆ విషయాన్ని తు.చ. తప్పకుండా పాటిస్తున్న ఘనత లయన్స్‌క్లబ్ స్వర్ణపురి మహిళా అధ్యక్షురాలు మన్నవ అనసూయాదేవికే చెల్లుతుందని లయన్స్ జోన్ ఛైర్మన్ పరాశరం రంగవల్లి అన్నారు. నిడుబ్రోలు గోతాలస్వామి ఆశ్రమంలోని పేదలకు మన్నవ హనుమంతరావు-అనసూయాదేవి దంపతుల ఆర్థిక సహాయంతో నిత్యావసరాలు, పండ్లు, రొట్టెలు తదితరాలను అందజేశారు. ఈ సందర్భంగా రంగవల్లి మాట్లాడుతూ అనాథశ్రమాలు, వృద్ధాశ్రమాలు లేని నవ సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మన్నవ అనసూయాదేవి పెద్ద మనసుతో రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు క్లబ్ ప్రయోజనాలతో నిర్వహించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పరాశరం శేషకుమారి, బి.శబరాదేవి, జి.కృష్ణకుమారి, పి.రంగవల్లి, ఎం.అమరేశ్వరి, కె.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చిరస్మరణీయులు దివంగత సిఎం వైఎస్సార్

**పొన్నూరు,జూలై 8,ప్రభాతవార్త:** పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసి చిరస్మరణీయులుగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నిలిచారని వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక ఐలాండ్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పేద ప్రజలకు అవసరమైన



విద్య, వైద్యాన్ని ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని వైఎస్సార్ సొంతం చేసుకున్నారన్నారు. ఎంపిపి భవనం పద్మలత మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదల హృదయాల్ని వైఎస్సార్ గెలుచుకొన్నారన్నారు. వైఎస్సార్ భౌతికంగా లేకపోయినా, ఆయన చేసిన మంచి పనుల వల్ల నేటికీ వైఎస్సార్ ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా ఉన్నారన్నారు. మైనార్టీ కమిషన్ సభ్యుడు షేక్ సైపుల్లా మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలకు నాలుగుశాతం రిజర్వేషన్ కల్పించి ఆ వర్గానికి ఎంతో మేలు చేశారన్నారు. నాలుగుశాతం రిజర్వేషన్‌తో ఎంతో మంది ముస్లింలు ఉద్యోగాలు పొందారన్నారు. అలాంటి మహనీయున్ని ప్రజలు ఎన్నటికీ మరిచిపోరన్నారు. అలాంటి మహనీయ మరణం యావత్ జాతికి తీరని లోటన్నారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దాసరి నారాయణరావు, అంబటి వెంకటేశ్వరరావు, యందేటి వెంకట సుబ్బయ్య, జాలాది యాకాదిరావు, గేరా కుమారి, దేవరకొండ గోపి, రుద్రపాటి ఆదిశేషు, కొల్లెర శ్రీనివాసరావు, గోపాలం అశోక్, పలగాని రమేష్, రుద్రపాటి ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## బాపట్ల చరిత్రను చెరపాలనే కోనా కుట్రలు సాగనివ్వం

**బాపట్ల. జులై8,ప్రభాతవార్త :** బాపట్ల చరిత్రను చెరపాలనే శాసన సభ్యులు కోనా రఘుపతి కుట్రలు సాగనివ్వమని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల పట్టణంలో ప్రసిద్ధి గాంచిన సెంటర్‌ల పేర్లు, విగ్రహాలు మారుస్తామని వ్యాఖ్యానించిన మున్సిపల కమీషనర్ తీరును ఖండిస్తూన్నామన్నా రు. అటువంటి చర్యలను వెంటనే ఉపసంహారించుకోవాలన్నారు. చీల్‌రో డ్డుకు కోనా ప్రభాకరరావు సర్కిల్‌గా నామకరణం చేస్తామని, గడియారస్థంబం సెంటర్ పేరు



మారుస్తామని, అదే విధంగా పట్టణంలో ఉన్న విగ్రహాలను మార్చి కోన ప్రభాకరావు విగ్రహం ఏర్పాటు చేస్తామని ,తూర్పు సత్రం, పాత బసా ్టండ్ లకు నూతన నామకరణం చేస్తామనటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలు నమ్మకంతో గెలిపిస్తే అధికారాన్ని అడ్డుపెట్టుకుని అక్రమార్కులకుఅండగా నిలిచి కోట్లు గడిస్తున్న ఎమ్మెల్యే కోనా దీనికి మూలకారణమన్నారు. చీల్‌రోడ్డు సెంటర్‌కు కోనా ప్రభాకరరావు సర్కిల్‌గా నామకరణం చేయడానికి అక్కడ ఆయన విగ్రహం పెట్టడానికి బాపట్ల ఏమిమీ సొంత జాగీరు కాదనే విషయాన్ని తెలుసుకో వాలన్నారు. బాపట్ల అభివృద్ధి కొరకు తన సొంత ఆస్తులు ఇచ్చిన పేరం గరుడాచలం నాయుడు ను అవమానించేలా తూర్పు సత్రం పేరు మార్చాలని అనుకోవడం మూర ్ఖత్వం అవుతుందన్నారు. అవినీతి అ డ్రస్ అంటే కోనా ఇళ్ళు, అక్రమాలకు మార్గం అంటే కోనా ఇంటి దారిఒ అని బాపట్ల ప్రజానికం చెప్పుకుంటున్నారన్నారు. కోనా ప్రభాకరరావు పేరు పెట్టడం కంటే దేశప్రతిష్టను ఇనుమడింప చేసిన మాజి రాష్ట్రపతి స్వర్గీయ అబ్దుల్ కలాం విగ్రహం పెట్టాలి అనే అలోచన ఎందుకు రాలేదన్నారు. అబ్దుల్ కళాం విగ్రంహం ఏరా ్పటుచేయం స్వాగతిస్తాం అంతేకాకుండా ఆయన విగ్రహా ఏర్పాటుకు అయ్యే ఖర్చు వేగేశన పౌండేషన్ ద్వారా పెట్టుకుంటామన్నారు. బాపట్ల మున్సిపాలిటి ఇటువంటి చర్యలను వెంటనే ఉపసంహారించుకోవాలన్నారు. లేకపో తే అన్ని పార్టీల మద్దతుతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

## చీల్‌రోడ్డుసెంటర్‌కు వైఎస్సార్ సర్కిల్‌గా నామకరణం చేయాలి

**బాపట్ల. జులై8,ప్రభాతవార్త :** బాపట్ల పట్టణంలోని చీల్‌రోడ్డు సెంటర్‌కు దివంగత నేత, మాజి ముఖ్యమం త్రి వైఎస్ రాజశేఖర రెడ్డి సర్కిల్‌గా నామకరణ చేయాలని వైసిపి సీనియర్ నాయకులు మోదుగుల విద్యాసంస్థల అధినేత మోదుగుల బసవపున్నారెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బాపట్ల పట్టణంలోని నడిబోడ్డులో ఉన్న వైఎస్ విగ్రహాన్ని తొలగించి ఊరి చివరన ఏర్పాటు చేసి అక్కడ వైఎస్ఆర్ సర్కిల్‌గా నామకరణ చేయడం ఏమిటన్నారు. ప్రదాన కూడలి అయిన చీల్‌రోడ్డు సెంటర్‌లో వైఎస్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి నియోజవర్గ ప్రజలందరికి అమోదయోగ్యంగా ఉండే విధంగా వైఎస్ఆర్ సర్కిల్‌గా



నామకరణ ం చేయాలన్నారు. అంతేకాని కోనా ప్రభాకరావు సర్కిల్ ఏర్పాటు చేస్తామంటే చూస్తే ఊరుకునేది లేదన్నారు. దీనిపై గతంలో ప్రభుత్వ ప్రధాన సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డికి, జిల్లా కలెక్టర్‌కు కూడా అర్జీల రూపంలో అందించామన్నారు.

## చేనేత వ్యాపారులను కొట్టడం వైకాపా అరాచక పాలనకు నిదర్శనం

**మంగళగిరి, జూలై 8, ప్రభాతవార్త :** ధర్మవరం పద్మశాలి చేనేత వస్త్ర వ్యాపారులపై వైసీపీ నేత అవినాష్ గుప్తా పైశాచిక దాడిని మంగళగిరి టిడిపి చేనేత విభాగం నాయకులు తీవ్రంగా ఖండించారు. సాటి చేనేత విభాగం వారైన గిరిరాజు శశి, కోటం ఆనంద్‌లపై జరిగిన దాడిపై ఆలయ సిల్ ్క్ యజమాని అవినాష్ గుప్తాను విచారించి, కేసు నమోదు చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళగిరి పట్టణ ఎస్‌హెచ్‌ఓ కు చేనేత విభాగం నాయకులు శుక్రవారం పిర్యాదుచేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో అవినాష్ గుప్తా పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు. ముందుగా వస్త్ర వ్యాపారులపై దాడిని ఖండిస్తూ మంగళగిరి ఎమ్మెస్సెస్ కార్యాలయం నుంచి పట్టణ పోలీస్‌స్టేషన్ వరకు



నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర టిడిపి బిసి సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు మాట్లాడుతూ బాకీ తీర్చమన్న చేనేత వ్యాపారిని బట్టలూడదీసి కొట్టడం జగన్‌రెడ్డి అరాచక పాలనకు నిదర్శనం అన్నారు. జగన్‌రెడ్డి అండ చూసుకునే అవినాష్ గుప్తా వంటి రౌడీ మూక పెట్రేగుతున్నారని ఆరోపించారు. సాటి చేనేత వ్యాపారులపై దాడి జరిగితే ఆప్కో ఛైర్మన్‌గా ఉన్న గంజీ చిరంజీవి స్పందించకపోవడం దారుణం అని ఎద్దేవ చేశారు. గిరిరాజు శశి, కోటం ఆనంద్ లు గత 15రోజుల క్రితం విజయవాడ ఆలయ సిల్క్స్ కు సప్లయి చేసిన చేనేత వస్త్రాల సొమ్మును అడిగినందుకు ఆలయ సిల్క్స్ యజమాని అవినాష్ గుప్తా వారిని బట్టలూడదీసి చిత్రహింసలకు గురిచేయడం పేపర్లలో సామాజిక మాధ్యమాల్లో చూసి దిగ్భ్రాంతికి గురయ్యామన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో తమ్మిశెట్టి జానకీదేవి, కాండ్రు శ్రీనివాసరావు, వింజమూరి ఆశాబాల, బట్టు చిదానంద శాస్త్రి, డాక్టర్ మునగపాటి వెంకటేశ్వరరావు, వంగర పెదలక్ష్మయ్య, తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారిలో పోతినేని శ్రీనివాసరావు, గోవాడ దుర్గారావు, షేక్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబానికి జవ్వాది కిరణ్‌చంద్ ఆర్థిక సాయం

**మంగళగిరి, జూలై 8, ప్రభాతవార్త :** మండలంలోని పెదవడ్లపూడి గ్రామంలో గత కొద్దిరోజుల క్రితం దగాని రవికుమార్ అనారోగ్య కారణాలతో మృతిచెందారు. అలాగే పెద్దబావి సెంటర్‌లో శీలం సౌభా గ్యమ్మ, చైతన్యనగర్‌కు చెందిన మొగులూరి లక్ష్మి, మృతి చెందారు. వీరి మరణ వార్త తెలుసుకున్న తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్‌చంద్, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఆ కుటుంబానికి అండగా నిలిచేలా కుటుంబానికి రూ.5వేలు చొప్పున రూ.15వేలు ఆర్థిక



సాయాన్ని నారా లోకేష్ స్ఫూర్తితో అందజేశారు. ఈ కార్యక్రమంలో మాదల రమేష్ బాబు, చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, కొడవలి ఆనంద్, గుడిమెట్ల మరియదాసు, జాలాది సందీప్, సానం రఘు, నాగమణి, ఏసు, షేక్ బాజీవలి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

**మంగళగిరి, జూలై 8, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకొని మంగళగిరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జయంతి వేడుకలు నియోజవర్గ ఇన్‌చార్జ్ షేక్ సలీం ఆధ్వర్య ంలో ఘనంగా నిర్వహిం చారు. పార్టీ నాయకులు వైఎస్సార్ చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మిఠా యిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సోనియాగాంధీ ఆశీస్సులతో రాష్ట్రం మొత్తం పాదయాత్రలు చేసి పేద ప్రజల కష్టాలను స్వయంగా తెలుసు కొని 2004లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి వెంటనే ఆరోగ్యశ్రీ 108 విద్యార్థులు ఫీజు



రియిం బర్స్‌మెంట్ ఇందిరమ్మ ఇల్లు రైతులకు రుణమాఫీ వృద్ధులకు ఫించన్లు తదితర పథకాలతో రాష్ట్రప్రజల మనస్సులో చెరగని ముద్రవేశారని అన్నారు. 2009లో రెండోసారి ముఖ్యమంత్రి గా బాధ్యతలు స్వీకరించి కేంద్రంలో రాహుల్‌గాంధీ ప్రధాన్ని చేయాలని కలలను 2024ఎన్నికల్లో రాహుల్‌గాంధీని ప్రధాని చేయాలని అప్పుడే డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారన్నారు. కార్యక్రమంలో షేక్ సలీం, హనుమంతరావు, కొప్పాకుల కృష్ణారావు చౌదరి, గండికోట వెంకయ్య, దర్శనపు సామ్యూల్, పఠాన్ సుభాని, గోలి సాంబశివరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజ్ఞాన్స్ విద్యార్థుల అపూర్వ కలయిక

**-సందడిగా విజ్ఞాన్స్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం-ఒకేసారి 25 బ్యాచ్‌లకు చెందిన విద్యార్థులు హాజరు**

**పొన్నూరు,జూలై 8,ప్రభాతవార్త:** ఆనాటి జ్ఞాపకాలు నుంచి నేటి కుటుంబ పరిస్థితుల వరకు పలకరింపులు....పులకరింతలతో చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన ్స యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల సందడికి వేదికయింది. 1997నుంచి 2022విద్యా సంవత్సరం వరకు చెందిన 25బ్యాచెస్ విద్యార్థులందరూ తమ కుటుంబ సభ్యులతో శనివారం హైదరాబాదులోని కొండాపురంలో గల విజ్ఞాన్స్ వరల్డ్‌వన్ స్కూల్ ప్రాంగణంలో కలిశారు. రెండున్నర దశాబ్దాల అనంతరం కలిసిన వారంతా సందడిగా, సరదాగా గడిపారు. అలనాడు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను కలుసుకొన్నారు. ఎవరెక్కడ స్థిరపడ్డారో తెలియజేయడంతో పాటు మిత్రులందరి యోగక్షేమాలను అడిగి తెలుసుకొన్నారు. స్వీయ చిత్రాలు, బృంద చిత్రాలు దిగారు. యూనివర్సిటీలో చదివిన రోజులను గుర్తు చేసుకొని ప్రతి ఒక్కరూ



కొత్తఅనుభూతికి లోనయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులు, చదువు నేర్పిన గురువులను ఎప్పటికీ గౌరవిస్తూనే ఉండాలని తెలిపారు. జీవితంలో మీరందరూ వృత్తిపరంగా ఉన్నత స్థానాల్లో స్థిరపడినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు మరిన్ని నిర్వహించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ఎవరైనా బీటెక్‌తో ఆగిపోయి ఉంటే ఉన్నత చదువులైన మాస్టర్స్, పీహెచ్‌డీలు చేయాలని పిలుపునిచ్చారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ ఛైర్మన్, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతి ఒక్క విద్యార్థికి కృతజ్ఞతలు తెలిపారు. యూనివర్సిటీ ప్రారంభించిన మొదటి రోజుల్లో అనుమతులు లభించక ఇబ్బంది పడుతున్నప్పటికీ...అనుమతులు తీసుకువస్తారనే నమ్మకం మా మీద ఉంచి చదువు కొనసాగించిన మొదటి బ్యాచ్ విద్యార్థులందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ అనతికాలంలోనే ప్రతిష్ఠాత్మకమై నాక్ ఏ+గ్రేడ్, ఎన్‌ఐఆర్‌ఎఫ్‌లో 75వ ర్యాంక్, ఎన్‌బీఏ, క్యూఎస్ ఐ-గేజ్ ర్యాంకింగ్స్‌లో డైమండ్ రేటింగ్ వంటి అక్రిడిటేషన్లు సాధించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ కిరణ్‌కుమార్ కూచి, ప్రముఖ సినీ డైరెక్టర్ అనిల్ రావిపూడి, విజ్ఞాన్స్ యూనివర్సిటీ వీసీ పి.నాగభూషణం, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

## కలియుగ హరిశ్చంద్రుడు ఎమ్మెల్యే కిలారి

**- మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఎద్దేవా**

**పొన్నూరు,జూలై 8,ప్రభాతవార్త:** సాక్షి భావనారాయణస్వామి దేవాలయం భూములను స్వాహా చేసేందుకు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ఏ విధంగా పథకం రచించారో అందుకు సంబంధించిన ఆధారలను తాము విడుదల చేస్తే ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య కలియుగ హరిశ్చంద్రుడికి మల్లే దేవాలయంలో ప్రమాణం చేసి అసలు విషయాన్ని మరుగు పరిచారని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆరోపించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాము సంధించిన ప్రశ్నలకు ఎమ్మెల్యే కిలారి సమాధానం చెప్పకుండా పథకం ప్రకారం వాస్తవాలను మరుగునపరచి తనకు ఎలాంటి ప్రయోజనం, స్వలాభాపేక్ష లేదని అంటున్నారని, కిలారికి ధైర్యం ఉంటే



కార్యనిర్వహణాధికారి దేవాదాయశాఖ కమీషనర్‌కు పంపిన లేఖను, దేవాదాయ కమిషనర్ నుంచి ధార్మిక పరిషత్‌కు పంపిన ప్రతిపాదన, ధార్మిక పరిషత్ తీర్మానాలను బయటపెట్టాలని ధూళిపాళ్ళ డిమాండ్ చేశారు. ఆటోనగర్‌కు 19.99ఎకరాలు భూమి కావాలని బోర్డులో తీర్మానం చేశామని చెప్తున్నారని, అయితే ఆ 19.99ఎకరాలను రెండు భాగాలుగా ఎందకు విభజించారని ప్రశ్నించారు. ఒకే మెమో నెంబర్‌తో రెండు ఆర్డర్లు ఎలా వచ్చాయో ఎమ్మెల్యే కిలారి చెప్పాలన్నారు. కౌలు రైతులకు 2025వరకు హక్కులున్నప్పటికీ వారిని బెదిరించి హక్కులు వదులుకొనేలా ఎందుకు చేయాల్సి వచ్చిందన్నారు. ఎమ్మెల్యే కిలారి తన ప్రమాణంలో 9.4ఎకరాలకు సంబంధించి లాంగ్ లీజు ఆర్డర్ లేదరి చెప్పలేదన్నారు. నాలుగు గంటలకు తెరవాల్సిన దేవాలయాన్ని ఎమ్మెల్యే రోశయ్య కోసం మూడు గంటలకే తెరవడంలోని ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. దీన్ని బట్టి ఎమ్మెల్యే తన అధికారం తలకెక్కితే ఎలా ప్రవర్తిస్తారనే విషయాన్ని బహిర్గతం చేస్తుందన్నారు. తాను మీడియా ముఖంగా చెప్పిన ప్రతి మాటకు కట్టుబడి ఉన్నానని నరేంద్ర చెప్పారు. కార్యనిర్వహణాధికారి వ్రాసిన ఒకే ఆర్డర్‌పై రెండు ఆర్డర్లు ఎలా వచ్చాయని నరేంద్ర నిలదీశారు. ఈ రెండు ఆర్డర్లలో ఒకటి ఎమ్మెల్యే కిలారి రోశయ్యకోసమని, మరొకటి ప్రజల కోసమని, అయితే ప్రజల ఆర్డర్ తిరస్కరించబడిందన్నారు. ఎమ్మెల్యే కోసం తెచ్చిన ఆర్డర్‌ను ఆమోదించారన్నారు. దేవుడు ఎదురుగా అసత్యాలు చెప్పే ధైర్యం ఒక్క కిలారి వెంకట రోశయ్యకు మాత్రమే ఉందన్నారు. పేద రైతులను మోసం చేసి ఆటోనగర్ పేరుతో భూములను కొట్టేసే ప్రతిపాదనకు నూటికి నూరుశాతం తెరదీశారన్నారు. ఈ విషయంలో ఐఎస్ అధికారులు హరిజవహర్‌లాల్ తదితరులపై న్యాయం పోరాటం చేస్తామన్నారు. దేవాలయ భూములను కాపాడాల్సిన అధికారులే ఇలాంటి అక్రమాలకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. దేవాలయ భూములను పరిరక్షించే విషయంలో టిడిపి తరపున పోరాటం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఆకుల సాంబశివరావు, యరసాని శ్రీరామమూర్తి, తోట ప్రసాద్, బండ్లమూడి బాబూరావు, మాదల వెంకటేశ్వరరావు, మొవ్వా వెంకటకృష్ణ, బొప్పన సుబ్బారావు, షేక్ బాజిసాహెబ్, పఠాన్ పిరోజ్‌ఖాన్, ఎద్దు సోంబాబు, చలంశెట్టి సీతారామయ్య, ఆరె వరప్రసాద్, పిన్నమనేని కోటేశ్వరరావు, బొద్రు రామారావు, లక్ష్మీనారాయణచౌదరి తదితరులున్నారు.

## వాడవాడలా వైఎస్సార్ జయంతి వేడుకలు

**పొన్నూరు,జూలై 8,ప్రభాతవార్త:** మండల, పట్టణ పరిధిలోని పలు గ్రామాల్లో, వార్డుల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మూర్తి మహల్ వద్ద ఉన్న వైఎసా ్సర్ విగ్రహానికి వైకాపా నాయకుడు గేరా సుబ్బయ్య నేతృత్వంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ములుకుదురు గ్రామంలో సర్పంచి నేతృత్వంలో జరిగిన వేడుకల్లో కందుల వెంకట సుబ్బారావు, కందుల వెంకటేశ్వర్లు, ములుకుదుటి రఘురాం విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు. కట్టెంపూడి గ్రామంలో జరిగిన వేడుకల్లో ఆ గ్రామనాయకులు పాల్గొన్నారు. దండమూడి గ్రామంలో సర్పంచి భవనం వంశీరెడ్డి నేతృత్వంలో వేడుకలను నిర్వహించారు. వెల్లలూరులో సర్పంచి ఇక్కుర్తి మల్లిఖార్జునరావు నేతృత్వంలో జరిగిన వేడుకల్లో వైస్ ఎంపిపి అంబటి రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దానాల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**పొన్నూరు,జూలై 8,ప్రభాతవార్త:** ప్రజలకిచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమ య్యాయని ప్రజానాట్యమండలి జిల్లా ప్రధానకార్యదర్శి ఆరేటి రామారావు అన్నారు. స్థానిక ఐలాండ్ సెంటర్‌లో ప్రభుత్వాలకు నిరసనగా ధర్నా చేశారు. ఎన్నికలప్పుడు అధికారంలోకి వస్తే నిత్యావసరాల ధరలు తగ్గిస్తామని, అతి తక్కువ ధరకు వంట గ్యాస్ అందజేస్తామని చెప్పి ఆ తరా ్వత వాటిని మరిచారన్నారు. ఈ





ప్రభుత్వాల పాలనలో సామాన్య, మధ్యతరగతి మానవులు జీవించలేకపోతున్నారన్నారు. అన్ని రకాల పన్నులతో సామాన్యుల నడ్డి విరుస్తున్నారన్నారు. టమోటా రూ.120, పచ్చిమిర్చి రూ.125, గ్యాస్ ధర రూ.12వందలు, పెట్రోలు డీజిల్ ధరలు రూ.120 నియంత్రించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. రానున్న ఎన్నికల్లో ఈ రెండు ప్రభుత్వాలకు ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ శ్రీనివాస్, రాంబాబు, యేసు, నాగయ్య, జంపని గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం మరొకరికి ప్రాణదానం

**పొన్నూరు,జూలై 8,ప్రభాతవార్త:** రక్తదానం మరొకరికి ప్రాణదానంతో సమానమని ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. వైకాపా కేంద్ర కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో వైకాపా ఓసీ యూత్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గోవిందరెడ్డి పాల్గొని స్వయంగా రక్తదానాన్ని చేశారు. ఈ సందర్భంగా గోవిందరెడ్డి మాట్లాడుతూ యువత చైతన్యవంతం అయి రక్తదాన్ని చేసి ఆపదలో ఉన్నవారిని ఆదుకొనేందుకు ముందుకు రావాలని కోరారు. రక్తదానం చేయడం ద్వారా యువకులు సంపూర్ణమైన ఆరోగ్యాన్ని పొందవచ్చన్నారు. యువతకు స్ఫూర్తినిచ్చేందుకే తాను స్వచ్ఛందంగా రక్తదాన శిబిరంలో పాల్గొన్నట్లు చెప్పారు.

# డాక్టర్ స్వాతి ఆధ్వర్యంలో పేదలకు సేవా కార్యక్రమం

**రొంపిచర్ల, జూలై 8 ప్రభాతవార్త :** దివంగత సిఎం వై.ఎస్.రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా సేవా అవార్డు గ్రహీత డాక్టర్ స్వాతి సేవా కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. మెార్ సెంటర్‌లో పేదలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. అదే విధంగా చిన్నారులకు, పెద్దలకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు కేర్ కోటిరెడ్డి, అధ్యాపకులు వై.రాజారెడ్డి పాల్గొన్నారు. డాక్టర్ స్వాతి మాట్లాడుతూ ప్రజా నాయకుడు వై.ఎస్.రాజశేఖరరెడ్డి జయంతి రోజున ఈ కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.



పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# ఘనంగా డాక్టర్ వైఎస్సార్ జయంతి వేడుకలు

**చిలకలూరిపేట, జులై8, ప్రభాతవార్త:** మాజీముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకొని శనివారం వైసిపి కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పాల్గొనా న్నరు. తొలుతగా మంత్రి విడదల రజిని డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహనికి పూలమాలవేసిన నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ నాయకులు ఏర్పాటుచేసిన భారీకేక్‌ను కట్‌చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం 200మంది ఆటో కార్మికులకు యూనిఫాంలను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మార్కెట్‌యార్డ్ చైర్మన్ తోట రాజేంద్ర ప్రసాద్, పార్టీ నాయకులు విడదల గోపి, పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, నాదెండ్ల మండల జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్‌రావు, వైసిపి కౌన్సిలర్లు, మూడు మండలాల పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాలలో ఉన్న పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ జయంతి వేడుకలను గుంటూరు బృందావన్ గార్డ్ న్స్‌లోని వైసిపి రీజినల్ పార్టీ కార్యాలయంలో జిల్లా కో ఆర్డినేటర్, శాసనమండలి సభ్యుడు మర్రి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ చిత్రపటానికి మర్రి రాజశేఖర్, వైసిపి నాయకులు డొక్కా మాణిక్యవరప్రసాద్, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, మోదుగుల వేణుగోపాలరెడ్డి, తాడిశెట్టి మురళి, నూరి పాతిమా తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చిలకలూరిపేట పట్టణంలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో పార్టీ ఇన్‌ఛార్జి యం రాధాకృష్ణ డాక్ టర్ వైఎస్ఆర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకటేశ్వరరెడి డ, హరిబాబు, అంజిరెడ్డి, సాంబశివారెడ్డి, అల్లం



సుబ్బారావు, నాగాంజనేయులు, భవాని వెంకటేష్, ఈశ్వర్, స్వప్నకుమార్, షేక్ నసిరుద్దిన్, రాజు, సుబ్బారావు, ఆంజనేయులు, ఉమర్‌అలి, షేక్ భాష, షేక్ ఖాజాబుడే, వెంకటరత్నం కోటయ్య తదితరులు నివాళులు అర్పించారు. నాదెండ్ల మండలం సాతులూరు గ్రామంలో డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహనికి మండల వైసిపి మహిళా అధ్యక్షురాలు పోపూరి వింద్యారాణి, పార్టీనాయకులు ఆంజనేయులు, శ్రీనివాసరావు, సీతయ్య,శేఖర్, సోమయ్య,జాన్‌పీరా తదితరులు నివాళులు అర్పించారు. అదేవిధంగా నాదెండ్ల గ్రామంలో వైఎస్ఆర్ విగ్రహనికి జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్‌రావు, సింగారెడ్డి, లక్ష్మి, మద్దూరి కోటిరెడ్డి, ఎంపిపి తలతోటి రాణి పూలమాలలు వేసి నివాళులు అరి ్పంచారు. గణపవరం గ్రామంలో డాక్టర్ వైఎస్ఆర్





విగ్రహనికి మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, పార్టీనాయకులు వెల్లంపల్లి సుందరరావు, కాట్రు రమేష్, వెంకటరెడ్డి, రవికుమార్, స్దానిక వైసిపి నాయకులు పాలొ ్గని నివాళులు అర్పించారు. పట్టణంలో వైఎస్ఆర్ విగ్రహనికి యార్డ్ చైర్మన్ రాజేంద్రప్రసాద్, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అద్యక్షుడు తలహాఖాన్, సొసైటి చైర్మన్ కొండవీటి ఆంజనేయులు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, విగ్రహం సమీపంలోనే అన ్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాళ్ల అంజిరెడ్డి, జక్కిరెడ్డి రవిం ద్రరెడ్డి, రావిక్రింది సాంబశివరావు, శ్రీనివాసరెడ్డి, షేక్‌వలి, లక్ష్మారెడ్డి, మున్నంగి శేషిరెడ్డి, పేరెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, కోటిరెడ్డి, అంజలి, సత్యనారాయణ, వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొ ్గనా న్నరు. అదేవిధంగా 10వ వార్డులో వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి వార్డులో ఉన్న వైఎస్ఆర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీచేశారు. పట్టణంలోన రాజశేఖరరెడ్డి విగ్రహనికి, సోమేపల్లి సాంబయ్య విగ్రహనికి పఠాన్ చినసత్తార్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పఠాన్ యూసఫ్ పూలమాలలు వేసి నివాళులు అరి ్పంచారు. ఆయనతోపాటు ఆరాధ్యుల రామకృష్ణ, పఠాన్ నజీర్‌ఖాన్, రవి, సురేష్, బాలరాజు, కరిముల్లా, దిలీప్, సుబ్రహ్మణ్యం, బోస్, సురేష్, జానీ తదితరులు



పాల్గొన్నారు.

**యడ్లపాడులో.....** బగుడు బలహీన వర్గాలు అర్థికంగా



రాజకీయంగా అభివృద్ధి చెందుతున్నారంటే దానికి ప్రధాన కారణం దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైసిపి నాయకులు కొనియాడారు. యడ్లపాడు గ్రామంలో శనివారం వైఎస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతి సందర్భంగా వైఎస్ అర్‌సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చల్లా యఙ్ఞేశ్వరరెడ్డి అధ్వర ్యంలో సొలస రోడ్డులో ఉన్న వైఎస్ అర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వైఎస్అర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జ్ఞానేశ్వర ఫౌండేషన్ నిర్వాహకులు షేక్ జాన్‌సైదా, బివి రెడ్డి, రామకృష్ణారెడ్డి, కల్లూరి బుల్లయ్య, మద్దుల హరి, ఉప్పలపాటి వెంకటేశ్వర్లు, గొంటు శ్రీనివాసరెడ్డి, వెఎస్ కరిముల్లా, చిట్టిబాబు, పోతవరం సర్పంచ్ బాషా, 15వార్డు కౌన్సిలర్ జి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైఎస్సార్

**వినుకొండ, జులై8, ప్రభాతవార్త:** పేద, బడుగు, బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ పధకాలు అమలు చేసి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి అని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. శనివారం వైఎసా ్ఆర్ 74వ జయంతి సందర్భంగా వైకాపా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మక్కెనతో కలసి కేక్ కట్ చేశారు. పట్టణంలోని వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే శావల్యాపురం మండలం కారుమంచి గ్రామంలో వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించారు. అలాగే వినుకొండ పట్టణంలో పశువాహక నిర్ధారణ ప్రయోగశాల ప్రారంభించారు.









**యోగి వేమారెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో......** వైఎస్సా ్ర్ జయంతి వేడుకలు నియోజకవర్గ యోగివేమారెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్ చిత్రపటాలకు, పట్టణంలోని ప్రధాన కూడళ్ళ వద్ద ఉన్న వైఎస్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పల్నాడు రోడ్డు నందు కూడళ్ళ వద్ద పులిహోర పంపిణీ చేశారు. సేవా సమితి అధ్యక్షులు ఆరే శివారెడ్డి, కార్యదర్శి పెద్దిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు మూలే వెంకటేశ్వరరెడ్డి తదితర నాయకులు మాట్లాడుతూ పేద ప్రజల ఆరాధ్యదైవం మహానేత దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి రాష్ట్రానికి, పేద ప్రజలకు అందించిన సేవలు మరువలేనివని వైఎస్సా ్ర సేవలను కొనియాడారు.

# తెలుగుజాతి ఉన్నంతకాలం వై.ఎస్.జీవించే ఉంటారు

## : ఎమ్మెల్యే గోపిరెడ్డి

**నరసరావుపేట, జూలై 8 ప్రభాతవార్త :** తెలుగుజాతి ఉన్నంతకాలం దివంగత నేత వై.ఎస్.రాజశేఖరరెడ్డి జీవించే ఉంటారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ఆధ్వర్యంలో 74వ జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. స్దానిక 60 అడుగుల రోడ్డులోని పార్టీ కార్యాలయంలోనూ, రిక్షా సెంటర్ లోనూ, కేర్ పబ్లిక్ స్కూల్ వద్ద, 60 అడుగులరోడ్డు బ్రహ్మనాయుడు ఇంటి వద్ద, షాలేంనగర్‌లోనూ, బిసి కాలనీ, బైపాస్ రోడ్డు వై.ఎస ్. విగ్రహాలకు పూలమాలలు వేసి వారు నివాళులర్పించారు. కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ పేదవాడు గొప్పగా ఎదగాలని వై.ఎస్.తపన పడేవారని తెలిపారు. రైతు రాజు కావాలని ఆయన ఎన్నో పథకాలు అందించారని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని తెలిపారు. అన్ని సామాజిక వర్గాలకు సమ న్యాయం చేసిన గొప్ప నేత ఆయన అని అన్నారు. రాజకీయాలలో వై.ఎస్.వంటి నాయకుడిని భవిష్యత్తులో చూడలేమన్నారు. ప్రజలకు మంచి చేసేందుకు ఆయన మార్గంలో సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వెళ్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూడా చైర్మన్ మిట్టపల్లి రమేష్, పార్టీ నాయకులు ఏలూరి సుబ్బారెడ్డి, మద్దిరెడ్డి నరసింహారెడ్డి, మాగులూరి రమణారెడ్డి, అచ్చి శివకోటి, ఆయా కార్పోరేషన్ల చైర్మన్‌లు, డైరెక్టర్లు, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్

**నరసరావుపేట టౌన్, జూలై 8 ప్రభాతవార్త :** ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ సి.ఐ. ఎం.రాంబాబు శనివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ సెంటర్, చిత్రాలయ సెంటర్‌లలో గల ఆటో పాయింట్ వారితో మాట్లాడారు. రోడ్డుపై అడ్డదిడ్డంగా ఆటోలను పార్కింగ్ చేయరాదని, అలాగే ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదన్నారు. డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు కలిగి ఉండాలన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమన్నారు. ట్రాఫిక్ రూల్స్‌ను తప్పక పాటించాలన్నారు. ఎవరైనా ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే అట్టివారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే టూ వీలర్స్ పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేశామని, ఆ ప్రదేశాలలోనే టూ వీలర్స్‌ను నిలుపుదల చేయాలన్నారు. నిబంధలను అతిక్రమిస్తే అట్టి వాహనాలకు అపరాధ రుసుం విధిస్తామని ట్రాఫిక్ సి.ఐ. రాంబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ. వేణు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లాల మూడు రోజుల టెస్ట్ క్రికెట్ పోటీలు

**నరసరావుపేట, జూలై 8 ప్రభాతవార్త :** స్థానిక ఏసిఏ ఎస్‌కెఆర్‌బిఆర్ క్రికెట్ గ్రౌండ్ నందు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం 19 సంవత్సరాలలోపు బాలుర ఆంధ్రా సెంట్రల్ జోన్ పోటీలు జరిగాయి. మూడు రోజుల టెస్ట్ క్రికెట్ పోటీలలో భాగంగా పశ్చిమ గోదావరి, ప్రకాశం జిల్లా జట్ల మధ్య మ్యాచ్ నిర్వహించారు. ఆట ముగిసే సమయానికి తొమ్మిది వికెట్ల నష్టానికి ప్రకాశం జిల్లా జట్టు 437 పరుగులు చేసింది. అభినవ్ 132 పరుగులు, అఖిల్ 105 పరుగులు, బాలాజీ 58 పరుగులు చేశారు. పోటీలను గ్రౌండ్ అడ్మినిస్ట్రేటర్ ఎన్.సీతాపతిరావు, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు కె.వి.పురుషోత్తమరావులు పర్యవేక్షించారు.

# ఇంటింటికి తెదేపా

**నరసరావుపేట, జూలై 8 ప్రభాతవార్త :** ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని మండలంలోని చింతలపాలెం గ్రామంలో నిర్వహిస్తున్నట్లు శనివారం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలిపారు. ఇంటింటికి వెళ్ళి ఈ సందర్భంగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి సమ స్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. తమకు స్వాగతం తెలిపిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. పేదలకు ఆర్థిక చేయూతను ఇవ్వడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమన్నారు. సంపద సృష్టించగల నాయకుడు చంద్రబాబు అని తెలిపారు. ఆంధ్రుల భవిష్యత్తుకు తెలుగుదేశం పార్టీ హామీ ఇస్తుందన్నారు. అధికారంలోకి రాగానే పేదలకు అన్ని సంక్షేమ పథకాలను అందిస్తామని, మహిళలు, యువతకు అవకాశాలు అందిస్తామని తెలిపారు. అధికారపార్టీ తీరును డాక్టర్ అరవింద్‌బాబు విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, కడియాల రమేష్, కడియం కోటి సుబ్బారావు, తాండవ కృష్ణ, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



# సృజనాత్మకత ఆవిష్కరణకు ఆహ్వానం

**నకరికల్లు, జూలై 8 ప్రభాతవార్త :** ఇన్‌స్పైర్ మానక్ 2023-2024 విద్యా సంవత్సరం నూతన ఆవిష్కరణ, ఆలోచనలకు ఆహ్వానం పలుకుతున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి కె.శామ్యూల్ శనివారం తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఆదేశాల మేరకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఈ కార్యక్రమం ఆగస్టు 31వతేదీ వరకు జరుగుతుందన్నారు. పాఠశాల స్థాయిలో బెస్ట్ ఐడియాస్‌ను ఎంపిక చేసి జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రదర్శనకు పంపాలన్నారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థికి రూ.10 వేలు అందజేయడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖాధికారి కె.శామ్యూల్ తెలిపారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని వృద్ధుడు మృతి

**యడ్లపాడు, జూలై 8, ప్రభాతవార్త :** మండల పరిధిలోని జాతీయ రహదారి తిమ్మాపురం గ్రామం వద్ద వాహనం ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి ఎస్ఐ పి రాంబాబు వివరిస్తూ శనివారం జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీకొని వివరాలు తెలియని సుమారు 70సంవత్సరాల వయస్సు కలిగిన వృద్ధుడు గాయపడటం జరిగిందని, వెంటనే మెరుగైన వైద్యం నిమిత్తం గుంటూరు జీజీహెచ్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందటం జరిగిందన్నారు. వృద్ధుడికి సంబంధించిన వివరాలు ఎవరికైనా తెల్సి ఉంటే స్దానిక పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

# యడ్లపాడు టిడిపి నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా సాయిబాబు, చంటిలు ఎన్నిక

**చిలకలూరిపేట, జులై8, ప్రభాతవార్త:** నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో శుక్రవారం రాత్రి అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో యడ్లపాడు మండల టిడిపి అధ్యక్షుడిగా ఉన్న ముద్దన నాగేశ్వరరావు పార్ి ట ఆదేశాలకు భిన్నంగా వ్యవహరించినందున అతనిని పార్టీనుంచి సమావేశంలో తొలగించారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా కామినేని సాయిబాబా, కాకుమాను చంటీలను ఏకగ్రీవ ంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారిని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అబినందించారు. సమావేశంలో పాల్గొన ్న టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, ఇనగంటి జగదీష్‌బాబు, మద్దూరి వీరారెడ్డి, మద్దూరి శ్రీనివాసరెడ్డి, మద్దినేని సుబ్బారావు, కందిమళ్ల రఘురామారావు, మద్దినేని రామకృష్ణ, పోపూరి వెంకయ్య, పోపూరి రామారావు, రవీంద్ర, లోకబ్రహ్మయ్య, నెల్లూరి సదాశివరావు, బండారుపల్లి సత్యనారాయణ. జవ్వాజి మదన్‌మోహన్‌లు అభినందించారు.



# జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో పలువురికి ఆర్థిక సహాయం

**చిలకలూరిపేట, జులై 8, ప్రభాతవార్త:** జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో నాలుగు కుటుంబాలకు చైర్మన్ షేక్ జాన్‌సైదా ఒక్కొక్క కుటుంబానికి రూ10వేల వంతున 4 కుటుంబాలకు రూ40వేలు అందచేశారు. 21వ వార్డులో కాలు ఆపరేషన్ చేయించుకున్న మైలవరపు శ్రీనివాసరావుకు, 7వ వార్డులో గుండెజబ్బుతో బాధపడుతున్న బెజ్జం సుందర్‌కు, ఇటీవల మరణించిన గోగుల పవన్ కుటుంబానికి, అనారోగ్యంతో బాధపడుతున్న తిరువీధులు కృష్ణకు ఈ ఆర్థిక సహాయాన్న శనివారం జాన్‌సైదా అందచేశారు. ఈ కార్యక్రమాలలో 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, గొంటు శ్రీనివాసరెడ్డి, ఎంవి రత్నారెడ్డి, షేక్ కరిముల్లా, ఎం శేషిరెడ్డి, మోజెస్, కరీం, ఇమ్రాన్, ఆషిక్ తదితరులు పాల్గొన్నారు.



# అన్న క్యాంటిన్ల ద్వారా 715 మందికి ఉచిత భోజనం

**చిలకలూరిపేట, జులై8, ప్రభాతవార్త:** నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో భాష్యం ప్రవీణ్ ఆరి ్ధక సహకారంతో పట్టణంలోని కళామందిర్ సెంటర్, రైతుబజార్ ఎదురుగా ఉన్న రెండు అన్నక్యాంటిన్లలో శనివారం 715మందికి ఉచితంగా భోజనవసతి కల్పించారు. ఈ కార్యక్రమాలలో కాటా శ్రీధర్, షేక్ ఖాజావలి, పుల్లగూరు సునీల్, ఎం గోపి, కె వసంత్, చుండి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# 2 అన్నక్యాంటిన్ల ద్వారా 850మంది కార్మికులకు అన్నదానం

**చిలకలూరిపేట, జులై8, ప్రభాతవార్త:** ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో 38వరోజు 2 అన్నక్యాంటిన్ల ద్వారా శనివారం 850మంది కార్మికులు, పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎం పూర్ణసింగ్, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, కొమ్మినేని హరిబాబు, కొమ్ముూరి శ్రీనివాసరావు, జవ్వాజి బుచ్చిబాబు తదితరులు స్వచ్ఛందంగా తమ సేవలు అందించారు.



# ఎంపిఎం ఫార్మసీ కళాశాలలో డాక్టర్ సదాశివరావు శతజయంతి

**నరసరావుపేట, జూలై 8 ప్రభాతవార్త :** ఎంపిఎం ఫార్మసీ కళాశాలలో శనివారం బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ కాసరనేని సదాశివరావు శతజయంతి ఉత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు, పాతూరి కోటేశ్వరరావు, కిలారి రాజన్‌బాబు, డాక్టర్ ఓగూరి కోటయ్య, కాసరనేని రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సదాశివరావు గుంటూరులో సర్జన్‌గా, రాజకీయ వేత్తగా, పరోకకారిగా, విద్యావేత్తగా ప్రజలకు సేవలందించారని తెలిపారు. వ్యవసాయ కుటుంబం నుండి వచ్చి వైద్యులైన జయప్రదాంబను వివాహం చేసుకున్నారని తెలిపారు. పీపుల్స్ నర్సింగ్ హోమ్‌ను ప్రారంభించి రోగులకు మంచి సేవలు అందించారని తెలిపారు. అదే విధంగా డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసి విద్యా సేవలను అందించారన్నారు. ఆయన మార్గంలో అందరూ నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మోపర్తి వెంకటేశ్వరరావు, డాక్టర్ హరిబాబు, డాక్టర్ మధుసూదన్, డాక్టర్ కొండపల్లి వెంకటేశ్వర్లు, డాక్టర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.




# అద్భుతమైన భరతనాట్యం తెలుగువారి సొంతం

**నరసరావుపేట, జూలై 8 ప్రభాతవార్త :** పట్టణంలోని టౌన్‌హాల్లో కల్పతరు అకాడమీ ఆఫ్ ఇండియా క్లాసికల్ డ్యాన్స్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా భరతనాట్యాన్ని సోము లోహిత్య అద్భుతంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి లోహిత్యను సత్కరించి సన్మానం చేశారు. అదే విధంగా వారి తల్లిదండ్రులు సాంబశివరావు, ప్రసన్నలు లోహిత్యను ప్రోత్సహించి భరతనాట్యంలో ప్రావీణ్యత సాధించేందుకు కృషి చేశారని అభినందించారు. విదేశాల్లో ఉన్నప్పటికీ తెలుగు సాంప్రదాయాలు, కట్టుబాట్లను నేర్చుకొని భరతనాట్యం వంటి కలను అద్భుతంగా చేయడం గొప్ప విషయమన్నారు. సెల్‌ఫోన్లు, టీవీలు వంటి వాటికి బానిసలుగా పిల్లలను చేయవద్దని, ఇటువంటి గొప్ప విద్యలను పిల్లలకు నేర్పించాలని వారిని మంచి స్థానాలలో నిలిపే బాధ్యత తల్లిదండ్రులదేనని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.



# రాజకీయాల కోసం తమ స్థలాన్ని వివాదం చేయడం తగదు

**నరసరావుపేట, జూలై 8 ప్రభాతవార్త :** రాజకీయాల కోసం తమ స్థలాన్ని వివాదం చేయడం తెలుగుదేశం పార్టీ నాయకులకు తగదని పట్టణానికి చెందిన కనమర్లపూడి వెంకటేష్ గుప్తా తెలిపారు.



శనివారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ ఆర్యవైశ్యులం కావడంతో తమపై ఇటువంటి ఇబ్బంది పెట్టే పనులను టిడిపి వారు చేయవద్దన్నారు. 1982 నుండి లింక్ డాక్యుమెంట్లు ఉన్నటువంటి కేసానుపల్లి పంచాయితీ పరిధిలోని పొలాన్ని తన తండ్రి సత్యనారాయణ స్వామి భాగస్వాములతో కలిసి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. వారి నుండి తాను 2002 డిసెంబర్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు తెలియజేశారు. పూర్తిగా ప్రైవేట్ భూమిగా ఉన్నటువంటి సదరు పొలం 2007లో పొరపాటున చుక్కల భూమిగా మారిందన్నారు. ప్రభుత్వ జీవోను తీసుకొని తిరిగి ఆన్‌లైన్‌లో క్లియర్ చేయించుకున్నట్లు తెలిపారు. తనకు, అధికారపార్టీ వారికి ఎటువంటి సంబంధాలు లేవన్నారు. అదే విధంగా తాను ఎప్పుడూ కనీసం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని కలవలేదన్నారు. ప్రభుత్వ భూమి అని, ఆర్మీకి చెందిన జవాన్ భూమి అంటూ ప్రచారం చేయడం తగదని ఈ సందర్భంగా వెంకటేష్ గుప్తా తెలిపారు.

# 'రంగబలి' నాకు మరో బ్లాక్‌బస్టర్: నాగశౌర్య

యంగ్ అండ్ డైనమిక్ హీరోనాగశౌర్య కొత్త దర్శకుడు పవన్ బాసంశెట్టి దర్శకత్వం వహించిన కంప్లీట్ ఎంటర్‌టైనర్ రంగబలి.. తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు.. ఎస్ఎల్‌వి సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మించిన ఈచిత్రంలో యుక్తి తరేజ హీరోయిన్‌ఆ నటించింది.. తాజాగా విడుదలైన ఈచిత్రం అన్నివర్గాల ప్రేక్షకులను అలరించి భలే ఎంటర్‌టైనర్‌గా నిలిచి బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకుంది.. ఈ నేపథ్యంలో యూనిట్ సక్సెస్‌మీట్ నిర్వహించింది.



హీరో నాగశౌర్య మాట్లాడుతూ రంగబలి చూసి ఆదరిస్తున్న ప్రేక్షకులకు థాంక్స్ అన్నారు. పవన్ చాలా మంచి సినిమా తీశారన్నారు.. చాలా మంచి కథ చెప్పారని అన్నారు. ప్రేక్షకులు చాలా ఎంజాయ్ చేస్తున్నారని అన్నారు. ఛలో తర్వాత నాకు రంగబలి మరో బ్లాక్‌బస్టర్ అన్నారు. ఈ ప్రయాణంలో సపోర్ట్‌చేసిన నిర్మాత సుధాకర్ గారికి టీంకు కృతజ్ఞతలు అన్నారు. యుక్తి చక్కగా నటించిందని అన్నారు. చాలామందికి నచ్చిందన్నారు. సత్య జాకెట్ ఇద్దరూ చక్కగా ఎంటర్‌టైన్ చేశారని అన్నారు. దర్శకుడు పవన్ బాసంశెట్టి మాట్లాడుతూ, రంగబలి చిత్రాన్ని ప్రేక్షకులు అన్ని చోట్ల ఎంజాయ్ చేస్తున్నారని అన్నారు.. సినిమా చూస్తున్నంతసేపు పడిపడి నవ్వుతున్నారని అన్నారు. శౌర్య అన్న సత్యరాజ్‌కుమార్‌పాత్రలు ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించాయని తెలిపారు.

# ప్రేక్షకులకు ధన్యవాదాలు

## దర్శకుడు అజయ్ సామ్రాట్

జగపతిబాబు ముఖ్యపాత్రలో నటించిన రుద్రంగి మూవీ ఇటీవల ప్రేక్షకులముందుకు వచ్చింది.. రసమయి బాలకిషన్ నిర్మాతగా, అజయ్ సామ్రాట్ దర్శకత్వం లో వచ్చిన ఈ మూవీలో మమతా మోహన్‌దాస్, విమల రామన్, గానవి లక్ష్మణ్ ఇతర పాత్రల్లో నటించారు. ఈసినిమా సక్సెస్‌మీట్‌ను శనివారం ఘనంగా నిర్వహించారు.. దర్శకుడు అజయ్ సామ్రాట్ మాట్లాడుతూ, అన్నిచోట్ల ఈచిత్రానికి మంచి స్పందన వస్తోందన్నారు. ఏడాదిన్నరపాటు మేం కష్టడ్డామని, ఇపుడు



సినిమాకు చాలా మంచి ఆదరణ వస్తుండటం మాకెంతో ఆనందాన్ని కల్గిస్తోందన్నారు.. నటుడు ఆశిష్ గాంధీ మాట్లాడుతూ, సినిమాను ఇంత బాగా ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. సినిమాలోచాలా హ్యాపీగా ఉన్నామన్నారు.. ఇందులో అజయ్‌గారు నాకు మల్లి అనే పాత్రను ఇచ్చారని, నా క్యారెక్టర్‌ను అందరూ అప్రీషియేట్ చేస్తున్నారని అన్నారు.. సంతోష్‌గారి విజువల్స్‌కు మంచి పేరొచ్చిందన్నారు. ఇది థియేటర్‌లో చూసేసినిమా అని, ప్రేక్షకులు మాకు ఇంకా సపోర్ట్ అందిస్తారని భావిస్తున్నామని అన్నారు. కార్యక్రంలోడిఓపి సంతోష్, నటుడు సదన్న, నటి దివి, నటి నవీనరెడ్డి తదితరులు మాట్లాడారు.



## సోషల్ మీడియాలో రచ్చ!

కేతికశర్మ...'రొమాంటిక్', 'లక్ష్య' సినిమాలతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది.. అంతేకాదు మెగా హీరో వైష్ణవ్‌తేజ్ 'రంగ రంగ వైభవంగా' లో హీరోయిన్‌గా అవకాశం దక్కించుకున్న సంగతి తెలిసిందే.. తదుపరి పవన్‌కల్యాణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న 'బ్రో' సినిమాలో సాయిధరమ్‌తేజ్‌కు జోడీగా నటించే అవకాశం దక్కించుకుంది.. ఈ సినిమాతో ఆమె బిజీ అవ్వటం ఖాయం అంటు న్నారు. ఇదిలా ఉంటే సోషల్‌మీడియాలో ఈ భామ అందాల ఆరబోతతో రచ్చచేస్తోంది.దీనికి నెటిజన్లు భారీగా స్పందిస్తున్నారు ..





## న్యూ ఫొటోలుక్: సాక్షి మాలిక్

# 'నా..నీ ప్రేమ కథ ' టీజర్

ఆముద శ్రీనివాస్ హారీఓగా స్వీయ దర్శకత్వంలో రూపొందించిన చిత్రం నా ..నీ ప్రేమకథ.. కారుణ్య చౌదరి హీరోయిన్.. పోత్నాక్ శ్రవణ్‌కుమార్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై పోత్నాక్ శ్రవణ్‌కుమార్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈచిత్రం టీజర్‌ను తెలంగాణ ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి టి.హారీష్‌రావు లాంచ్ చేశారు. ఈసందర్భంగా మంత్రి హారీష్‌రావు మాట్లాడారు.





ఈచిత్రం టీజర్‌అద్భుతంగా ఉందన్నారు. హీరో, దర్శకుడు శ్రీనివాస్ చక్కని ప్రతిభ కనబరిచారని అన్నారు. టీజర్‌ను చూస్తుంటే సినిమా కచ్చితంగా పెద్ద విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంద న్నారు. సినిమా లో నటీనటులు మంచి ప్రతిభ కనబర్చారని అన్నారు. ఈ చిత్రానికి కిరణ్‌కుమార్ కెమెరా మెన్‌గా వ్యవహరి స్తున్నారు. ఎల్ఎల్‌పి రాజా సంగీతం అందిస్తున్నారు.

# 'యాత్ర 2' మోషన్ పోస్టర్ రిలీజ్

ప్రముఖ దర్శకుడు మహి.వి.రాఘవ్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం యాత్ర2.. 3 ఆటమ్ లీప్స్ , విసెల్యూలాయిడ్ బ్యానర్‌పై ఈసినిమాను శివ మేక నిర్మిస్తున్నారు. దివంగత వైఎస్‌రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా యాత్ర2 మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా దర్శకుడు మహి.వి.రాఘవ్ మీడియాతో మాట్లాడారు. కథను ఎంచుకునే టపుడు ఓ మేకర్‌గా కమర్షియల్ కోణంలోసినిమాకు పెట్టిన డబ్బులు వస్తాయా? లేదా? అని ఆలచిస్తామని, యాత్రంలో ఓ రాజకీయ నాయకుడి తన గురించి తాను తెలుసుకవోటం , ప్రజల కష్టాలను





తెలుసుకోవటం, ఆయన ఏంటన్నది ప్రజలు తెలుసుకోవటం జరుగుతుందన్నారు. యాత్ర2లో 2009 నుంచి 2019 వరకు జగన్‌మోహన్‌రెడ్డి గారి పీరియడ్‌ను చూపిస్తానని అన్నారు. ఆయన ఎదుగుదలను పొలిటికల్ డ్రామాగా చూపించటం జరుగుతుందన్నారు. యదార్ధ సంఘటనలే అయినా కూడ జనాలను ఆకట్టుకునేలా తెరకెక్కించటానికి ఫిక్షన్ యాడ్ చేయటం జరుగుతోం దన్నారు. తండ్రి ఇచ్చిన మాటను నిలబెట్టే కొడుకు అనే పాయింట్ చుట్టూ ఈసినిమా నడుస్తుందన్నారు.. రెండు గంటల్లో కథను చెప్పాలంటే కొన్నమార్పులు చేయటం జరుగుతుం దన్నారు. ఎన్నికల సమయంలోనే ఈచిత్రాన్ని రిలీజ్ చేయాలని అనుకుంటున్నామని తెలిపారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో రిలీజ్ చేయాలని భావిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో చిత్ర నిర్మాత శివ మేక తదితరులు మాట్లాడారు.

# రజనీకాంత్, తమన్నా 'జైలర్' సాంగ్

సూపర్‌స్టార్ రజనీకాంత్ హీరోగా సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ జైలర్.. కళానిధి మారన్ సమర్పణలో సన్ పిక్చర్స్ ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుతమైన స్పందన వస్తోంది.. తాజాగా ఈచిత్రం నుంచి నువ్వు కావాలయ్యా పాటను



విడుదల చేశారు. స్టార్ కంపోజర్ అనిరుధ్ ఈ పాటను క్యాచీ బీట్స్‌తో చార్ట్‌బస్టర్ నెంబర్‌గా స్వరపరిచారు.. అరుణ్‌రాజా కామరాజ్ రాసిన ఈ పాటను శిల్పారావు, అనిరుధ్ కలిసి ఎనర్జిటిక్‌గా పాడారు.. ఈ పాటలో సూపర్‌స్టార్ రజనీకాంత్ స్వాగ్, గ్రేస్ మెస్మరైజ్ చేయగా, తమన్నా డ్యాన్స్ మూమెంట్స్ ఆకట్టుకున్నాయి.. ప్రముఖ తారాగణం ఈచిత్రంలో కీలకపాత్రలు పోషిస్తున్నారు. మోహన్‌లాల్ శివరాజ్‌కుమార్, రమ్యకృష్ణన్, తమన్నాతోపాటు వసంత్‌రవి, నాగబాబు, యోగి బాబు, జాఫర్ సాధిక్ తదితరులు ఇతరపాత్రల్లో కన్పించనున్నారు. ఆగస్టు 10న ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

# తెలుగువారంతా గర్వపడే సినిమా 'భారతీయన్స్'

ప్రేమించుకుందాం రా.. ప్రేమంటే ఇదేరా.. కలిసుందాం రా.. వంటి సూపర్‌హిట్ చిత్రాలకు కథా రచయిగా, ప్రభాస్ పరిచయ చిత్రం 'ఈశ్వర్'కి స్టోరీ స్క్రీన్‌ప్లే రైటర్‌గా పనిచేసిన ప్రముఖ రచయిత దీనరాజ్ ఇపుడు 'భారతీయన్స్'మూవీతో దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు.. ఈచిత్రం ఈనెల 14న తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది. భారత్ అమెరికన్ క్రియేషన్స్ పతాకంపై ప్రముఖ ప్రవాస భారతీయుడు డాక్టర్ శంర్ నాయుడు అడుసుమిల్లి ఈచిత్రాన్ని అత్యంత భారీ ప్రతిష్టాత్మకంగా నిర్మించారు.. ఈసందర్భంగా దర్శకుడు దీనరాజ్ మాట్లాడారు.. చైనా బోర్డర్‌లో ఎన్నో వ్యయప్రయాసలకోర్చి షూటింగ్ చేసుకున్న తెలుగు చిత్రం 'భారతీయన్స్' అన్నారు. డ్రోన్స్‌తో షూట్ చేయటానికి, బాంబ్ పేలుళ్లు జరపటానికి అడవుల్లో షూటిర్‌కు ప్రభుత్వం నుంచి ప్రత్యేక అనుమతి తీసుకున్నామని తెలిపారు. వర్షాలు కురిసి , కొండచరియలు విరిగిపడి ఎపుడు షూటింగ్ ఆగిపోతుందో తెలియని పరిస్థితుల్లో షూట్ చేశామ



న్నారు. క్లైమాక్స్ కోసం కొండల మధ్యల ఉన్న ఒక లోయను ఎన్నుకున్నామని, ప్రతిరోజు ఉదయం బయల్దేరి మూడు గంటలపాటు కొండల మధ్య ప్రయాణం చేసిన ఆ లోయను చేరుకునేవాళ్ల మన్నారు. ఎన్నికష్టాలు పడితే ఏంటని, తెలుగువాళ్లు గర్వపడేలా సినిమా తీశామన్నారు. ఈనెల 14న విడుదల కాబోతున్న మాసినిమాను చూశాక అందరూ మమ్మల్ని కచ్చితంగా అభినందిస్తారనే నమ్మకం ఉందన్నారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కశ్మీర్ ఫైల్స్ మూవీ దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి వంటి ప్రముఖులు మా చిత్రంపై ప్రశంసలు కురిపించటం మేం పడ్డ కష్టం అంతా మర్చిపోయేలా చేశాయన్నారు. అలాగే ప్రీమియర్‌షోకు అనూహ్య స్పందన వచ్చిందన్నారు. మాజీసైనికులు భారతీయన్స్‌ను చూసి ఎంతో భావోద్వేగాలకు లోనై మమ్మల్ని అభినందించటం మేం ఎప్పటికీ మర్చిపోలేమన్నారు.

# విశ్వక్‌సేన్ 'వియస్ 11'





మాస్‌కా దాస్ విశ్వక్‌సేన్ తాజాగా కృష్ణచైతన్య దర్శకత్వంలో యాక్షన్‌డ్రామాతో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ సతీమణి సౌజన్య ఈ సినిమాను నాగవంశీతో కలిసి నిర్మిస్తున్నారు.. తాజాగా ఈచిత్రం రెండోషెడ్యూల్ ప్రారంభిస్తున్నట్టుగా యూనిట్ అధికారికంగా ప్రకటించింది. కీలక సన్నివేశాలు ఈ షెడ్యూల్‌లో చిత్రీకరించనున్నట్టుగా పేర్కొన్నారు. రెండో షెడ్యూల్ కూడ పూర్తయింది.. అంటూ హీరో విశ్వక్‌సేన్ సోషల్ మీడియా ద్వారా తెలిపారు. చిన్న వీడియోను షేర్‌చేసి రెండో షెడ్యూల్ ముగిసిందని తెలిపారు.. మార్యూమల ప్రాంతాల్లో ఈ షెడ్యూల్ చిత్రీకరణ జరిగిందని, అందమైన ప్రకృతి కలిగిన ప్రాంతాల్లో షూటింగ్ నిర్వహించామని తెలిపారు. రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో ఈచిత్రీకరణ జరిపినట్టు తెలిపారు. ఈసినిమాలో అంజలి , నేహాశెట్టి హీరోయిన్లుగా నటించారు. ప్రముఖ సంగీత దర్శకుడు యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు. భారీ అంచనాలున్న ఈచిత్రం మరో షెడ్యూల్ అతి త్వరోలనే ప్రారంభించబోతున్నట్టు యూనిట్ ద్వారా సమాచారం.. అతిత్వరలో ఈచిత్రం టైటిల్‌ను కూడ ప్రకటించనున్నారు.




# దండయాత్రకు 500 రోజులు

## ఉక్రెయిన్‌పై రష్యా మారణహోమం

## లక్షలకోట్ల డాలర్ల ఆస్తి నష్టం, లక్షల్లో నిరాశ్రయులు

**క్యీవ్,జులై 8:** ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర ప్రారంభించి 500 రోజులు పూర్తికావచ్చింది. గత ఏడాది ఫిబ్రవరి 24 వతేదీ ప్రత్యేక సైనిక చర్య పేరిట మాస్కో ఉక్రెయిన్‌పై దాడులుప్రారంభించింది. ఇప్పటికీ యుద్ధం జరుగుతూనే ఉంది. ముగింపుదిశగా ఎటువంటి సంకేతాలు లేవు. మరోవైపు రష్యా సేనలు భీకర దాడులతో ఉక్రెయిన్‌లో ఆస్తి, ప్రాణనష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి. మొదట్లో మాస్కో దూకుడుకనబరిచినా తర్వాత క్యీవ్‌సైతం పశ్చిమదేశాల ఆయుధ సాయంతో ఎదురుదాడులకు దిగుతోంది. ఈ క్రమంలోనే ఈ యుద్ధం కారణంగా ఉక్రెయిన్‌లో ఇప్పటివరకూ తొమ్మిదివేలమందికిపైగా అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లు ఐక్యరాజ్య సమితి తాజాగా నివేదిక ప్రకటించింది. మృతుల్లో 500 మంది చిన్నారులు కూడా ఉన్నారని, ఉక్రెయిన్‌లో సమితి మానవహక్కుల పర్యవేక్షణ మిషన్ తెలిపింది. వాస్తవానికి ఈసంఖ్య ఇంకా ఎక్కువే ఉంటుందని వెల్లడించింది. యుద్ధంలో పౌరమరణాలను తీవ్రంగా ఖండించింది. 2022తో పోలిస్తే ఈ ఏడాది మృతులసంఖ్య సగటు తక్కువగా ఉన్నప్పటికీ మే,జూన్‌నెలల్లో మళ్లీపెరిగాని సమితి వెల్లడించింది. ఈ యుద్ధంలో ఇరువైపులా వేలాదిమంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. మృతుల సంఖ్యపై అటు రష్యాగాని, ఇటు ఉక్రెయిన్‌కానీ నిర్దిష్టమైన ప్రకటన చేయలేదు. అయితే జులై ఏడునాటికి 2.32 లక్షలమంది రష్యన్‌సైనికులు చనిపోయినట్లు ఉక్రెయిన్ రక్షణశాఖ ప్రకటించింది. మరోవైపు 63 లక్షలమంది ఉక్రెనియన్లు శరణార్థులుగా మారినట్లు ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది. 60 లక్షలమంది నిరాశ్రయులయ్యారని వివరించింది. ప్రస్తుతం ఉక్రెయిన్‌భూభాగంలో దాదాపు 17శాతం వరకూ రష్యా ఆక్రమణలో ఉన్నట్లు అంచనావేసింది. అమెరికా నాయకత్వంలోని నాటోకూటమి తూర్పువైపుగా విస్తరణను వ్యతిరేకిస్తున్న రష్యా అధినేత పుతిన్ ఉక్రెయిన్‌ను అందులోచేర్చుకునే ప్రయత్నాన్ని నిలువరించే క్రమంలో ఆదేశంపై సైనికచర్య ప్రారంభించారు. పేరు రష్యా ఉక్రెయిన్ యుద్ధమే అయినా ప్రస్తుతం నాటో రష్యాలమధ్య ప్రఛన్న యుద్ధంలా తయారైంది. రష్యాపై ఎదురుదాడులకు వీలుగా పశ్చిమదేశాలు ఉక్రెయిన్‌కు భారీ ఎత్తున ఆయుధ సాయం అందిస్తున్నాయి. తాజాగా అమెరికా క్లస్టర్ బాంబులను అందచేస్తామని ప్రకటించింది.

# మా నిర్ణయం సరైనదే..సమర్థించుకున్న బైడెన్



**వాషింగ్టన్, జులై 8:** ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య మొదలుపెట్టి 500 రోజులవుతోంది. మొదట్లో తీవ్రంగా నష్టపోయిన ఉక్రెయిన్, పశ్చిమ దేశాల ఆయుధ సాయంతో క్రమంగా మాస్కోపై విరుచుకుపడుతోంది. ఈ క్రమంలోనే ఉక్రెయిన్‌కు మద్దతుగా అమెరికా కీలక ప్రకటన చేసింది. అత్యంత ప్రమాదకర 'క్లస్టర్ బాంబు'లను అందచేయాలని నిర్ణయించింది. భారీ పౌరనష్టం కలిగించే ఈ ఆయుధాల సరఫరాపై మానవ హక్కుల సంఘాల నుంచి ఆందోళన వ్యక్తమవుతున్నప్పటికీ, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తన నిర్ణయాన్ని సమర్థించుకున్నారు. ఉక్రెయిన్ వద్ద ఆయుధ నిల్వలు నిండుకుంటున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు బైడెన్ వెల్లడించారు. ఈ కఠిన నిర్ణయాన్ని తీసుకునేందుకు తనకు సమయం పట్టిందని పేర్కొంటూ, దీనిపై మిత్రదేశాలతోనూ సంప్రదింపులు జరిపినట్లు తెలిపారు. మరోవైపు అమెరికా జాతీయ భద్రత సలహాదారు జేక్ సలీవాన్ ఈ వ్యవహారంపై మాట్లాడుతూ, క్లస్టర్ బాంబుల తీవ్రత గురించి తమకు తెలుసని, అందుకే వీలైనంత కాలం ఈ నిర్ణయాన్ని వాయిదా వేశామన్నారు. అయితే ఉక్రెయిన్ వద్ద ఆయుధ సామగ్రి అయిపోతోందని, యుద్ధ సమయంలో ఆ దేశాన్ని ఆయుధాలు లేని నిస్సహాయ స్థితిలో వదిలేయలేమని చెప్పారు. అమెరికా నిర్ణయాన్ని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సమయోచిత చర్యగా పేర్కొనగా, రష్యా మాత్రం ఖండించింది. అమెరికా తీసుకున్న తప్పుడు నిర్ణయం కారణంగా, ఇప్పుడు అమాయక పౌరుల ప్రాణాలకు యేళ్ల తరబడి ముప్పు పొంది ఉంటుందని రష్యా విమర్శించింది. ఇదిలా ఉండగా, ఈ యుద్ధంలో రష్యా ఇప్పటికే క్లస్టర్ బాంబులను ఉపయోగిస్తోన్నట్లు ఆరోపణలు వచ్చిన విషయం విదితమే.

# వలసల ఎఫెక్ట్..కుప్పకూలిన డచ్ ప్రభుత్వం



**అమెస్టర్‌డామ్, జులై 8:** వలసల సమస్య నెదర్లాండ్స్ ప్రధాని పీఠానికి ఎసరుతెచ్చింది. దానిపై సంకీర్ణ కూటమిలో సరిదిద్దుకోలేని స్థాయిలో విభేదాలు రావడంతో మార్ రుట్టే ప్రధానిగా రాజీనామా చేశారు. ఆయన తన రాజీనామా లేఖను రాజు విల్లెమ్ అలెగ్జాండర్‌కు అందచేశారు. కూటమిలోని పార్టీలతో కలిసి ఒక ఒప్పందాన్ని రూపొందించడంలో విఫలమైనట్లు రుట్టే వెల్లడించారు. నెదర్లాండ్‌ను సుదీర్ఘంగా పాలించిన ఆయన, రాజకీయంగా అత్యంత అనుభవజ్ఞుడు. 2010లో రుట్టే తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. గతేడాది జనవరిలో ఆయన నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం అధికారం చేపట్టింది. అయితే వలసలను నియంత్రించే విధానంపై అంగీకారం కుదరకపోవడంతో 18 నెలల్లోనే సంకీర్ణ ప్రభుత్వం గద్దె దిగింది. దీంతో ఈ యేడాది చివర్లో ఎన్నికలు జరగనున్నాయి. విదేశీ శరణార్థులతో వలసల శిబిరాలు కిక్కిరిసిపోయాయి. ఆ సమస్యకు నిర్మాణాత్మక పరిష్కారం చూపుతానని మార్క్ రుట్టే హామీ ఇచ్చారు. ఈ క్రమంలో యుద్ధ ప్రాంతాల నుంచి వచ్చే శరణార్థుల బంధువుల సంఖ్యనెలకు 200కు పరిమితం చేస్తానంటూ ఆయన ప్రతిపాదించడంతో అధికార కూటమిలో సంక్షోభం తలెత్తింది. దీనిని కూటమిలోని పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఇది చివరకు ప్రధాని రాజీనామాకు దారితీసింది.


# కష్టకాలంలో భారత్ ఆపన్న హస్తం

## మరే ఇతర దేశం కూడా భారత్‌వలే ఆదుకోలేదు: శ్రీలంక స్పీకర్ అభయవర్ధనే



**కొలంబో,జులై 8:** తీవ్ర ఆర్థిక సంక్షోభంతో గత ఏడాది శ్రీలంక అతలాకుతలంఅయింది. నిత్యావసర వస్తువులతో పాటు గ్యాస్, డీజిల్, పెట్రోల్, ఔషధాల ధరలు విపరీతంగాపెరిగిపోయి ప్రజలచ జీవనం అత్యంత కష్టంగా మారింది. విసుగెత్తి పోయిన జనాలు పెద్దఎత్తున నిరసనలకు దిగారు. ఇటువంటి క్లిష్టపరిస్థితుల్లో శ్రీలంకకు భారత్ ఆపన్న హస్తం అందించింది. సుమారు 4 బిలియన్‌డాలర్లమేర ఆర్థిక తోడ్పాటుతోపాటు ఔషధసామగ్రి తదితరరూపాల్లో సాయం అందించింది. ఇదే విషయాన్ని శ్రీలంక పార్లమెంటు స్పీకర్ మహింద యాప అబేయవర్ధన తాజాగా గుర్తుచేసారు. కష్టకాలంలో భారత్ తమకు అండగా నిలిచిందని, లేనిపక్షంలో దేశంలో మరో రక్తపాతం జరిగి ఉండేదన్నారు. భారత్‌ను విశ్వసనీయ మిత్ర దేశంగా అభివర్ణించారు. భారతీయ ట్రావెల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలంబలోలో నిర్వహించిన కార్యక్రమంలో స్పీకర్ మాట్లాడుతూ ఆర్థిక కష్టాల్లో ఉన్నపుడు భారత్ దన్నుగా నిలిచింది. సంక్షోభం మధ్యలో ఆరునెలలపాటు మనుగడ సాగించడానికి ఇది తోడ్పడింది. ఇపుడు కూడా రుణాల పునర్వ్యవస్థీకరణకు 12 ఏళ్లపాటు పొడిగించేందుకు సిద్ధంగా ఉందని విన్నాను. ఇది ఊహించలేదు. భారత్‌చేసిన విధంగా శ్రీలంకకు మరే ఇతర దేశంకూడా సాయం చేయలేదు. ఈ రెండుదేశాలమధ్య నాగరికత, సంస్కృతులమధ్య అనేక సారూప్యతలు ఉన్నాయి. మేం ఇబ్బందుల్లో ఉన్న ప్రతిసారి ఆదుకుంది. ఈ విషయంలో భారత్‌కు ప్రధానిమోడీకి కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. శ్రీలంకకు భారత హైకమిషనర్ గోపాల్ బాగ్లే, శ్రీలంక పర్యాటక మంత్రి హరీన్‌ఫెర్నాండో తదితరులు ఈకార్యక్రమంలోపాల్గొన్నారు. ఇదిలా ఉంటే విదేశీ మారకనిల్వల కొరత కారణంగా 2022లో శ్రీలంక తీవ్ర ఆర్థిసంక్షోభంలో కూరుకుపోయింది. దేశవ్యాప్తంగా ప్రజలు ఆందోళనలకు దిగారు. ఈ పరిస్థితులకు అప్పటి అధ్యక్షుడు గొటబయ రాజపక్ష కారణమని నిరసనలు చేపట్టారు. ఈ పరిణామాల నడుమ గత మేనెలలో మహీంద రాజపక్స ప్రధాని పదవికి బలవంతంగా రాజీనామా చేయాల్సి వచ్చింది. మరోవైపు అధ్యక్షుడిగా ఉన్న ఆయన సోదరుడు గోటబయ దేశం విడిచి పారిపోయారు. గడచిన రెండు దశాబ్దాలుగా శ్రీలంక రాజకీయాల్లో ఆధిపత్యం చెలాయించిన రాజపక్ష కుటుంబాన్ని అధికారం నుంచి తొలగించడానికి ఈసంక్షోభం కారణమైంది.

# బెంగాల్ ఎన్నికల్లో హింస



12 మంది మృతి, పలువురికి గాయాలు

**కోల్‌కత్తా, జులై 8:** బెంగాల్‌ఎన్నికల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున అల్లర్లు చోటు చేసుకున్నాయి. ఇప్పటివరకూ జరిగిన హింసలో 12 మంది చనిపోయినట్లు తేలింది. లెక్కకు మించిన సంఖ్యలో బలగాలను మొహరించారు. కేంద్ర పారామిలిటరీ, స్థానిక పోలీసులతోపాటు మరింత అదనపు బలగాలు మొహరించినా అల్లర్లు, హింస ఎక్కడా తగ్గలేదు. తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు ముగ్గురు మృతిచెందారు. ఇతర పార్టీలకు చెందిన వారు,స్వతంత్ర అభ్యర్థి కూడా ఒకరు మృతిచెందారు.

శనివారం ఉదయం పశ్చిమబెంగాల్‌లో రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ ఎన్నికలు పోలింగ్‌ప్రారంభం అయింది. కూచ్‌బెహార్ లోని ఒక పోలింగ్ కేంద్రాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసారు. బ్యాలెట్‌పత్రాలను కాల్చి వేసారు. రాణినగర్‌లో టిఎంసి, సిపిఎం కార్యకర్తలమధ్య ఉద్రిక్తత చోటు చేసుకుంది. పలువురికి గాయాలయ్యాయి. డైమండ్ హార్బర్‌లోని ఒక పోలింగ్‌కేంద్రంలో పోలింగ్ మొదలుకాకముందే బ్యాలెట్ బాక్సుల్లో కొంతమంది ఓట్లువేసారని బిజెపి నేతలు ఆరోపించారు. 600 కంపెనీల కేంద్ర బలగాలు, 70వేలమంది రాష్ట్రపోలీసులు బందోబస్తు పర్యవేక్షించినా ఎన్నికల్లో హింస ఎక్కడా తగ్గలేదు. రాష్ట్రంలోని మొత్తం 73,887 పంచాయితీ స్థానాలకు శనివారం ఉదయం ఏడు గంటలకు పోలింగ్‌ప్రారంభం అయింది. పంచాయితీ ఎన్నికల్లో మొత్తం 2.06 లక్షలమంది అభ్యర్థులు తమ భవిష్యత్తును తేల్చుకోనున్నారు. ఉదయం ఏడు గంటలనుంచే పోలింగ్‌కేంద్రాలవద్ద ఓటర్లు భారీగా లైన్లలో నిలిచారు. వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈఎన్నికలను రాష్ట్రంలోని అన్ని పార్టీలు కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. 2018లో జరిగిన బెంగాల్ పంచాయతీ ఎన్నికల్లో దాదాపు 34శాతం సీట్లలో తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవంగా ఎన్నికయింది. మిగిలిన స్థానాల్లో 90శాతం విజయం సాధించింది. పోలింగ్‌రోజు రేజినగర్, తుఫాన్‌గంజ్, ఖర్‌గ్రామ్ ప్రాంతాల్లో ఆశ్చర్యకరమైన సంఘటనలు జరిగాయి. ఆయా ప్రాంతాల్లో తమ పార్టీకి చెందినముగ్గురు కార్యకర్తలుప్రాణాలు కోల్పోయారని టిఎంసి మండిపడింది. దోమ్‌కోల్‌లో మరో ఇద్దరికి బుల్లెట్ గాయాల య్యాయి. శాంతిభద్రతలకోసం కేంద్ర బలగాలను మొహరించాలని బిజెపి, సిపిఎం కాంగ్రెస్‌పార్టీలు పెద్ద ఎత్తున డిమాండ్‌చేసాయని, ఇపుడు ఆ కేంద్ర బలగాలు ఏమయ్యాయనిటిఎంసి మండిపడింది. అదేవిధంగా జల్‌పాయ్‌గురిలో ఓ టిఎంసి అభ్యర్థిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడిచేయగా ఆయన తీవ్రంగా గాయపడ్డారు. బిజెపి కార్యకర్తలే ఈ దాడిచేసారని టిఎంసి ఆరోపించింది. ఘర్షణల నేపథ్యంలో బెంగాల్ వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టంచేసినా హింసాత్మక సంఘటనలు భారీ ఎత్తున చోటుచేసుకున్నాయి. వచ్చే ఏడాదిజరిగే పార్లమెంటు ఎన్నికలకోసం అన్ని రాజకీయ పార్టీలు వేటికవే తమ పట్టునునిరూపించు కునేందుకు ఈ ఎన్నికల్లో తాపత్రపడటంవల్లనే హింసాత్మక సంఘటనలు భారీగా చోటుచేసు కున్నట్లు తెలుస్తోంది. రెండు పోలింగ్‌కేంద్రాల్లో బ్యాలెట్ బాక్సులు ధ్వంసం అయ్యాయి. స్వతంత్ర అభ్యర్థి పింటుసింగ్ కుమార్తెపై తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తలు దాడిచేసారని ఆరోపణలు వచ్చాయి. ఆమె తలపై కాల్చినట్లు తేలింది. తారకేశ్వర్‌ప్రాంతంలో భయానక వాతావరణం ఏర్పడింది. టిఎంసినుంచి టికెట్ రాకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పింటూ పోటీచేసింది. ప్రస్తుతం ఆయన కుమార్తెకు కోల్‌కత్తా మెడికల్ కాలేజిలో చికిత్స అందిస్తున్నారు.

# అలిసిపోను..వెనకడుగు వేయను!




## మొరార్జీ ప్రధాని అయ్యేనాటికి వయసెంతో తెలుసా?

## అజిత్ వ్యాఖ్యలపై శరద్‌పవార్ ఘాటైన కౌంటర్

**ముంబయి, జులై 8:** మహారాష్ట్ర రాజకీయాల్లో ఇపుడు ఎన్సీపీ కేంద్ర బిందువుగా మారింది. బాబాయిపై తిరుగుబాటుచేసిన అబ్బాయి అజిత్‌పవార్ డిప్యూటి సిఎం కావడంతోపాటు మరో ఎనిమిది మందికి కేబినెట్ మంత్రిపదవులు సాధించుకని ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వంతో కలిసి నడిచారు. ఒకవిధంగా చెప్పాలంటే బిజెపికి అనుకూలంగా మారి పనిచేసినట్లయింది. దీనితో శరద్‌పవార్‌స్థాపించిన ఎన్సీపీకి నిలువునా చీలికలు వచ్చాయి. 83 ఏళ్లు వచ్చాయి. ఇక మీరు విశ్రాంతి తీసుకోండి. నాకు ముఖ్యమంత్రి కావాలన్న ఆకాంక్ష, లక్ష్యం ఉన్నాయి. బిజెపిలో లాల్‌కృష్ణ అధ్వాని వంటి వారిని ఆదర్శంగా తీసుకోండి అంటూ బాబాయ్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించిన అజిత్‌ఫవార్‌కు శనివారం శరద్ పవార్ ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. పార్టీ కార్యకర్తల ప్రేమాభిమానాలు ఉన్నంతవరకూ తాను క్రియాశీల రాజకీయాల్లో కొనసాగుతానని స్పష్టంచేసారు. మొరార్జీదేశాయి ఏవయసులో ప్రధాని అయ్యా రో తెలుసా,నేను ప్రధాని లేక మంత్రిని కావాలను కోవడం లేదు. కానీ దేశ ప్రజలకు నాసేవలు అందించాలనే భావిస్తున్నాను. నేను ఇంకా వృద్ధుడిని కాలేదు. అని అజిత్‌కు కౌంటర్ ఇచ్చారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి గతం లో పలికిన వ్యాఖ్యలు గుర్తుచేసారు. నేను అలి సిపోను. పదవీ విరమణ చేయను. నిత్యం జ్వలి స్తూనే ఉంటాను అని అన్నారు. నేను రాజకీ యాలనుంచి విశ్రాంతి తీసుకోవాలని చెప్పడానికి వాళ్లెవరు? నాకు ఇప్పటికీ పనిచేసే శక్తి ఉంది అని అన్నారు. అలిసిపోలేదు, వెను కడుగు వేయను అంటూ పవార్ తన అన్న కొడుక్కి తీవ్ర స్థాయిలో కౌంటర్ ఇచ్చారు. ఎన్సీపీ పార్టీ పగ్గాలు శరద్‌పవార్ తర్వాత అజిత్‌కే దక్కుతాయని అంతా భావించారు. కానీ సీనియర్‌పవార్ మాత్రం తనకుమార్తె సుప్రియా సూలేకు వర్కింగ్‌ప్రెసిడెంట్ పదవిని కల్పించారు. దీని తర్వాతనే అజిత్ తనవర్గంతోకలిసి బిజెపి పంచన చేరారు. తాను శరద్‌పవార్ కుమారుడిని కాకపోవడం వల్లే తనను పక్కనపెట్టారంటూ అజిత్ వ్యాఖ్యలుచేసారు. దీనిపై ఎక్కువగా మాట్లాడదలుచుకోలేదని నాకు కుటుంబ విషయాలు కుటుంబంబయట మాట్లాడటం ఇష్టం ఉండదని ఎన్సీపి అధినేత ఆమాటలపై స్పందించారు. అజిత్ ఫవార్‌కు ఉపముఖ్యమంత్రిగా, మంత్రిగా వివిధ పదవులు దక్కాయని,తన కుమార్తె సుప్రియా సూలేకు ఆ పదవులను ఎప్పుడూ కట్టబెట్టలేదన్నారు. ఆమెకు వాటిని పొందే అవకాశం ఉన్నా సరేదూరంగానే ఉన్నారని గుర్తుచేసారు. కేంద్రంలో మంత్రిపదవికి అవకాశం వచ్చినపుడు కూడా అదివేరేవారికే ఇచ్చామని తెలిపారు. ఇక తిరుగుబాటుచేసిననేతలందరిపైనా అనర్హత వేటు వేయాలనిడిమాండ్ చేస్తామని శరద్‌పవార్ చెప్పారు.

# కేదార్‌నాథ్‌లో ఇకపై మొబైల్స్ బంద్!



**డెహ్రాడూన్, జులై 8:** శివుని ద్వాదశజ్యోతిర్లింగాల్లో ఒక్కటైన కేదార్‌నాథ్ ఆలయ ప్రాంగణంలో ఇటీవల ఒక ప్రేమజంట ప్రపోజ్‌చేసుకున్న విడియోనెట్టింట వైరల్ అయింద.ఇ దీనిపై పలువురు తీవ్ర అభ్యంతరాలు తెలపడంతో కేదార్‌నాథ్ మందిర్ నిర్వాహకులు ఇకనుంచి ఆలయంలోనికి మొబైల్‌ఫోన్లను బంద్‌చేస్తున్నట్లుప్రకటించారు. ఇప్పటికే చాలా ఆలయాల్లో మొబైల్స్‌పై నిషేధం ఉంది. కేదార్‌నాథ్‌లోకూడా నిషేధించాలని కోరారు. ఇలాంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేసారు. దీనిపై స్పందించిన ఆలయకమిటీ త్వరలో మొబైల్‌ఫోన్లను నిషేధిస్తామని ప్రకటించింది. సీనియర్‌పోలీస్ అధికారులకు లేఖరాసింది. భక్తులఫోన్లు భద్రపరిచేందుకు లాకర్‌రూమ్‌లు ఏర్పాటుచేస్తున్నామని, ఇకపై ఆలయ ప్రాం గణంలో ఎవరైనా రీల్స్‌చేసినట్లు గుర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది. ఇలాంటి విడియోలుచేయడంద్వారా భక్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. భవిష్యత్తులో ఇవి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆలయకమిటీ కార్యనిర్వహణ అధికారి రమేష్‌చంద్ర తివారి పేర్కొన్నారు. ఆలయ ప్రాంగణంలోకి ఫోన్‌లు తీసుకురాకుండా గతంలో పలు చర్యలుచేపట్టినా అవి ఫలించలేదని ఆలయ అధికారి అజేంద్ర అజయ్ తెలిపారు.

సోషల్‌మీడియా ప్రభంజనంలో యువత అనేక రకాల విడియోలను చేస్తున్నారు. ఎక్కడ ఉన్నామన్న విష యాన్ని కూడా మరిచి రీల్స్‌చేస్తూ నెట్టింట వైరల్ చేస్తున్నారు. అందులోభాగంగానే కేదార్‌నాథ్‌మందిరంలో కూడా ఈ సంఘటన జరగడంతో అత్యంతపవిత్రమైన మందిరంలో ఇకపై ఇలాంటివి జరక్కూడదని చెక్‌పెడుతూ నిర్వాహకులు పోలీసులకు లేఖలురాసారు.

# వలపు వలలోపడి రహస్యాలు లీక్

## డిఆర్‌డిఒ సైంటిస్ట్ ప్రదీప్‌పై ఎటిఎస్ ఛార్జిషీట్



**న్యూఢిల్లీ, జులై 8:** పాకిస్తాన్ ఇంటర్‌సర్వీస్ ఇంటెలిజెన్స్ విసిరిన వలపు వలలోనికి డిఆర్‌డిఒ సైంటిస్ట్ వ్యూహాత్మకంగా ఇరుక్కున్నాడు. దేశ రక్షణకు సంబంధించిన అత్యంత రహస్య సమాచారాన్ని చేరవేసాడు. మహిళ మాటలకు ఆకర్షితుడై క్షిపణి వివరాలను అందించేసాడు. రక్షణ రంగానికి చెందిన అత్యంత రహస్యమైన క్షిపణి సమాచారం పాకిస్థాన్‌కు చేరవేస్తున్నట్లు ఆరోపనలపై డిఆర్‌డిఒ శాస్త్రవేత్త ప్రదీప్‌కురుల్కర్ అరెస్టు అయ్యారు. ఈ కేసులో తాజాగా మహారాష్ట్ర ఎటిఎస్ అభియోగపత్రం దాఖలుచేసింది ఇందులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. పాక్ నిఘా ఏజెంట్ వలపు వలలో పడిన ఆయన ఆమెకు అత్యంత రహస్య విషయాలు పంపించినట్లు పోలీసులు తెలిపారు. ప్రదీప్ కురుల్కర్ మహారాష్ట్రలోని పూణెలోని రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ డిఆర్‌డిఒ ల్యాబ్‌డైరెక్టర్‌గాపనిచేస్తున్నారు. ఆయనకు గత ఏడాది జారాదాస్‌గుప్తా పేరుతో ఒక మహిళ పరిచయం అయింది. తానొక సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అని యుకెలో పనిచేస్తున్నట్లు చెప్పిన మహిళ తర్వాత ఆయనకు అశ్లీల విడియోలు మెసేజ్‌లు పంపించి ప్రదీప్‌ను స్నేహం ముగ్గులోకిదించింది. వీరిద్దరూ వాట్సాప్‌లో వాయిస్ వీడియో కాల్స్ చేసుకున్నారు. ఈక్రమంలోనే ఆమెకు ఆకర్షితుడయిన ప్రదీప్ భారత క్షిపణి వ్యవస్థకు చెందిన అత్యంత రహస్య సమాచారం రక్షణరంగ ప్రాజెక్టులగురించి సమాచారం ఇచ్చినట్లు పోలీసులు వెల్లడించారు. డ్రోన్లు, క్షిపణులు, బ్రహ్మోస్, అగ్ని మిసైల్ లాంచర్లు, యుసివి, మిలిటరీ బ్రిగేడింగ్ సిస్టమ్ వంటి పలు రక్షణరంగ ప్రాజెక్టుల గురించి వీరిద్దరూ చాటింగ్‌చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ ప్రాజెక్టులకు సంబంధించి తన వ్యక్తిగత ఫోన్లో ఉన్న సమాచారాన్ని ప్రదీప్ అమెకు పంపినట్లు తెలిసింది. 2022 జూన్‌నుంచి డిసెంబరుమధ్య ఇద్దరూ చాటింగ్‌చేసినట్లు చార్జిషీట్‌లో వెల్లడించారు. ఆయన కార్యకలాపాలపై అనుమానం రావడంతో డిఆర్‌డిఒ అంతర్గత దర్యాప్తు చేపట్టింది. నిర్ధారణకాగానే ఫిబ్రవరిలోప్రదీప్ జారా నంబరును బ్లాక్‌చేసినట్లు తేలింది. రహస్య సమాచారం ఎవ్వరికీ పంపించవద్దని ఆదేశాలున్నా ప్రదీప్ ఆవిషయాలను జారాతో చెప్పినట్లు ఎటిఎస్ అధికారులు గుర్తించారు. ఐపి అడ్రసుద్వారా ఆమె నంబరునుట్రేస్‌చేయగా పాకిస్థాన్‌నుంచి చాట్‌చేసినట్లు తేలింది. ఆమె పాక్‌నిఘా సంస్థకు చెందిన ఏజెంట్‌గా గుర్తించిన అధికారులు ఈ ఏడాది మే 3వ తేదీ ప్రనదీప్‌ను అరెస్టు చేసారు. ప్రస్తుతం ఆయన జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నారు.

# నిలిచిపోయిన అమర్‌నాథ్ యాత్ర..

## పంచతర్ణిలో చిక్కుకుపోయిన తెలుగు యాత్రికులు!



**జమ్మూకశ్మీర్, జులై 8:** భారీ వర్షాల కారణంగా వరుసగా రెండో రోజు అమర్‌నాథ్ యాత్ర నిలిచిపోయింది. జమ్మూ-శ్రీనగర్ హైవేపై కొండచరియలు విరిగిపోవడంతో పహల్గాం, బల్తాల్ రెండు మార్గాల్లోనూ యాత్రను నిలిపివేశారు. దీంతో ఈ యాత్రకు వెళ్లిన వేలాది మంది భక్తులు బల్తార్, నున్వాన్ బేస్, భగవతి నగర్ బేస్ క్యాంపుల్లోనే ఉండిపోవాల్సి వచ్చిందని అధికారులు తెలిపారు. ప్రతికూల వాతావరణం కారణంగా పంచతర్ణి ప్రాంతంలో దాదాపు 1500 మంది యాత్రికులు చిక్కుకుపోయారు. వీరిలో 200 మంది వరకు తెలుగు యాత్రికులు ఉన్నట్లు తెలిసింది. శనివారం తెల్లవారుజామున కురిసిన వర్షాలకు రాంబన్ వద్ద కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిని మూసివేశారు. ఈ నేపథ్యంలోనే అమర్‌నాథ్ యాత్రను నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. యాత్రికులు జమ్మూ నుంచి బయల్దేరకుండా నిలిపివేసినట్లు చెప్పారు. ఇప్పటికే యాత్ర మధ్యలో ఉన్నవారిని బేస్ క్యాంప్‌ల్లోనే ఉంచినట్లు తెలిపారు. ప్రతికూల వాతావరణం కారణంగా శుక్రవారం కూడా యాత్రను నిలిపివేశారు. దీంతో యాత్రికులను సమీపంలోని బేస్‌క్యాంప్‌లకు తరలించారు. శనివారం వారిని యాత్ర కొనసాగించొద్దని చెప్పినట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం యాత్రికులంతా షెల్టర్ స్టేషన్లలో సురక్షితంగానే ఉన్నారని అధికారులు వెల్లడించారు. పరిస్థితులు అనుకూలించిన తర్వాత యాత్రను పునరుద్ధరిస్తామని పేర్కొన్నారు. 62 రోజుల పాటు జరిగే వార్షిక అమర్‌నాథ్ యాత్రలో దేశం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొంటారు. దక్షిణ కశ్మీర్ హిమాలయాల్లో 3,888 మీటర్ల ఎత్తులో ఉండే మంచు శివలింగాన్ని దర్శించుకునేందుకు యాత్రికులు పోటెత్తుతారు. ఈ యేడాది కూడా జులై 1న అమర్‌నాథ్ యాత్ర ప్రారంభమవ్వగా, ఇప్పటివరకు 82వేల మందికి పైగా దర్శించుకున్నారు.

# కిడ్నాప్‌చేసి,చితకబాది, కాళ్లునాకించారు

## మధ్యప్రదేశ్‌లో మరో అమానవీయ ఘటన



**గ్వాలియర్,జులై 8:** ఆదివాసీ యువకుడిపై ఒక వ్యక్తి మూత్రవిసర్జనకు పాల్ప డిన దారుణఘటన మరవకముందే మధ్యప్రదేశ్‌లో మరో అమానవీయ ఘటన వెలుగు చూసింది. ఓ యువకుడిని కిడ్నాప్ చేసిన కొందరు వ్యక్తులు కదిలేకారులు ఆతడిని చితకబాదారు. అంతటితో ఆగకుండా ఆతడితో బలవంతంగా తమ పాదా లు నాకించి వికృతంగా వ్యవహరించారు. ఇందుకు సంబంధించిన విడియో సోషల్‌మీడియాలో వైరల్ అవడంతో పోలీసులు రంగప్రవేశంచేసారు. ఒక యువకుడిని బలవంతంగా కారులోకి ఎక్కించుకున్న కొందరు మార్గమ ధ్యంలో ఆతడిపైకి దాడికి పాల్పడినట్లు ఆ విడియోలో ఉంది. చెప్పులతో ఆతడి ముఖంపై తీవ్రంగా కొడుతూ అభ్యంతరకరంగా తిట్టారు. తర్వాత ఇద్దరు యువకులు ఆతడితో బలవంతంగా తమ పాదాలను నాకించారు. ఈ తతంగమంతా కారులో ఉన్న మరో వ్యక్తి విడియో తీసాడు. ఈ విడియోకాస్తా వివాదాస్పదంగా మారడంతోపోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. మూడురోజుల క్రితం ఈఘటన జరిగినట్లు పోలీసులు తెలిపారు. బాధితుడు నిందితులందరూ గ్వాలియర్‌జిల్లాలోని దబ్రా ప్రాంతానికి చెందినవారని పేర్కొన్నారు. బాధితుడి ఫిర్యాదుమేరకు ఇద్దరు నిందితులను అరెస్టుచేశామని, మిగిలినవారికోసం గాలిస్తున్నట్లు తెలిపారు. అయితే నిందితులు ఆ యువకుడిపై ఎందుకు దాడిచేసారనేది మాత్రం పోలీసులు వెల్లడించలేదు. మధ్యప్రదేశ్‌లోని సిధిజిల్లాలో ఆదివాసీ యువకుడిపై ఒక వ్యక్తి మూత్రవిసర్జనచేసిన ఘటన రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారంరేపింది. ఈ ఘటనను తీవ్రంగాపరి గణించిన సిఎం శివ రాజ్‌సింగ్‌చౌహాన్ బాధిత ఆదివాసి యువకుడిని తన ఇంటికి ఆహ్వానించి ఆతడి కాళ్లుకడిగి క్షమాపణలు చెప్పిన సంగతి తెలిసిందే.

# వచ్చేది కురుక్షేత్ర యుద్ధమే

≫ చంద్రబాబునాయుడు ఐదేళ్ల పాలనలో రూ.3,411 కోట్లు మాత్రమే భీమా చెల్లించారని పేర్కొన్నారు. అయితే గతంలో రాష్ట్రమంతా కరువు జిల్లాలు ఉండేవని, నాడు పంట నష్ట పరిహారం కూడా అధికరంగా ఉండేదని, అరకొరగానే రైతులకు పరిహారం అందించేవారని విమర్శించారు. నేడు నాలుగేళ్ల పాలనలో దేవుడి దయతో వర్షాలు సంమృద్ధిగా కురిసి ఒక్క కరువు మండలం కూడా లేకపోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అయినప్పటికీ అధిక వర్షాల వల్ల, ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన పంట నష్టాలకు ఆర్‌బికెల ద్వారా నష్టాలను అంచనావేసి ఏ ఒక్క రైతు నష్టపోకుండా భీమాను అందిస్తున్నామన్నారు. నాలుగేళ్ల పాలనలో కోటిన్నర మంది రైతులకు రూ.30వేల985 కోట్లు రైతు భరోసా అందించామన్నారు. నేడు రైతులకు మేలు చేస్తుంటే ప్రతిపక్షాలు మొసలి కన్నీరు కారుస్తున్నాయని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా రైతులపై భారం పడకుండా ప్రభుత్వమే 100 శాతం భీమాను చెల్లిస్తూ రైతులకు ఒక్క రూపాయి కూడా భారం పడకుండా అండగా నిలుస్తోందన్నారు. తమది రైతు పక్షపాతి ప్రభుత్వం అని రైతుల కోసం విప్లవాత్మక పథకాలను అమలు చేస్తున్నామన్నారు. వైఎస్ఆర్ రైతు భరసా ద్వారా ప్రతియేటా రూ.13,500 సాయాన్ని రైతులకు పెట్టుబడి సాయంగా అందిస్తున్నామని, రైతు భరోసా రైతులకు సంజీవిని లాంటిదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటుచేసి రైతులకు ఆధునిక వ్యవసాయంతోపాటు పనిముట్లను అందించడంతోపాటు రైతులకు పంటలకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తున్నామని, రానున్న రోజుల్లో దేశానికే కాకుండా ఇతర దేశాలు కూడా ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగంపై మన గ్రామాలకు వచ్చే పరిస్థితిని కల్పిస్తామని పేర్కొన్నారు. అదే విధంగా ఈక్రాప్ విధానం ద్వారా నిజమైన రైతులకు మేలు జరిగేలా పారదర్శకంగా భీమా, ఇన్‌పుట్ సబ్సిడి అందేలా చూస్తామని పేర్కొన్నారు. ఏ సీజన్‌లో పంట నష్టపోయిన అదే సీజన్‌లో పంట నష్ట పరిహారం దళారుల ప్రమేయం లేకుండా ప్రభుత్వ సాయం నేరుగా రైతుల ఖాతాల్లోకి జమా చేస్తున్నామన్నారు. సున్నా వడ్డీ పథకం ద్వారా సకాలంలో రుణాలు చెల్లిస్తూ రైతులకు ప్రోత్సాహంగా సున్నా వడ్డీ పథకాన్ని అందిస్తున్నామన్నారు. గత టిడిపి పాలనలో సున్నా వడ్డీ పథకాన్ని గాలికి వదిలేసి రైతులను అడ్డగోలుగా చంద్రబాబు ముంచేశాడని విమర్శించారు. అదే విధంగా దళారి వ్యవస్థను తుడిచి పెట్టేందుకై రూ.3వేలకోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి కనీస మద్దతు ధరను అన్ని పంటలకు అందిస్తున్నామన్నారు. అదే విధంగా పగటి పూట 9 గంటల విద్యుత్‌ను రైతాంగానికి అందిస్తున్నామని, రూ.1700 కోట్లతో ఫీడర్ల వ్యవస్థను పెంచామని పేర్కొన్నారు. ఆక్వారైతులకు కూడా ఒక్క రూపాయికే యూనిట్ విద్యుత్‌ను అందించి అండగా నిలుస్తున్నామన్నారు. ఆర్‌బికెలలో వైఎస్ఆర్ యంత్ర సేవా పథకంలో వ్యవసాయ పనిముట్లను తక్కువ ధరకే అందుబాటులోకి తెచ్చామన్నారు. ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న చుక్కల భూములకు పరిష్కారం చూపి సంపూర్ణ భూ హక్కును రైతులకు అందుబాటులకి తెచ్చామన్నారు. పశుసంపదను పెంపొందించేందుకై 340 అంబులెన్స్‌లను పశువుల కోసం కేటాయించినట్లు గుర్తు చేశారు. వ్యవసాయ రంగంతోపాటు ప్రత్యామ్నాయంగా రైతులను ఆదుకునేందుకై ప్రైవేట్ డైరీలకు పోటీగా అమూల్ డెయిరీని తీసుకొచ్చామని, జగనన్న పాలవెల్లువతో రైతులకు పాల ధరలు కూడా అనూహ్యంగా పెరిగి పెద్ద ఎత్తున లబ్ది చేకూరుతోందని పేర్కొన్నారు. మిల్లెట్‌లను ప్రోత్సహించడంలో భాగంగా చిరుధాన్యాలను రేషన్ దుఖానాల ద్వారా అందిస్తూ చిన్న, సన్నకారు రైతాంగానికి తోడుగా నిలుస్తున్నామన్నారు. వందేళ్ల తర్వాత సమగ్ర భూ సర్వే చేపడుతూ భూ వివాదాలకు తావు లేకుండా రైతులకు మేలు చేస్తున్నామని పేర్కొన్నారు. సచివాలయాలలోనే సబ్ రిజిస్ట్రార్‌చేసే ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. ఆర్‌బికెలను పటిష్టపరిచి రానున్న రోజుల్లో భూసార పరీక్షలను చేపట్టి రైతులు అనవసరంగా ఫెర్టిలైజర్ మందుల వాడకాన్ని తగ్గించేందుకు ప్లాంట్ డాక్టర్ విధానంతోపాటు డ్రోన్ల వినియోగాన్ని వ్యవసాయంలో తీసుకొస్తామన్నారు. ప్రణాళిక బద్దంగా ప్రాధాన్యత క్రమంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసే ప్రక్రియను చేపడుతున్నామన్నారు. అనంతపురం జిల్లాలో బిటిపి ప్రాజెక్టు గత టిడిపి పాలనలో కేవలం టెంకాయ కొట్టి వదిలేశారని, తాము అలా కాకుండా రూ.542 కోట్లు బిటిపి ప్రాజెక్టు పూర్తి చేసేందుకు కేటాయించబోతున్నామన్నారు. ఇందులో భూ సేకరణకు రూ.208 కోట్లను మంజూరు చేస్తున్నామన్నారు. బిటిపి ప్రాజెక్టు ద్వారా కళ్యాణదుర్గం, రాయదుర్గం, ఉరవకొండ నియోజకవర్గ వారికి మేలు చేకూరుతోందన్నారు. రైతులను మోసం చేయకూడదు, వారిని ఆదుకోవాలన్నదే తమ విధానం అన్నారు. రైతుల విషయంలో నైతికత, నిబద్ధత ఉన్నది దివంగత నేత వైఎస్ఆర్‌కు, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిలకు మాత్రమే అని అన్నారు. రైతుపై నిబద్ధత లేని వ్యక్తి ఎవరైనా ఉన్నారా అంటే అది చంద్రబాబునాయుడు అన్నారు. రైతు రాజ్యం కావాలంటే వైసీపీ రావాలని, రైతు రాజ్యం, ఆర్‌బికెలు, మాట తప్పని పాలన, బటన్ నొక్కే పరిపాలన కావాలంటే తమకు అండగా ఉండాలని, మోసం చేసే పాలన దళారి వ్యవస్థ ఉండే పాలన, పెత్తందారి ప్రభుత్వ పాలన, వెన్నుపోటు ప్రభుత్వం, ఐరన్ లెగ్ పాలన, దోచుకునే ప్రభుత్వం రావాలంటే చంద్రబాబునాయుడు రావాలని ఏ ప్రభుత్వం మంచి చేసిందో మీరే ఆలోచించుకోవాలని వివరించారు. ప్రజలకు మేలు చేస్తుంటే తోడేళ్లు, గుంట నక్కలు ఏకమై కుట్రలు చేస్తున్నాయని, మీ బిడ్డ మంచి చేశాడని ఉంటే మీరంతా తమ ప్రభుత్వానికి అండగా నిలవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలనను కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం నియోజకవర్గంకు పలు వరాలను కురిపించారు. ఈ సందర్భంగా రైతుల పంటల భీమాను బటన్ నొక్కి రైతుల ఖాతాల్లో నగదును జమా చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున ప్రజలు తరలి రావడంతో సభా ప్రాంగణంతోపాటు కళ్యాణదుర్గం వీధులన్నీ జన సందోహంతో నిండిపోయాయి. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్దన్‌రెడ్డి, రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్, ఎంపిలు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, వై.వెంకటరామిరెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి, ఎమ్మెల్సీలు తలసీల రఘురామ్, వై.శివరామిరెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, జిల్లా కలెక్టర్ గౌతమి, మాజీ ఎమ్మెల్యేలు విశ్వేశ్వర్‌రెడ్డి, గురునాథ్‌రెడ్డిలతోపాటు పలు కార్పోరేషన్ల చైర్మన్లు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ జీవితం అందరికి మార్గదర్శనం :మంత్రి రోజా

**నగరి, జూలై 8 ప్రభాతవార్త:** మహానేత వైఎస్ఆర్ ఘనతను చరిత మరవదని పేదలకు సేవ చేయడానికి పుట్టి వారికి సేవ చేసే భాగంలోనే ప్రాణాలు కోల్పోయిన త్యాగమూర్తి అని మంత్రి రోజా కొనియాడారు. మహానేత 74వ జయంతిని పురస్కరించుకుని మండలంలోని బుగ్గ అగ్రహారం గ్రామంలో సంద్రంలా కదలివచ్చిన జనంతో కలసి భారీ ర్యాలీ నిర్వహించిన ఆమె బుగ్గ అగ్రహారం కూడలి వద్ద మహానేత నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒక నేత చనిపోతే రాష్ట్రమంతా కన్నీరు పెట్టిందంటే అది ఒక్క వైఎస్ఆర్‌కు మాత్రమేనన్నారు. ఆయన చేసిన మంచి పనులు అందరిచేత కన్నీరు పెట్టించిందన్నారు. వైఎస్ఆర్ భౌతికంగా దూరమైనా ప్రజల మనసుల్లో చిరంజీవిగా ఉన్నారన్నారు. ఆయన జీవితం మార్గదర్శకమన్నారు. వ్యవసాయ రంగంలో విప్లవం తెచ్చి రైతుకు ఊపిరి పోసిన నాయకుడు కనుకే ఆయన జన్మదినం రైతు దినోత్సవం అయిందన్నారు. వైఎస్ఆర్ తను లేకున్నా తనయుడైన జగనన్న రూపంలో ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్నారన్నారు. 14 ఏళ్ళ పాలనలో ఏమీ చేయని చంద్రబాబు నేడు ఎన్నికల్లో మాయమాటలు చెప్పి ఎలాగైనా గెలిచి పోవాలంటూ పగటి కలలు కంటున్నారన్నారు. గతంలో 600 బూటకపు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన ఆయన ఈ ఎన్నికల్లో 6 వేల హామీలు ఇచ్చేందుకైనా సిద్ధమన్నారు. ప్రజలకు బూటకపు మాటలు చెప్పి



నగరిలో శనివారం ర్యాలీ నిర్వహిస్తున్న మంత్రి రోజా, నాయకులు

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఓడిస్తా, ఓడిస్తా అనడానికి ఆంధ్రప్రదేశ్‌ని గడ్డకాదు బిడ్డ ఇది జగనన్న అడ్డా అంటూ చంద్రబాబుకు దీటైన మాధానమిచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు మధుసూదన్‌రెడ్డి, మంత్రి సోదరులు రామ్‌ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నీలమేఘం, నగరి, నింద్ర, ఎంపీపీలు భార్గవి, ధీప, వైస్ ఎంపీపీలు ఢిల్లీ, కన్నియప్ప, పీఏసీఎస్‌చైర్మన్ తిరుమలరెడ్డి, ఆర్‌బీకే చైర్మన్ బుజ్జిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బాలన్, బుగ్గ అగ్రహారం సర్పంచ్ రవికుమార్, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలకృష్ణ, మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు అయ్యప్పన్, మున్సిపల్, మండలసచివాలయ కన్వీనర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, నగరి, నింద్ర, విజయపురం మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానం కొనసాగించకుంటే పోరాటం

## కలెక్టరేట్ ఎదుట సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిఘటన

**చిత్తూరు, జులై 8 ప్రభాతవార్త:** పాత పెన్షన్ విధానంను పునరుద్దరించకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు, పెన్షన్‌దారులు పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ఎపి రాష్ట్ర సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు స్పష్టం చేశారు. కలెక్టరేట్ ఎదుట శనివారం ఎపి రాష్ట్ర సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాత పెన్షన్ పథకం పునరుద్దరించాలని డిమాండ్ చేస్తూ ప్రతిఘటన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి చిత్తూరు ఉమ్మడి జిల్లా పరిధిలోని సిపిఎస్ ఉద్యోగులు భారీగా హాజరయ్యారు. ఈ ధర్నాను ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తున్న సిపిఎస్‌ను రద్దు చేయడంతో పాటు ప్రతిపాదించి అమలుకు సిద్ధమైన జిపిఎస్ విధనంను రద్దు చేసి పాత పెన్షన్ విధానం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ విషయంపై చిత్తశుద్ధితో వ్యవహరించకుంటే పోరాటంను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎపి రాష్ట్ర సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చీర్ల కిరణ్,



కలెక్టరేట్ ఎదుట ప్రతిఘటన నిర్వహిస్తున్న సిపిఎస్ ఉద్యోగులు.

ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు పచర్ల సుధాకర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, తిరుపతి జిల్లా సిపిఎస్ నాయకులు సునీల్‌కుమార్, శ్రీహరి, వంకిపురం పవన్, మణికంఠ, ధరణికుమార్, జల్లా శివప్రసాద్, ఈశ్వర్‌నాయక్, నాగరాజు, బార్గవ్ ప్రసాద్, భరత్, సిపిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# శ్రీశైలం నుండి దుర్గమ్మకు పవిత్ర సారె





అమ్మవారికి ఆషాడమాసం సారె సమర్పిస్తున్న శ్రీశైలం దేవస్థానం సిబ్బంది, పవిత్ర సారె సమర్పిస్తున్న ఇంద్రకీలాద్రి ఇంజనీరింగ్ విభాగం ఉద్యోగస్తులు

**ఇంద్రకీలాద్రి, జులై 8, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ కనకదుర్గమ్మకు, ఆషాడ మాసం పవిత్ర సారె సమర్పించుటకు శనివారం శ్రీశైలం శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి వారి దేవస్థానం నుండి ఆలయ చైర్మన్ రెడ్డివారి చక్రపాణి రెడ్డి దంపతులు, ఆలయ ఈవో ఎస్ లవన్న దంపతులు మరియు ట్రస్టు బోర్డు సభ్యులు అమ్మవారికి సారె సమర్పణకు రాగా ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ ఆలయ మర్యాదలతో వారిని స్వాగతించి, ఆషాడం సారె సమర్పించి అమ్మవారికి పూజలు నిర్వహించిన అనంతరం వేదపండితుల ఆశీర్వచనాలు, ప్రసాదము, అమ్మవారి చిత్రపటము అందచేశారు. వీరితో ఆలయ ఉప ఈవో పి.గురుప్రసాద్, స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ, ట్రస్టుబోర్డు సభ్యులు బుద్దా రాంబాబు, కట్టా సత్తయ్య, సహాయ ఈవో పి.చంద్రశేఖర్, శ్రీశైలం దేవస్థాన అర్చకులు, అధికారులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు. వీరికి సారె సమర్పణ, అమ్మవారి పూజలు అనంతరం వారికి వేద పండితుల ఆశీర్వచనం, అమ్మవారి ప్రసాదము అందచేశారు.

**ఇంద్రకీలాద్రి ఇంజనీరింగ్ విభాగం పవిత్ర సారె :**

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ కనకదుర్గమ్మకు శనివారం ఇంద్రకీలాద్రిపై ఉద్యోగ సేవలందిస్తున్న ఇంజనీరింగ్ సిబ్బంది ఆషాడ మాసం పవిత్ర సారె సమర్పించుటకు ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబను ఆహ్వానించగా, ఆలయ ఈవో మరియు ఇంజనీరింగ్ విభాగం వారు జమ్మిదొడ్డిలోని దేవతా మూర్తుల వద్ద ఆలయ వైదిక సిబ్బందిచే పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి సారె సమర్పణ కార్యక్రమంలో ఊరేగింపుగా కనకదుర్గానగర్ మీదుగా ఆలయమునకు చేరుకోగా అమ్మవారి పూజలు, సారె సమర్పణ అనంతరం వేద పండితుల వేదాశీర్వచనం అందచేయగా, ఆలయ ఈవో ఇంజనీరింగ్ విభాగము అందరికి శేషవస్త్రము, ప్రసాదము అందచేశారు.

కార్యక్రమంలో ఆలయ ఉప ఈవో పి.గురుప్రసాద్, ఇంజనీరింగ్ విభాగంలో ఈఈ కెవిఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవి, డిఈ'లు, ఏఈ'లు ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రాద శర్మ, వైదిక సిబ్బంది, మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. అలాగే సారె సమర్పణలో విజయవాడ పటమట శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం బృందం 120 మంది, కాత్రాయనపాడు నుండి కృష్ణభారతి బృందం 70 మంది, విజయవాడ కె.అనురాధ బృందం 70మంది, డి.రంగవల్లి బృందం 80మంది, పి.సూర్యకుమారి బృందం 70మంది, లక్ష్మి బృందం 50మంది, కృష్ణలంక డి.కృష్ణవేణి బృందం 50మంది, శ్రీనివాసరావు బృందం 50మంది, కెవి లక్ష్మి బృందం 50 మంది మరియు ఇతర బృందములు 1700 మంది భక్తులు అమ్మవారికి సారె సమర్పించుకున్నారు.

**నేటి నుండి దుర్గా ఘాట్ నుండి 2 ఉచిత బస్సులు**

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రికి ఆదివారం ఉదయం గం.9.45లకు భక్తుల సౌకర్యార్థం రెండు (2) ఉచిత బస్సులు ప్రారంభిస్తున్నామని ప్రకటనలో తెలపడమైనది.

# చల్లా కుటుంబంలో మళ్లీ విభేదాలు

## అవుకు పట్టణంలో ఉద్రిక్తత

## పోలీసుల చొరవతో సద్దుమణిగిన గొడవలు

**అవుకు,జూలై8,ప్రభాతవార్త:** దివంగత మాజీ ఎమ్మెల్సీ చల్లా రామకృష్ణారెడ్డి కుటుంబంలో మళ్లీ విబేధాలు నెలకొన్నాయి. శనివారం చల్లా పార్టీ కార్యాలయం నందు అవుకు జెడ్పీటీసీ సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మి మరియు అవుకు ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డిల వర్గాలు ఒకరి పై మరొకరు దాడులు చేసుకున్నారు.రెండు వర్గాల అనుచరులు పరస్పరం వ్యతిరేకంగా గొడవలకు దిగారు.దీంతో అవుకు పట్టణంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టి శాంతిభద్రతలకు భంగం కలగకుండా పరిస్థితిని పోలీసులు అదుపు చేశారు.చల్లా చిన్న కుమారుడు చల్లా భగీరథరెడ్డి అనారోగ్యంతో మరణించిన సంగతి తెలిసిందే.అప్పటి నుంచి చల్లా కుటుంబంలో విబేధాలు మొదలయ్యాయి.చల్లా వర్గం రెండు వర్గాలుగా విడిపోయి చల్లా శ్రీలక్ష్మికి మరియు చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డికి మద్దతుగా నిలుస్తూ వచ్చారు.దీంతో రెండు వర్గాలుగా విడిపోయి చల్లా కుటుంబం వేరు వేరుగా వైసీపీ పార్టీ కార్యాలయాలను ఏర్పాటు చేసుకున్నారు.అయితే వీరి మధ్య గొడవ మరింత పెరిగి పరస్పరం కొట్టుకునే విధంగా ఏర్పడింది.చల్లా కుటుంబంలో చాలా రోజుల తరువాత మళ్లీ గొడవలు రావడంతో అవుకు మండలంలో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది.ఈ గొడవలకు కారణం గత రెండు రోజుల క్రితం ఉప్పలపాడు గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో చల్లా కుటుంబాన్ని కించపరిచే విధంగా మాట్లాడినట్లు అవుకు ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డి తెలియజేశారు.దీంతో చల్లా శ్రీలక్ష్మి వర్గీయులు కుటుంబాన్ని కించపరిచే విధంగా మాట్లాడలేదని ప్రజల తరుపున ప్రజా



వైఎస్సార్సీ కార్యాలయం ఎదుట ఘర్షణ పడుతున్న చల్లా శ్రీలక్ష్మి, ఎంపిపి చల్లా రాశేఖర్‌రెడ్డి వర్గీయులు

సమస్యలను ప్రశ్నించామని వారు తెలియజేశారు.దీంతో శనివారం చల్లా పార్టీ కార్యాలయం వద్ద వైఎస్సార్ జయంతి సందర్భంగా ఇరువర్గాలు జయంతి వేడుకలలో పాల్గొంటుండగా ఇరువర్గాల మధ్య గొడవలు ఏర్పడి కుటుంబంలో విబేధాలు తలెత్తాయి.ఉమ్మడి కర్నూలు జిల్లాలో చల్లా కుటుంబం ఎంతో ప్రఖ్యాతి గాంచింది.కాని ఇప్పుడు చల్లా కుటుంబంలో విబేధాలు తలెత్తడంతో జిల్లా మొత్తం చర్చనీయాంశమైంది.గత కొద్ది కాలం నుండి ఇరువర్గాల మధ్య ఆధిపత్యపోరు కొనసాగుతుంది. అయితే స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో చల్లా కుటుంబానికి కాకుండా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మరొకరికి సీటు కేటాయించారు. ఈ క్రమంలోనే చల్లా శ్రీలక్ష్మి ఇంటి ఎదురుగా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.అలాగే చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి కూడా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.దీంతో ఇరువర్గాలు నిత్యం గొడవలకు దిగుతూ ఉన్నాయి.

# జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం

## రెండు బైకులు ఢీ, వ్యక్తి సజీవ దహనం, మరో వ్యక్తికి తీవ్ర గాయాలు

**శంఖవరం, జూలై 8,ప్రభాతవార్త :** జాతీయ రహదారిపై శనివారం మద్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఒక వ్యక్తి సజీవ దహనం కాగా మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. దీనికి సంబంధించి స్థానికులు తొండంగి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. తొండంగి మండలం పరిధిలోని తమ్మయ్యపేట జాతీయ రహదారిపై గల పెట్రోల్ బంకులో, టీవీఎస్ ఎక్సెల్



వాహనంపై గల టిన్నెల్లోకి ఆయిల్ కొట్టించుకుని రోడ్డు దాటుతుండగా అన్నవరం వైపు పల్సర్ బైక్‌పై వెళ్తున్న ఓ వ్యక్తి టీవిఎస్ ఎక్సెల్ బండిని బలంగా ఢీకొని, కొంతమేరకు ఈడ్చుకు వెళ్లడంతో ఎక్సెల్ వాహనంపై ఉన్న ఉన్న ఆయిల్ ఫైర్ కావడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఎక్సెల్ వాహనంపై ఉన్న వ్యక్తి మంటల్లో సజీవ దహన మయ్యాడు. పల్సర్ బైక్‌పై ఉన్న వ్యక్తి కూడా మంటల్లో ఇరుక్కుని ఉండగా పెట్రోల్ బంకుల్లో నైట్రోజన్ సిలిండర్లు తెచ్చి అతనిపై స్ప్రే చేసి తుని ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. సజీవ దహనమైన వ్యక్తి తొండంగి మండలం ఏ.కొత్తపల్లి గ్రామానికి చెందిన వెలుగుల చక్కరావు (61) కాగా పల్సర్ బైక్ పై ఉన్న వ్యక్తి గొల్ల ప్రోలు మండలం కె ఓ మల్లవరం గ్రామానికి చెందిన పైనుముల గంగిరెడ్డిగా పేర్కొన్నారు. సంఘటన విషయం తెలిసిన వెంటనే తొండంగి ఎస్సై రవికుమార్ సంఘటనా ప్రాంతానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# ఉప్పు రైతుల్ని కోలుకోలేని దెబ్బతీసిన జగన్‌రెడ్డి

## రానున్న టిడిపి పాలనలో ఉప్పు రైతులకు పెద్దపీట వేస్తాం

## టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

**నెల్లూరు (కావలి,) జులై 8 ప్రభాతవార్త:** సైకో జగన్‌రెడ్డి పాలనలో ఉప్పు రైతులకు కోలుకోలేని దెబ్బ తగిలిందని, టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉప్పు రైతుల అభ్యున్నతికి పెద్దపీట వేస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. కావలి నియోజకవర్గం అల్లూరు మండలంలోని ఇస్కపల్లిలో శనివారం నారా లోకేష్ బస చేసిన క్యాంప్ వద్ద ఉప్పు సాగు రైతులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉప్పు సాగు రైతులు ఈ పాలనలో పడుతున్న కష్టాల్ని నారా లోకేష్‌కు మొరపెట్టుకున్నారు. స్పందించిన నారా లోకేష్ తనదైన శైలిలో ఉప్పు సాగు రైతులకు భరోసానిస్తూ మాట్లాడారు. 150వ రోజు ఉప్పు సాగు రైతులతో సమావేశం జరగడం తనకెంతో సంతోషంగా వుందన్నారు. ఉప్పు లేనిదే కూర రుచి వుండదన్నారు. ఉప్పు సత్యాగ్రహ సమయంలో గాంధీజీ ఈ ప్రాంతానికి రావడం జరిగిందన్నారు. గాంధీజీ అడుగుపెట్టిన ఈ ప్రాంతం ప్రత్యేకతను సంతరించుకుందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా వున్న పాలనలో తక్కువ ధరకే ఉప్పు సాగు రైతులకు విద్యుత్ అందజేశామన్నారు. తాను పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా వున్నప్పుడు ఉప్పు సాగుచేసే పొలాలకు రోడ్లు వేశామన్నారు. ఈ జగన్ పాలనలో ఉప్పు సాగు



రైతులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచి ఈ రైతుల్ని కోలుకోలేని దెబ్బతీశారన్నారు. రానున్న ఎన్నికలలో టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గతంలో ఇచ్చిన ధరకే విద్యుత్‌ను అందిస్తామన్నారు. జగన్ పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గిస్తామన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉప్పు రైతులు పొలాల వద్దే ఉప్పును నిల్వ చేసుకునే విధంగా షెడ్లను నిర్మిస్తామన్నారు. వరదలు, వర్షాలు వచ్చి ఉప్పు రైతులు నష్టపోయినప్పుడు ఇన్స్యూరెన్స్ కల్పించే అంశంపై నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. రానున్న తమ పాలనలో వెంటనే రోడ్లు వేసి మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ఇతర రైతులకు ఇచ్చినట్లే సబ్సిడీలు ఇస్తామన్నారు. ట్రాక్టర్లు, ఇతర పనిముట్లు అందజేస్తామన్నారు. ఉప్పు సాగు రైతులకు పట్టాలు ఇచ్చే అంశంపై పార్టీలో చర్చించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన భూమి కూడా వుందని చెబుతున్నారని పూర్తి వివరాలు తీసుకొని తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. లోకేష్ హామీలతో ఉప్పు సాగు రైతుల ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. ఈ సమావేశంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి, టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు,యువపారిశ్రామికవేత్త, కావ్య కృష్ణారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, అల్లూరు మండల టిడిపి నాయకుడు బీద గిరిధర్, ఉప్పు సాగు రైతులు పాల్గొన్నారు. ఉప్పు సాగు రైతులు నారా లోకేష్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.

# గంజాయి రవాణా గ్యాంగ్ అరెస్ట్

## రెండు కిలోల గంజాయి స్వాధీనం

**జగ్గయ్యపేట, జూలై 8, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో గంజాయి బారినపడి దానికి బానిసలవుతున్న వారి గురించిన సమాచారం విస్తరిస్తున్న నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక దృష్టిసారించారు. శనివారం ఒక చోట గంజాయి కలిగివున్న యువకులు ఉన్నారని, గంజాయిని రవాణా చేస్తున్నారని జగ్గయ్యపేట సిఐ ఎం జానకీరామ్‌కు రహస్య సమాచారం రావటంతో ఎస్ఐ బివి రామారావుతో పాటు సిబ్బంది మెరుపు దాడిచేసి ఐదుగురు యువకులను అదుపులోకి తీసుకుని వారి నుండి రెండు కిలోల గంజాయి ఎండు ఆకుల పొట్లాలను స్వాధీన పర్చుకున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా సిటి పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటా ఆదేశాలతో రూరల్ డిసిపి వి అజిత, నందిగామ ఏసిపి కె జనార్ధన్ నాయుడు పర్యవేక్షణలో జగ్గయ్యపేట సిఐ ఎం జానకీరామ్, పట్టణ ఎస్ఐ బివి రామారావు సిబ్బంది మధ్యవర్తులతో కలిసి స్థానిక క్రిష్టియన్‌పేట సమాధుల వద్ద గంజాయి పొట్లాలు కలిగివుండి, గంజాయి సేవిస్తున్న ఐదుగురు యువకులను అరెస్ట్‌చేశారు. డిప్యూటీ తహసీల్ధార్‌ను నేరస్థలానికి పిలిపించి వారి సమక్షంలో విచారణ జరిపారు. అన్నవరం గ్రామానికి చెందిన దోరేపల్లి గోపి, కందుకూరి వెంకటేష్, కోదాడ మండలం దోరకుంటకు చెందిన బండ్ల సాయికుమార్, జగ్గయ్యపేట నకాశిబజార్‌కు చెందిన షేక్ సాయితుల్లా, జగ్గయ్యపేట చెరుకూరి వారి వీధిలో నివసిస్తున్న వేముల హర్షవర్ధన్‌సాయిలను అరెస్ట్‌చేసి కోర్టులో హాజరుపర్చినట్లు ఏసిపి జనార్ధన్ నాయుడు వివరించారు. అసాంఘిక కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని తమ పోలీసులకు తెలియజేస్తే వారి పేర్లు బయటకు రానివ్వకుండా నేరాలు నియంత్రించటం మరింత సులువు అవుతుందని, అందుకు పౌరులు సహకరించాలని ఆయన విజ్ఞప్తిచేశారు. జగ్గయ్యపేట ప్రాంతంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు శాఖాపరంగా తీసుకోవాల్సిన చర్యలపై కసరత్తుచేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.





పట్టుబడిన గంజాయి వివరాలు వెల్లడిస్తున్న నందిగామ ఏసిపి కె జనార్ధనాయుడు, జగ్గయ్యపేట సిఐ ఎం జానకిరామ్, ఎస్ఐ బివి రామారావు

# వ్యాగన్ వర్క్‌షాప్‌కు శంకుస్థాపన తెలంగాణ ప్రజలను మోసగించడమే

## ప్రధాని ప్రసంగంలో విభజన హామీల ప్రస్తావనే లేదు

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** విభజన చట్టం హామీల మేరకు కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సి ఉండగా.. తొమ్మిదేళ్ల తరువాత శనివారం వరంగల్‌లో వ్యాగన్ వర్క్‌షాప్‌కు శంఖుస్థాపన చేయడం తెలంగాణ ప్రజలను మోసగించడమేనని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమరిర్శంచారు. ప్రధాని మోడీ పర్యటన రానున్న ఎన్నికల్లో ఓట్ల కోసమే తప్ప తెలంగాణకు ఉపయోగం లేదన్నారు. మోడీ పర్యటన సందర్భంగా విభజన చట్టం హామీల గురించి ప్రస్థావిస్తారని రాష్ట్ర ప్రజుల ఆశించారని.. కానీ వరంగల్‌లో ఏర్పాటు చేయాల్సిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీని తన సొంత రాష్ట్రమైన గుజరాత్‌కు తరలించి తెలంగాణకు తీరని అన్యాయం చేసిన ఘనుడు ప్రధాని మోడీ అని తమ్మినేని మండిపడ్డారు.

# 4వ వార్డులో టిడిపి భవిష్యత్‌కు గ్యారెంటీ

**తెనాలి,జులై 8 ప్రభాత వార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి 4ఏళ్ళ పాలనలో ప్రజలకు నరకాన్ని చూపిస్తే రానున్న రోజుల్లో చంద్రన్న పాలనలో మెరుగైన సేవలతో పాటుగా భరోసా కల్పించే దిశగా చంద్రన్న మినీ మ్యానిఫెస్టో ప్రచారంలో భాగంగా శనివారం పట్టణంలోని 4వ వార్డులో టిడిపి శ్రేణులు విస్తృత ప్రచారం చేపట్టారు. వార్డులోని ప్రతి ఇంటికి వెళ్ళి ప్రస్తుత ప్రభుత్వంలో ఎదురవుతున్న సమస్యలు, రానున్న రోజుల్లో తెలుగుదేశం అధికారంలోకి తెచ్చుకోవడం ద్వారా వనగూరే ప్రయోజనాలు వివరించారు. మహిళలకు ఎన్నో రకాల ప్రయోజనాలు సూపర్ 6అంశాలుగా ఉన్నాయన్నారు. తల్లిదీవెన, ప్రతి మహిళలకు నెలకు రూ.1500లు చేయూత, సంవత్సరాలు మూడు గ్యాస్ సిలెండర్లు, ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రక్షిత మంచినీరు వంటి అంశాల పట్ల ప్రజలను చైతన్య వంతం చేస్తూ భవిష్యత్ గ్యారెంటీ ప్రచారాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, వార్డు కౌన్సిలర్ అడుసుమల్లి వెంకటేశ్వరరావు, డాక్టర్ వేమూరి శేషగిరిరావు, గుమ్మడి ప్రసాద్, ఎన్టీఆర్ జగన్, అక్కిశెట్టి వెంకటేశ్వరరావు తదితర వార్డులోని పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వైఎస్

-గ్రామ సర్పంచ్ పిల్లి రాధిక

**కొల్లిపర,జూలై 8 ప్రభాతవార్త:** సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగించిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేదవాడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని గ్రామ సర్పంచ్ పిల్లి రాధిక పేర్కొన్నారు.శనివారం మండల కేంద్రం కొల్లిపర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నాయకులతో కలసి రాధిక వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాధిక మాట్లాడుతూ నిరుపేదల హృదయాల్లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చెరగని ముద్ర వేశారన్నారు.రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను కొనసాగిద్దామన్నారు.ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధివైపు నడిపించిన గొప్పనేత రాజశేఖర్‌రెడ్డి అని కొనియాడారు.మహానేత నిరుపేదల అభ్యున్నతికి నిరంతరం పోరాడి వారి గుండెల్లో గూడు కట్టుకున్నారన్నారు.వైఎస్ రాజశేఖరరెడ్డి పాలనలో రైతు రుణమాఫీతో పాటు ఉచిత విద్యుత్,అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజల అభిమానాన్ని పొందగలిగారన్నారు.వైఎస్సార్ బడుగు,బలహీనవర్గాలకు ఎంతో మేలు చేసారన్నారు.వైసిపి నేత,ఉప సర్పంచ్ అవుతు కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మంచిపాలన అందించిన మహనీయుడని కొనియాడారు.మాజీ ఎంపిటీసి భీమవరపు సంజీవరెడ్డి మాట్లాడుతూ పతి ఒక్కరూ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్ళాలన్నారు.గ్రామపార్టీ అధ్యక్షుడు భీమవరపు శివకోటిరెడ్డి మాట్లాడుతూ గడసిన బాబు పాలనలో ప్రజలకు వరగబెట్టిందేమిలేదని,ఇచ్చిన హామీలను నెరవేర్చటంతో పూర్తిగా విఫలమయ్యారని ఆయన విమర్శించారు.అదేవిధంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి పురస్కరించుకుని కొల్లిపర మండలంలోని మిగతా గ్రామాలలో వేడుకలు నిర్వహించారు.కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ఆరిగ చంద్రశేఖరరెడ్డి,పాలకేంద్రం అధ్యక్షుడు నెర్ల కుటుంబరెడ్డి,వల్లభాపురం ఉప సర్పంచ్ అవుతు పోతిరెడ్డి,వంగా సుధాకరరెడ్డి,గుడ్‌విల్ కృష్ణారెడ్డి,జొన్నల శివారెడ్డి,పిల్లి గంగాధరరావు,మంద్రు రాజు,కొల్లిపర జాన్సీ,కొల్లిపర నాగేశ్వరరావు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆపదలో ఉన్న వారిని ఆదుకోవటమే జనసేన లక్ష్యం

మాజీ స్పీకర్..జనసేన రాష్ట్ర పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్

**కొల్లిపర,జూలై 8 ప్రభాతవార్త:**

ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవటమే జనసేన లక్ష్యంగా పెట్టుకుందని మాజీ స్పీకర్..జనసేన రాష్ట్ర పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు.శనివారం మండల పరిధిలోని చక్రాయపాలెంలో మూత్రపిండాల సమస్యలో బాధపడుతున్న చందు సాయికుమార్ ను మనోహర్ పార్టీ నాయకులతో కలసి పరామర్శించి జనసేన పార్టీ తరపున రూ.10 లక్షల చెక్కును అందజేసారు.ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ ఇటీవల చక్రాయపాలెం పర్యటనలో పార్టీ నాయకులు చందు సాయికుమార్ మూత్ర పిండాలు దెబ్బతిన్నాయని తనకు తెలియజేసారన్నారు.ఈ విషయాన్ని పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్ళటం జరిగిందన్నారు.వెంటనే స్పందించిన పవన్‌కళ్యాణ్ రూ.10 లక్షల చెక్కును సాయికుమార్ కు ఇవ్వాలని చెప్పటంతో వెంటనే చెక్కును ఇవ్వటం జరిగిందన్నారు.కార్యక్రమంలో జనసేనపార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు,కన్వీనర్ కళ్యాణం శ్రీనివాస్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండారు రవికాంత్,తెనాలి,కొల్లిపర మండల అధ్యక్షులు దివ్వెల మధుబాబు,యర్రు వెంకయ్యనాయుడు,చక్రాయపాలెం ఎంపీటీసీ అమ్మిశెట్టి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు,



# మెట్ట పంటలు కళ కళ

**కొల్లిపర,ప్రభాతవార్త:**

నిన్న మొన్నటి వరకు వేసవి వడగాల్పులకు మెట్ట పంటలు తన రూపం కోల్పోయాయి.గత వారంరోజుల నుంచి వర్షపు జల్లులు పడుతూ ఉండటంతో మెట్టపైర్లు అయిన కంద,అరటి మొక్కలు



ఊపిరి అందుకుని కళకళలాడుతున్నయి.దీంతో రైతులు ఆనందం వ్యక్తం పరుస్తున్నారు.మండలంలో ఈ సంవత్సరం కంద,అరటి పంటలు ఎక్కువుగా సాగుచేసేందుకు మొగ్గుచూపారు.గత ఏడాది అరటి పంటకు మంచి ధరలు రాకపోయినప్పటికీ పసుపుసాగు కన్నా కొంతలో కొంత అరటిసాగు మేలని రైతులు ఎక్కువుగా ఈ పంటపై దృష్టిసారించారు.అదే విధంగా కొందరికి కంద పంట కూడా మంచి దిగుబడులు,ధరలు దక్కాయి.దీంతో రైతులు ఈ పంటలపై దృష్టిసారించారు.మండలంలో ఎక్కువుగా హనుమాన్‌పాలెం,దావులూరుపాలెం, కొల్లిపర,బొమ్మువానిపాలెం, తూములూరు,కొల్లిపర,పిడపర్తిపాలెం, మున్నంగి,వల్లభాపురం వంటి గ్రామాలలో ఈ పంటలు సాగుబడిలో ఉన్నాయి.



**కూరగాయ వంటల సాగుకు శ్రీకారం చుట్టిన రైతులు:**

మండలంలోని అన్నవరం, దావులూరుపాలెం గ్రామాలలో రైతులు వాతావరణం అనుకూలంగా ఉండటంతో కూరగాయలసాగుకు శ్రీకారం చుట్టారు.నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి విత్తనాలు నాటేందుకు సిద్ధం అయ్యారు.అన్నవరం పంటపొలాలలో అయితే బెండ,కాకర,బీరలు,పొట్లకాయల విత్తనాలు నాటుతున్నారు.వంగతోటలు సాగుకు ముందుగా పోసిన నారుమడిలో నుంచి నారుపీకి దావులూరుపాలెం,అన్నవరం,పిడపర్తిపాలెం,మున్నంగి,వల్లభాపురం పంట పొలాల్లో నాటుతున్నారు.

# పేదవాడి గుండె చప్పుడు వైఎస్సార్

**సత్తెనపల్లి, జూలై 8 ప్రభాతవార్త :** పేదవాడి గుండె చప్పుడు వైఎస్సార్ లని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. సంక్షేమ పథకాల బ్రాండ్ అంబాసిడర్ ఆయన అని తెలిపారు. శనివారం వైఎస్సార్ 74వ జయంతిని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యాలయంలో వై.ఎస్.విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తొలుత మహిళలకు కుట్టుమిషన్‌లను అందజేశారు. 13వ వార్డు, గ్రంథాలయం, తాలూకా సెంటర్, రైల్వేగేటు వద్ద ఉన్న విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంక్షేమ పథకాల అమల్లో వై.ఎస్. రెండు అడుగులు వేస్తే ఆయన తనయుడు సిఎం జగన్ వంద అడుగులు ముందుకు వేస్తున్నారని తెలిపారు. పేదల సిఎంగా వై.ఎస్.ను ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, 108 వంటి పథకాలు నిలిపాయన్నారు. ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు మంత్రి అంబటి రాంబాబు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, వైస్ ఛైర్మన్‌లు షేక్.నాగూర్‌మీరాన్, కోటేశ్వరరావు నాయక్, ఏఎంసి ఛైర్మన్ పెండెం బాబూరావు, పట్టణ కన్వీనర్ సహారా మౌలాలి, రూరల్ కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు, పక్కాల సూరిబాబు, అచ్యుత శివప్రసాద్, జైపాల్, నలబోతు శివన్నారాయణ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# డాక్టర్ వైఎస్సార్ పేద ప్రజల గుండె చప్పుడు..

ఎంపిపి కాలసాని వెల్లడి

**ఎ కొండూరు, జులై 8, ప్రభాత'వార్త' :** జన హదయ నేత పేదల గుండెల్లో కొలువైన డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేద ప్రజల గుండె చప్పుడు పి.కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు అన్నారు. 74 జన్మదిన వేడుకలను ఎ కొండూరు మండలం కంభంపాడు విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ఉన్న డాక్టర్ వైఎస్సార్ విగ్రహం వద్ద ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు (రాడ్) ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి నాగలక్ష్మి మాట్లాడుతూ డాక్టర్ వైఎస్సార్ రాష్ట్రానికి ప్రజలకు చేసిన సేవలు మానసపుత్రిక ఆరోగ్యశ్రీ ఆరోగ్య పరీక్షలు మరువలేమని అదే బాటలో వారి తనయుడు ప్రస్తుత సిఎం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమంలో ముందుకు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు గంధం వెంకన్న చౌదరి, దాసరి సతీష్, ఎంపిటిసి మెంబర్ కోట పుల్లారావు చిమట రామకృష్ణ (రేజా) వైసిపి నాయకులు జాలా ముత్తు, కొచ్చెర్ల రాజు తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

# డాక్టర్ వైఎస్సార్ పాలన స్వర్ణయుగం..

మాజీ ఎమ్మెల్యే దిరిశం పద్మజ్యోతి

**ఎ కొండూరు, జులై 8, ప్రభాత'వార్త' :**

దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలను ఎన్టిఆర్ జిల్లా తిరువూరు మాజీ ఎమ్మెల్యే దిరిశం పద్మజ్యోతి తిరువూరులో స్థానిక క్యాంప్ ఆఫీస్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దిరిశం పద్మజ్యోతి మాట్లాడుతూ డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి పరిపాలన స్వర్ణయుగమని, పేద ప్రజల కోసం ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు, పేద ప్రజలకు గుండె ఆపరేషన్‌లు ఉచితంగా ప్రవేశపెట్టిప్రజల ప్రాణాలను కాపాడాని పేదల డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల గుండెల్లో దేవుడిలా కొలువై ఉన్నారని, నేటికి పేద ప్రజలు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి తమ గుండెల్లో పెట్టుకొని పూజిస్తున్నారని ఆమె అన్నారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో తిరువూరు ఎమ్మెల్యేగా తాము వున్న సమయంలో మెట్ట ప్రాంత అభివృద్ధికి ఎక్కువ నిధులు కేటాయించి తనకు ఎంతో సహకరించారని పద్మజ్యోతి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధిని గుర్తు చేసుకున్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తనయుడు డైనమిక్ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తనకు రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే సీటు కేటాయిస్తే జగన్మోహన్‌రెడ్డి సహకారంతో మెట్ట ప్రాంత తిరువూరు నియోజక వర్గాన్ని రెట్టింపు అభివృద్ధికి బాటలు వేసి సస్యశ్యామలంగా చేస్తానని మాజీ ఎమ్మెల్యే పద్మజ్యోతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక అమ్మ ఐడియాస్ అనాధ ఆశ్రమంలో పద్మజ్యోతి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్ అభిమానులు, వైసిపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి మాజీ ఎమ్మెల్యే పద్మజ్యోతితో పాటు ఘనంగా నివాళులర్పించారు.

# సిఐ స్వర్ణలత కేసులో సినిమా ట్విస్టులు

## డాన్సులతో సోషల్ మీడియాలో హల్‌చల్-సినిమాలపై ఆసక్తి కారణంతోనే మోసాలు, నిందితులకు 14 రోజుల రిమాండ్, సిఐ స్వర్ణలతతో పాటుగా ఏఆర్ కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేసిన విశాఖ పోలీస్ శాఖ

**విశాఖ క్రైమ్- ప్రభాతవార్త:** విశాఖకు చెందిన మహిళా రిజర్వు ఎన్స్పెక్టర్ స్వర్ణలత కేసులో సినిమా ట్విస్టులు వెలుగులోకి వస్తున్నాయి. నోట్ల మార్పిడి కేసులో ఆమె అరెస్టు కావడం పోలీసు శాఖలో సంచలనంగా మారింది. రూ.2 వేల మార్పిడి వ్యవహారంలో దొరికిపోయిన సీఐ స్వర్ణలతకు సంబంధించి కీలక విషయాలు బయటపడ్డాయి. వృత్తిలో అనేక రకాల ఆరోపణలు ఎదుర్కొన్న ఆమె ప్రవృత్తి పరంగా వెండితెరపై మక్కువ ఏర్పర్చుకున్నారు. తాను నటిస్తున్న ఏపీ 31 చిత్ర నిర్మాణ వ్యవహారాల పర్యవేక్షణలోనూ స్వర్ణలత భాగస్వామి అయినట్లు సమాచారం. అందుకు అవసరమైన డబ్బుల కోసమే నోట్ల మార్పిడిలో కీలకంగా వ్యవహరించారా అనే విమర్శలు వస్తున్నాయి. కొందరు రియల్టర్లతోనూ ఆమెకు పరిచయాలు ఉన్నాయి. వారి నుంచి కమీషన్ నోట్ల మార్పిడిలో కీలకంగా వ్యవహరించారా అనే విమర్శలు వస్తున్నాయి. కొందరు రియల్టర్లతోనూ ఆమెకు పరిచయాలు ఉన్నాయి. వారి నుంచి కమీషన్ తీసుకున్న సీఐ స్వర్ణలత నోట్ల మార్పిడి చేసుకోవాలని చూసేవారికి కొన్ని ప్లాట్లు కూడా బుక్ చేశారన్న ఆరోపణలు ఉన్నాయి.సినిమాలపై ఆసక్తి... నోట్ల మార్పిడి వ్యవహారంలో బెదిరించి డబ్బులు గుంజిన కేసులో ఏఆర్ సీఐ స్వర్ణలత అరెస్టు కావడం సంచలనం సృష్టిస్తోంది. ఇది పక్కన పెడితే మేడం గారికి సినిమాలపై ఎంతో ఆసక్తి... దాంతోనే కొంత కాలంగా ఓ పాటకు డ్యాన్స్ చేశారు... ఆ సాంగ్ ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో హల్చల్ చేస్తుంది. సినిమాల్లో నటించాలనే మోజుతోనే తప్పులు చేసి చివరకు అరెస్ట్ అయ్యి జైలు పాలైనట్టు సంభందిత శాఖలోనే చర్చించుకొంటున్నారు. సిఐ స్వర్ణలతకు రిమాండ్ : విశాఖ పోలీస్ శాఖనగర ఆర్మడ్ రిజర్వు మహిళా ఆర్.ఐ (హోంగార్డ్స్) బి.స్వర్ణలతతో పాటుగా ఆర్మడ్ రిజర్వు కానిస్టేబుల్ ఎం.హేమ సుందర్ శుక్రవారం అరెస్టు అయిన విషయం విధితమే. క్రైమ్ కేసులో ఆరెస్టు చేసిన సదరు మహిళా ఆర్.ఐ, ఆర్మడ్ రిజర్వు కానిస్టేబుల్‌ను రిమాండ్‌కు తరలించడం జరిగిందని విశాఖ పోలీస్ శాఖ ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం పోలీసు శాఖా క్రమ శిక్షణా చర్యలలో భాగంగా ఇరువురిని సస్పెండ్ చేసినట్టు పేర్కొన్నారు.. నగర పోలీసు శాఖ చట్టప్రకారం తన విధులు నిర్వర్తిస్తుందనీ, కేసులు పరిష్కరించే క్రమంలో అందరితోనూ పారదర్శకంగా వ్యవహరిస్తూ, చట్ట వ్యతిరేక చర్యలు ఎవరు చేపట్టినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా ప్రజలకు నగర పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది.

# రాహుల్‌గాంధీని ప్రధాని చేయాలన్నది వైఎస్సార్ చివరి కోరిక

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని ప్రధానిగా చేయలన్నది వైఎస్సార్ చివరి కోరికను నెరవేర్చడమే మనం వైఎస్సార్‌కు అర్పించే నివాళి అని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క అన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ చూపించిన మార్గంలో ఆయన వేసిన బాటలో కాంగ్రెస్ నాయకులు పని చేయాలన్నారు. శనివారం వైఎస్సార్ జయంతిని సందర్భంగా పంజగుట్ట సర్కిల్ వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లా డుతూ వైఎస్సార్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవే శపెట్టారన్నారు. హైద రాబాద్ చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు వేయడంతో పాటు అంతర్జాతీయ విమానా శ్రయాన్ని పూర్తిచేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించా రన్నారు. మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్థితిగతులు అనుగుణంగా, భవిష్యత్తు తరాలకు బాటలు వేసిన గొప్పనాయకుడు వైఎస్ అన్నారు. ప్రజల గురించి ఆలోచించి రాజకీయాలకు అతీతంగా పనిచేసిన నాయకుడు అన్నారు. కెసిఆర్ కొత్తగా తీసుకుని వచ్చిన నాలుగు ప్రాజెక్టుల వల్ల ఇప్పటి వరకు ఎంత లబ్ధి జరిగిందన్నారు. ప్రజల కోసం పరిపాలన అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుందన్నారు.

**గాంధీభవన్.. సిఎల్‌పి కార్యాలయంలో**

దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతి వేడుకలను గాంధీభవన్, సిఎల్‌పి కార్యాలయాల్లో నిర్వహించారు. సిఎల్‌పి కార్యాలయంలో జరిగిన కార్యాక్రమంలో వైఎస్సార్ చిత్రపటానికి సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క, మాజీఎంపి కెవిపి రాం చంద్రరావుతోపాటు పలువురు నేతలు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా గాంధీభవన్‌లో కూడా వైఎస్సార్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పంజగుట్ట వద్ద జరిగిన కార్యక్రమంలో పిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, అంజన్‌కుమార్‌యాదవ్, పొన్నాల లక్ష్మయ్య, మల్లురవితో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# ధరలు నియంత్రించడంలో విఫలమైన ప్రభుత్వం తీరుపై ఆగ్రహం

సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చెరుకుమల్లి సింగా

**తెనాలి, జులై 8, ప్రభాత వార్త :** ఇబ్బడి, ముబ్బడిగా పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలతో పాటు టమోట, పచ్చిమిర్చి వంటి కూరగాయల ధరలు కూడా సామాన్య మధ్య తరగతి ప్రజలను తంటాలు పెడుతుంటే ధరలు నియంత్రించడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఐ నాయకులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర సిపిఐ పిలుపు మేరకు శనివారం స్థానిక శివాజీచౌక్ వద్ద రైతు బజారు ఎదుట సిపిఐ నాయకులు ఆందోళన చేపట్టారు. పెరిగిన టామోట, పచ్చిమిర్చి ధరలు, నిత్యావసర సరుకులు దరలు తగ్గించాలంటూ నినాదాలు చేశారు. కార్యక్రమానుద్దేశించి నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహనరెడ్డి కేంద్రంలో నరేంద్రమోదీ ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలను అన్ని విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో పాటుగా టమోట, పచ్చిమిర్చి వంటి కూరగాయల ధరలు కూడా సామాన్యులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ధరలు నియంత్రిస్తామని చెప్పిన పాలకుల కుటిల నీతి ప్రజలు గమనించాలన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి మద్దినేని కిరణ్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదవాడు బ్రతకడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమాలు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకున్న మరో చేత్తో సామాన్య మధ్య తగరగతి ప్రజలను వివిధ రూపాల్లో హరిస్తున్నారని ఆరోపించారు. పెరిగిన పెట్రోల్, డిజీల్, వంట గ్యాస్ ధరలతో పాటుగా పచ్చిమిర్చి, టమోట కూడా సామాన్యులకు అందుబాటులో లేకపోవడం ఈ ప్రభుత్వాల దోపిడి విదానానికి నిదర్శనం అన్నారు. తక్షణమే ప్రభుత్వం సబ్సిడీ ధరలకు నిత్యావసర సరుకులు, కూరగాయలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పాశం వెంకటేష్, సిపిఐ కొల్లిపర మండల కార్యదర్శి తుంగాల బాలస్వామి, ఎఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి చెన్నూరి సాయి, ఎఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి పల్నాటి నాగరాజు, ఎఐవైఎఫ్ కార్యదర్శి బిల్లా రాజేష్, కుంబా రవితేజ, సిపిఐ పార్టీ నాయకులు సోలా శేఖర్, యశ్వంత్, కళ్యాణ్, పవన్, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచిన హనుమాన్ చాలీసా

**తెనాలి,జులై 8, ప్రభాత వార్త :** హనుమాన్ భక్తులుగా తెనాలి ప్రాంతానికి సుపరిచితులైన వైకుంఠపురం ట్రస్టు బోర్డు మాజీ ఛైర్మన్ వుప్పల వరదరాజులు హనుమాన్ దీక్షా విరమణ క్రమంలో శనివారం శశి వేదిక సమావేశపు హాలులో అష్టగళ హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచే విధంగా నిర్వహించారు. గతంలో తెనాలిలో లక్ష హనుమాన్ చాలీసా పారాయణతో తెనాలి ప్రాంతానికి ఆధ్యాత్మిక చింతనలో గిన్నీస్‌బుక్‌లో అవకాశం కల్పించిన చరిత్రకు సూత్రదారిగా వుప్పల వరదరాజులు సమాజంలో ఆధ్యాత్మిక చింతనను పెంపొందించడంలో తమ వంతుగా కృషి చేస్తున్న నేపథ్యంలో అష్టగళ హనుమాన్ చాలీసా పారాయణ ప్రాధాన్యతను సంతరించుకుంది. వందలాది మంది భక్తులు కార్యక్రమంలో 11సార్లు హనుమాన్ చాలీసా పారాయణ చేసి తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. అనంతరం పవనసుత హనుమాన్ అభిషేక పూజలు, సహస్ర నామార్చన, హారతి కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమానుద్దేశించి వుప్పల వరదరాజులు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన ద్వారానే సమాజంలో శాంతి, సౌబాగ్యాలు పరిడవిల్లుతాయని ప్రతి భక్తుడు ప్రతిరోజు కొంత సమయాన్ని దైవారాధనకు కేటాయించడం ద్వారా వారి కుటుంబాల్లో శాంతి సౌభాగ్యాలు పెంపొందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ భజన మండలి, శారదా సంగీతాలం, విద్యార్థులు, పంచముఖ ఆంజనేయస్వామి అర్చక స్వామి ఆర్.వి.కిరణ్ తదితర భక్త మండల సభ్యులు పాల్గొన్నారు.



# మూడు దశాబ్దాల రాజకీయ చరిత్రలో ఓటమి ఎరుగని నేత వైఎస్సార్

**తెనాలి,జులై 8 ప్రభాత వార్త :** మూడు దశాబ్దాల రాజకీయ చరిత్రలో ఓటమి ఎరుగని నేతగా ప్రజాప్రతినిధిగా ముఖ్యమంత్రిగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల హృదయాల్లో తమ స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారని దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతిని పురస్కరించుకుని ఆయన అభిమానులు ఘనంగా నివాళులర్పించారు. స్థానిక త్రీటౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో అమరవీరుల స్థూపాల ప్రాంగణంలో గల వైఎస్ రాజశేఖరరెడ్డి కాంస్య విగ్రహానికి పలువురు వైసిపి నాయకులు, కొండవీటి సేవా సమితి, పాలక వర్గం ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్, వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, పలువురు అధికార పార్టీ కౌన్సిలర్లు, మన్నవ ప్రభాకర్, కాకి దేవ సహాయం, అక్కిదాసు కిరణ్‌కుమార్, పేరం సంజీవరెడ్డి, కొల్లా గురునాధ గుప్తా, ఆవుల కోటయ్య, తాడిబోయిన రామయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఒన్‌టౌన్ పరిధిలో గంజాయి విక్రయ దారులు అరెస్టు

**తెనాలి,జులై 8 ప్రభాత వార్త :** మాదక ద్రవ్యాలతో యువత భవితను నిర్వీర్యం చేసే గంజాయి విక్రయ దారుల ఆట కట్టించే విషయంలో తెనాలిని గ్రంజాయి రహిత తెనాలిగా మార్చుకునే విషయంలో ప్రజలు తమ వంతు తోడ్పాటునివ్వాలని డిఎస్పీ బి.జనార్ధనరావు అన్నారు. ఒన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో తాజాగా పట్టుబడిన గంజాయి విక్రయదారుల వివరాలను వెల్లడించారు. ఒన్‌టౌన్ పరిదిలో ముత్తెంశెట్టిపాలెం కబేళా వంతెన వద్ద గంజాయి అమ్ముతున్న విక్రయం ఒన్‌టౌన్ సిఐ చంద్రశేఖర్ దృష్టికి రావడంతో శుక్రవారం తమ సిబ్బందితో నిఘా పెట్టి, అక్రమంగా గంజాయి అమ్మకానికి సిద్ధమైన ఇరువురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 1.5కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులు చినరావూరుకు చెందిన శెట్టి సందీప్, గౌడ కాలనీకి చెందిన యన్.గోపికృష్ణలు గుర్తించారు. వీరు కాకినాడ సమీపంలోని తుని ప్రాంతం నుండి గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసిన ఇరువురు గంజాయి మత్తుకు బానిసలై కొంత వారు ఉపయోగించుకుంటూ మిగిలినది విక్రయించే క్రమంలో పోలీస్ నిఘాలో పట్టుబడ్డారని డిఎస్పీ జనార్ధనరావు తెలిపారు. గంజాయి నుండి తెనాలికి విముక్తి కల్పించే విషయంలో సహకరించాలన్నారు. ఈ స్పెషల్ డ్రైవన్‌లో ఎస్ఐ ఉమామహేశ్వరరావు, ఎఎస్ఐ రత్నరాజు, హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్, పిసిలు బాబురావు, శ్రీనివాసరావు, షరీఫ్‌లను డిఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.




# హోటల్స్ అసోసియేషన్ రాష్ట్ర ట్రెజరర్‌గా ఈదర పూర్ణచంద్

**తెనాలి,జులై 8 ప్రభాత వార్త :** హోటల్స్ అసోసియేషన్‌లో బాధ్యతాయుతమైన ట్రెజరర్ పదవికి వన్నెతెచ్చే విధంగా తన వంతు సేవలను కొనసాగిస్తానని ఈదర పూర్ణచంద్ అన్నారు. శనివారం పట్టణంలోని రోటరీ క్లబ్ కార్యాలయంలో ఈదర పూర్ణచంద్ అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. హోటల్స్ అసోసియేషన్‌లో నాయకుడిగా అంచలంచలుగా రాష్ట్ర స్థాయికి ఎదిగిన ఈదర పూర్ణచంద్ సేవలను పలువురు రోటరీ సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా గణేష్‌యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి మాట్లాడుతూ ఈదర పూర్ణచంద్ విభిన్నమైన రంగాల్లో తమ ఉనికిని చాటుకుంటూ ఉన్నతమైన పదవుల్లో అవకాశం దక్కించుకోవడం అభినందనీయమని, మరింత మెరుగైన సేవలు అందిస్తూ మరెన్నో ఉన్నతమైన పదవులను అందిపుచ్చుకోవాలని మురళి ఆకాంక్షించారు. తనకు జరిగిన సత్కారం పట్ల ఈదర పూర్ణచంద్ స్పందిస్తూ చేసే పనిపట్ల కృషి, పట్టుదల, అంకిత భావం అలవర్చుకుంటే అసాధ్యాలను సుసాధ్యం చేయవచ్చని మహానీయులు చెప్పిన మంచి మాటలను ఆకలింపు చేసుకుని ఆ దిశగా తానెంచుకున్న రంగంలో ముందుకు వెళుతున్నానన్నారు. అలాగే లభించిన పదవికి వన్నె తెచ్చే విధంగా మెరుగైన సేవలు అందిస్తానని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ నూతన పాలక వర్గం పావులూరి రాంబాబు,నల్లూరి వెంకటేశ్వరరావు, కోగంటి జగదీశ్వరాంబ, కన్నెగంటి మురళి, షేక్ షలీమ్, సయ్యద్ నిజామ్, కనగాల నాగభూషణం తదితర సభ్యులు పాల్గొన్నారు.

# గంభీర్‌పై లక్నోఫ్రాంచైజీ ఓనర్స్ గుస్సా

**న్యూఢిల్లీ:** లక్నోసూపర్‌జెయింట్స్ తమ టీమ్ మెంటార్‌గా కొనసాగుతున్న టీమిండియా మాజీఓపెనర్ బిజెపి ఎంపి గౌతమ్ గంభీర్‌పై వేటువేసేందుకు సిద్ధం అవుతోంది. రెండుసీజన్లలో టీమ్ టైటిల్ అందుకోలేకపోవడంతోపాటు అనవసర గొడవలతో టీమ్‌ప్రతిష్టను దెబ్బతీస్తున్నాడని మేనేజ్‌మెంట్ గంబీర్‌పై ఆగ్రహంతో ఉంది. ఐపిఎల్ 2023 సీజన్ సందర్భంగా ఆర్సీబీ అభిమానులతోపాటు స్టార్‌ప్లేయర్ కోహ్లీతోగంభీర్ గొడవకు దిగడంపై లక్నో మేనేజ్‌మెంట్ కోపంగా ఉంది. గొడవ కారణంగా లక్నో ఫ్రాంచైజీని అభిమానించేవారికంటే ద్వేషించేవారే ఎక్కువయ్యారు. జట్టుకు ఈ సంఘటన తీరని నష్టం కలిగించిందని యాజమాన్యం ఆగ్రహంతో ఉంది. ఇప్పటికే సోషల్‌మీడియా ప్రతినిధిని మార్చారు. గంభీర్‌పై వేటు వేయడంపై ఆలోచనచేస్తున్నారు. ఇదే విషయమై గంభీర్‌ను కూడా వివరణ కోరనున్నారు ఐపిఎల్ 2024 మినీవేలం వరకూ తుదినిర్ణయం తీసుకుంటారని అంచనా. ఇతర జట్లకంటే ఐపిఎల్‌లో ఎల్ఎస్జీకి ఫ్యాన్స్ బేస్ చాలా తక్కువగా ఉందని కెప్టెన్ రాహుల్‌కూడా తడబడుతుండటంతో ఫ్యాన్స్ పెరగడంలేదని టీమ్ ఓనర్స్ గుర్తించారు. ఐపిఎల్‌లాంటి లీగ్స్‌కు ఫ్యాన్‌బేస్ చాలా అవసరమని గుర్తించిన ఎల్లెస్జీ ఫ్రాంచైజీ ఆదిశగా కూడా యోచనచేస్తోంది. మరోవైపు గంభీర్‌కూడా సార్వత్రిక ఎన్నికలు ఉండటంతో ఐపిఎల్ 2024కు దూరంగా ఉండాలనుకుంటున్నట్లు సమాచారం. ప్రస్తుతంఎంపిగా ఉన్న గంభీర్ మళ్లీ సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేసేందుకు యత్నిస్తున్నాడు. ఇదేక్రమంలో ఆతడు మెంటార్‌గా ఉండేందుకు సుముఖంగా లేనట్లు తెలుస్తోంది.



# పాక్ టీమ్ పర్యటన కోసం భారత్‌కు ప్రత్యేక బృందం




**కరాచి:** భారత్ వేదికగా ఈ ఏడాదిచివరిలో జరిగే వన్డే వరల్డ్‌కప్ షెడ్యూలు వచ్చేసింది. మెగా టోర్నీలో ఎలా ఆడాలో ఎలాంటి టీమ్‌ను ఎంపికచేయాలనే అంశాలపై అన్ని జట్లు ఇప్పటినుంచే వ్యూహాల్లో ఉన్నాయిదాయాది పాకిస్థాన్ మాత్రం ఈ టోర్నీలో పాల్గొనే విషయమై ఇప్పటివరకూ స్పష్టత ఇవ్వలేదు. అటు పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డుకూడా భారత్‌లోపర్యటించేందుకు ప్రభుత్వ అనుమతి తప్పనిసరి అని తేల్చింది. దీనితో పాక్‌ప్రధాని షెహబాజ్‌షరీఫ్ ఒక అత్యున్నతస్థాయి కమిటీని ఏర్పాటుచేసారు. విదేశాంగమంత్రి భిలావల్‌భుట్టో నేతృత్వంలోని కమిటీ ప్రపంచకప్‌కోసం భారత్‌లో పాక్ పర్యటించే విషయమై నిర్ణయించాల్సి ఉంటుంది. భారత్ పాకిస్థాన్‌లకుసంబంధించిన అన్ని అంశాలపై ఈకమిటీ చర్చించి తుది నివేదికనున ప్రధానికి అందించనుంది. పిసిబిలోపాక్‌ప్రధానికి పేట్రన్ ఇన్‌ఛీఫ్ హోదా ఉంది. ఈ కమిటీలో పాక్‌క్రీడల శాఖమంత్రి అహసాన్ మజారి, మరియం ఔరంగజేబ్, అసద్ మహమూద్, ఖమర్‌జమాన్‌కైరా, మాజీ దౌత్యాధికారి తారిక్ ఫాత్మీలు ఉన్నారు. భారత్‌కు ఒక ఉన్నతస్థాయి బృందాన్ని పంపి పాక్ మ్యాచ్‌లు ఆడే వేదికల్లో భద్రతపై పరిశీలించాలన మంత్రులు ఇప్పటికే పిసిబికి సూచించారు. పిపిబి తాత్కాలిక చీఫ్ జకా ఆష్రాఫ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సల్మాన్ తసీర్ డర్బన్‌లోజరిగే ఐసిసి సమావేశంలోపాల్గొనేందుకు శనివారం వెళ్లనున్నారు. భద్రతా కారణాలుచూపించి పాకిస్థాన్‌లో పర్యటించేందుకు భారత్ పదేపదే విముఖత వ్యక్తంచేస్తున్న విషయాన్ని వారు సమావేశంలో చర్చించారు. ఇరుదేశాలమధ్య ఉద్రిక్తతలు ఉన్న కారణంగా భారత్ పాక్‌లు ఐసిసి, ఆసియాకప్‌లలో మాత్రమే తలపడుతున్నాయి. అక్టోబరు 15న భారత్‌పాక్ మ్యాచ్ అహ్మదాబాద్‌లోని మోడీ స్టేడియంలోజరుగుతుంది.

## లీడ్స్ గ్రౌండ్‌లోని మెక్‌కల్లమ్‌కు నోఎంట్రీ

### హెడ్‌కోచ్‌తో సెక్యూరిటీగార్డు వాగ్వాదం

**లీడ్స్:** యాషెస్ సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్, ఆసీస్‌లమధ్య జరుగుతున్న మూడో టెస్టు ఆసక్తిగా సాగుతోంది. రెండోరోజు ఆటలో మొత్తం 11 వికెట్లు పడటంతో మ్యాచ్ మలుపులు తిరుగుతూ సాగుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో 26 పరుగుల స్వల్ప ఆధిక్యం సంపాదించిన ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో తడబడుతోంది. శుక్రవారం ఆటముగిసే సమయానికి 116/4తో నిలిచిన కంగారూ జట్టు 142 పరుగుల ఆధిక్యంలో ఉంది. ప్రస్తుతానికైతే ఆ జట్టుదే కాస్త పైచేయిగా కనిపిస్తోంది. మూడో టెస్టుప్రారంభానికి ముందు హెడ్డింగ్లీ స్టేడియం ప్రవేశ ద్వారం వద్ద ఎంట్రీపాస్‌లేదని ఇంగ్లండ్‌ప్రధాన కోచ్ బ్రెండన్ మెక్‌కల్లమ్‌ను లోపలికి అనుమతించలేదు. ఇంగ్లండ్ మీడియాలో ఈ నిలిపివేతపై భారీ కథనాలు వచ్చాయి. సరైన ఎంట్రీపాస్ లేకపోవడంతో మెక్‌కల్లమ్‌ను భద్రతా సిబ్బంది గేటువద్ద ఆపేసారు. డ్యూటీలో ఉన్న సెక్యూరిటీ గార్డ్ మెక్‌కల్లమ్‌ను గుర్తుపట్టలేదు. అంతేకాకుండా ఆతడితో వాగ్వాదానికి దిగాడు. దీనితో అక్కడగందరగోళ పరిస్థితి ఏర్పడటంతో సెక్యూరిటీ గార్డ్ తన ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడటానికి ప్రయత్నించారు. ఈక్రమంలో సహనం కోల్పోయిన మెక్‌కల్లమ్ తీవ్రపరిణామాలను ఎదుర్కొనాల్సి ఉంటుందనిభద్రతా సిబ్బందిని హెచ్చరించి అక్కడినుంచి ముందుకువెళ్లిపోయాడు.



## వింబుల్డన్‌లో అల్కరాజ్ హల్‌చల్

### ప్రీక్వార్టర్స్‌కు జెస్సికా, అజరెంకా

**వింబుల్డన్:** వరల్డ్ నంబర్‌వెన్ టాప్‌సీడ్‌ప్లేయర్ కార్లోస్ అల్కరాజ్ వింబుల్డన్‌లో దుమ్మురేపాడు. వరుసగా రెండో ఏడాది ఈ స్పెయిన్ యువకెరటం మూడోరౌండ్‌లోకి వచ్చాడు. పురుషుల సింగిల్స్‌లో రెండోరౌండ్ మ్యాచ్‌లో టాప్‌సీడ్ అల్కరాజ్ 6:4, 7:6, 6-3తో ఫ్రాన్స్‌కు చెందిన ముల్లర్‌ను ఓడించాడు. రెండున్నర గంటలపాటు సాగిన ఈమ్యాచ్‌లోప్రత్యర్థినుంచి ప్రతిఘటన ఎదురయినా ఆద్భుత ఆటతీరుతో అల్కరాజ్‌మూడు సెట్లలోనే మ్యాచ్‌ను ముగించాడు. ఈ మ్యాచ్‌లో ఐదు ఏస్‌లు సంధించిన అల్కరాజ్ 32 విన్నర్లుకూడా కొట్టాడు. మూడో రౌండ్ మ్యాచ్‌ల్లో ఎనిమిదవ సీడ్ ఇటలీకి చెందిన సిన్నర్ 3-6, 6-2, 6-3, 6-4తో ఫ్రాన్స్‌కు చెందిన హాలిస్‌పై విజయం సాధించారు. పోలెండ్‌కు చెందిన హుర్కాజ్ 7-6, 6-4, 6-4తో 14వ సీడ్ ఇటలీకి చెందిన ముసేటిని కంగుతినిపించాడు. మరోమ్యాచ్‌లో కజకిస్థాన్‌కు చెందిన బబ్లిక్ జర్మనీకి చెందిన మార్టెరర్‌పై నెగ్గి ప్రీక్వార్టర్స్‌లోకి ప్రవేశించాడు. అయితో సీడ్ గ్రీస్‌కు చెందిన సిట్సిపాస్ కష్టంగా రెండో రౌండ్ దాటాడు. హోరాహోరీపోరులో మాజీ ఛాంపియన్ బ్రిటన్‌కు చెందిన ఆండ్రీ ముర్రేపై గెలిచాడు. మహిళల సింగిల్స్‌లో బెలారస్ స్టార్ విక్టోరియా అజరెంకా తన జోరు కొనసాగిస్తోంది. ప్రీక్వార్టర్స్‌లోకి ప్రవేశించింది. మూడోరౌండ్ మ్యాచ్‌లో అజరెంకా రష్యాకు చెందిన కసకీనాను ఓడించింది. ఈమ్యాచ్‌లో 5సార్లు ప్రత్యర్థి సర్వీస్‌బ్రేక్‌చేసిన అజరెంకా18 విన్నర్లు సాధించింది. వింబుల్డన్‌లో మొదటిరెండురోజులు వర్షంరావడంతో తొలిరౌండ్‌మ్యాచ్‌లు మూడోరోజుకూడా కొనసాగాయి.



## కోహ్లీ, సచిన్‌లను మించిన బిలియనీర్ క్రికెటర్

**వదోదర:** క్రికెట్‌లో బిలియనీర్లు ఎవరంటే ముందుగా వచ్చేపేర్లు విరాట్‌కోహ్లీ, మహేంద్రసింగ్ ధోనీ, రోహిత్‌శర్మ ఇలా రకరకాల పేర్లు వస్తాయి. కోహ్లీ నికర ఆస్తి వెయ్యికోట్లు దాటిందంటారు. మాజీ దిగ్గజం సచిన్ టెండూల్కర్ నికర ఆస్తులు 1250 కోట్లు, ఎంఎస్‌ధోనీ ఆస్తివిలువ 1040 కోట్లు ఉంటుందన్న అంచనాలు జోరుగా ఉంటాయి. వీరందరికీ మించిన బిలియనీర్‌క్రికెటర్ మరొకరు వెలుగులోకి వచ్చారు. క్రికెట్‌లో సుదీర్ఘ అనుభవం ఎంతమాత్రం లేని ఆతనిపేరు సమర్‌జిత్ రంజిత్ సింగ్ గైక్వాడ్. ఆయన ఆస్థి విలువ సుమారు 20 వేలకోట్లకుపొఐమాటే. గైక్వాడ్‌కు ఇంత ఆస్థి రావడానికి కారణం ఆయన కుటుంబ నేపథ్యమే. వదోదర మహారాజు రంజిత్‌సింహ్‌ప్రతాప్‌గైక్వాడ్, శుభంగిరాజేల ఏకైక కుమారుడే సమర్‌జిత్‌సింగ్ గైక్వాడ్. 2012లో తన తండ్రి మరణానంతరం సమర్‌జిత్‌కు మహారాజుగా పట్టాభిషేకం జరిగింది. అతిపెద్దప్రైవేటు నివాసం అయిన లక్ష్మీవిలాస్‌ప్యాలెస్, మోతిబాగ్‌స్టేడియం, మహారాజ ఫతేసింగ్‌మ్యూజియంలకు ఇతడే యజమాని. 600ఎకరాలకుపైగా రియాల్టీభూములున్నాయి. గుజరాత్, వారణాసిలలో 17 దేవాలయాలు, ట్రస్ట్‌లను కూడా నిర్వహిస్తున్నారు. 2002లో వంకనేర్‌రాష్ట్రకుటుంబానికి చెందిన రాధికా రాజేని వివాహంచేసుకున్నారు. ఇద్దరుక ఉమార్తెలు 2014లో నవంబరులోభారతీయ జనతాపార్టీలోచేరారు. అయితేక్రియాశీల రాజకీయాలకు ఆయన దూరం. క్రికెట్‌పరంగాచూస్తే బరోడా తరపున 1987-89 మధ్య రంజీట్రోఫీలో ఆరుమ్యాచ్‌లు ఆడి 119 పరుగులుచేసాడు. అత్యధిక స్కోరు 65, మూడు క్యాచ్‌లు అందుకున్నాడు. బరోడా క్రికెట్ అసోసియేషన్‌కు అధ్యక్షుడుగా కూడా పనిచేసారు.

## గంగూలీ ఆన్‌లైన్ కోచింగ్

### 'సౌరభ్‌గంగూలీ మాస్టర్‌క్లాస్' యాప్ షురూ!



**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్ బిసిసిఐ మాజీ చీఫ్ సౌరభ్ గంగూలీకి పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. అయితే తన 51వ పుట్టినరోజు సందర్భంగా గంగూలీ కీలకప్రకటనచేసారు. సౌరభ్ గంగూలీ మాస్టర్‌క్లాస్‌పేరుతో యాప్‌ను అందుబాటులోకి తెచ్చి నాయకత్వ లక్షణాలపై ఆన్‌లైన్‌కోర్సు ప్రవేశపెడుతున్నట్లు ట్వీట్‌చేసాడు. 16 ఏళ్ల అంతర్జాతీయ క్రికెట్, పెద్దసంఖ్యలోమ్యాచ్‌లు ఆడిన అనుబశంతో నా 51వ పుట్టినరోజున కీలక నిర్ణయం తీసుకున్నా. నేను నేర్చుకున్న అంశాలను మీకోసం తీసుకొస్తున్నా సౌరభ్‌గంగూలీ మాస్టర్‌క్లాస్ అనే యాప్‌ద్వారా మొదటిసారినాయకతక్వంపై ఆన్‌లైన్‌కోర్సును అందుబాటులోకి తెస్తున్నట్లు వెల్లడించాడు. ఇందుకోసం కృషిచేసిన క్లాస్‌ప్లస్ ఎడ్‌టెక్ స్టార్టప్‌కు ధన్యవాదాలని చెప్పాడు. గంగూలీ నిర్ణయానికి మాజీ క్రికెటర్లు బిసిసిఐ ప్రధాన కార్యదర్శి జైషా అభినందిస్తూనే జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జైషాతోపాటు సురేష్‌రైనా, యువరాజ్‌సింగ్, వసీమ్ జాఫర్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. భారత్‌క్రికెట్‌కు నువ్వుధరించిన జెర్సీ, నువ్వాడిన కాలం ఎంతోప్రత్యేకం. టీమిండియాను ఉన్నతశిఖరాలకు చేర్చిన ఘనత సాధించిన కెప్టెన్‌గా చరిత్రిలో నిలిచిపోతావమని వసీమ్‌జాఫర్ అన్నాడు. సురేష్‌రైనా మాట్లాడుతూ మైదానంలోనూ, బయటా కూడా నువ్వు నిజమైన లెజెండ్ అని కొనియాడాడు.

# వాణిజ్యం

## పెప్సికోకు ఢిల్లీ హైకోర్టు షాక్

**న్యూఢిల్లీ, జూలై 8:** న్యూయార్క్‌కు చెందిన ప్రముఖ కంపెనీ పెప్సికో ఇంక్ ఢిల్లీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. కంపెనీ లేస్ పొటాటో చిప్‌ల కోసం ప్రత్యేయకంగా పండించిన బంగాళ దుంప రకానికి సంబంధించిన పేటెంట్‌ను రద్దు చేసిన ఆర్డర్‌పై పెప్సికో ఇంక్ చేసిన అప్పీల్‌ను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. మొక్కల రకాలు, రైతుల హక్కుల పరిరక్షణ అథారిటీ 2021లో పెప్సికో ఎఫ్‌సి5 బంగాళాదుంప రకానికి మంజూరు చేసిన మేథో రక్షణను ఉపసంహరించుకుంది. భారతదేశ నియమాలు విత్తన రకాలపై పేటెంట్‌ను అనుమతించడం లేదని పేర్కొంది. విత్తన రకంపై కంపెనీ పేటెంట్‌ను క్లెయిమ్ చేయలేమని రైతుల హక్కుల కార్యకర్త కవిత కురుగంటి వాదించడంతో పెప్సికో పేటెంట్ కవర్‌ను అథారిటీ తొలగించింది. పేటెంట్ కవర్ రద్దుపై పెప్సికో ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేసింది. అధికారిక నిర్ణయంపై పెప్సికో చేసిన అప్పీల్‌ను ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి నవీన్ చావ్లా జులై 5 నాటి ఉత్తర్వుల్లో తోసిపుచ్చారు. 'మాకు ఆర్డర్ గురించి తెలుసు, దానిని సమీక్షించే ప్రక్రియలో ఉన్నాము' అని పెప్సికో ఇండియా ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. 1989లో భారతదేశంలో మొట్టమొదటి పొటాటో చిప్ ప్లాంట్‌ను ఏర్పాటుచేసిన యుఎస్ స్నాక్స్, డ్రింక్స్ తయారీదారు పెప్సికో, ఎఫ్‌సి5 సీడ్ రకాన్ని రైతులకు సరఫరా చేసింది. దీనికి ప్రతిగా వారు తమ ఉత్పత్తులను కంపెనీకి స్థిర ధరకు కంపెనీకి విక్రయిస్తారు. పెప్సికో ఎఫ్‌సి5 రకాన్ని ప్రత్యేకంగా అభివృద్ధి చేసిందని కంపెనీపేర్కొంది. ఎఫ్‌సి5 రకం బంగాళాదుంప చిప్స్ వంటి స్నాక్స్ చేయడానికి అవసరమైన తేమను తక్కువగా కలిగి ఉంటుందని చెప్పింది. సాగుదారులు దాని పేటెంట్‌ను ఉల్లంఘించారని ఆరోపించింది. పేటెంట్ ఉల్లంఘనకు పాల్పడినందుకు కంపెనీ ఒక్కొక్కరి నుంచి 10 మిలియన్ రూపాయల కంటే ఎక్కువ పరిహారాన్ని డిమాండ్ చేసింది. నెలరోజుల్లోనే పెప్సికో రైతులపై దావాలను ఉపసంహరించుకుంది. పెప్సికో భారతదేశంలో పేటెంట్ ఉల్లంఘన సమస్యలను ఎదుర్కొంటున్న రెండవ అతిపెద్ద కంపెనీగా ఉంది.




## క్యాష్‌బ్యాక్స్, రివార్డ్స్‌పై జీఎస్టీ వడ్డింపు

**న్యూఢిల్లీ, జూలై 8:** క్రెడిట్ కార్డు వినియోగదారుల్లో దీని వినియోగంపై పలు అనుమానాలు ఉన్నాయి. కార్డు వినియోగించడం వల్ల వచ్చే రివార్డు పాయింట్లు, క్యాష్ బ్యాక్స్‌పై ఆదాయపు పన్ను ఉంటుందా అని అనుమానాలు ఉన్నాయి. చాలా ఫైనాన్స్ సంస్థలు వినియోగదారులను ఆకర్షించేందుకు కొనుగోళ్లపై తక్షణ రివార్డులపై పన్ను విధించబడుతుందని కస్టమర్లు గమనించాలి. వాటిని ఇన్‌కమ్ ఫ్రమ్ అదర్ సోర్సెస్ కింద వర్గీకరించబడతాయని గుర్తుంచుకోవాలి. ఎవరైనా కార్డుహోల్డర్ ఒక ఆర్థిక సంవత్సరంలో మొత్తం క్యాష్‌బ్యాక్ రూ.50వేలు దాటి పొందినట్లయితే అది పన్ను పరిధిలోకి వస్తుందని పన్ను నిపుణులు చెబుతున్నారు. క్రెడిట్‌కార్డు కంపెనీలు సాధారణంగా ఒక ఆర్థిక సంవత్సరంలో రివార్డులు లేదా రూ.5వేల కంటే ఎక్కువ క్యాష్‌బ్యాక్‌లపై 10శాతం చొప్పున టిసిఎస్‌ని మినహాయించు కుంటాయి. ఆదాయపు పన్ను చట్టంలోని వివిధ సెక్షన్ల కింద తగ్గింపులు, మినహాయింపులను క్లెయిమ్ చేయడం ద్వారా క్రెడిట్‌కార్డ్ రివార్డ్‌లపై పన్ను బాధ్యతను తగ్గించుకోవచ్చు. రానున్న కాలంలో క్రెడిట్ కార్డ్ ద్వారా చేసే కొనుగోళ్ల ద్వారా పొందే క్యాష్‌బ్యాక్‌పై ప్రభుత్వం కత్తెర వేసేందుకు జిఎస్‌టిని తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తోందని తెలుస్తోంది. గతంలో కార్డు ఛార్జీలు, ఫీజుపై మాత్రమే జిఎస్‌టి ఉండేది. చెల్లించాల్సిన మొత్తంపై మాత్రం వర్తించేది కాదు. కానీ ప్రస్తుతం క్యాష్‌బ్యాక్ తగ్గింపులు, రివార్డ్ పాయింట్లు, క్యాష్‌బ్యాక్‌లు, ఉచిత మెంబర్‌షిప్స్ వంటి ప్రయోజనాలను అందిస్తున్నాయి. అయితే క్రెడిట్ కార్డ్ వినియోగం ద్వారా పొందే ఆఫర్లను మార్కెటింగ్ బ్రాండింగ్ సర్వీస్‌పరిధిలోకి తీసుకురావాలని కూడా చూస్తోంది. దీనికి అనుగుణంగా జిఎస్‌టి పరిధిని విస్తరించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిసింది. కానీ దీనిపై ఇప్పటి వరకు అధికారిక ప్రకటన వెలువడలేదు.



## యుపిఐతో ఇ-రూపీ జోడీకి ఆర్‌బిఐ కసరత్తు!

**న్యూఢిల్లీ, జూలై 8:** యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ)తో సెంట్రల్ బ్యాంకు డిజిటల్ కరెన్సీ (సిబిడిసి) కలిసి పరస్పరం సహకారం పొందేందుకు భారతీయ రిజర్వ్ బ్యాంకు ప్రయత్నిస్తోంది. దీనికి సంబం ధించి ఆర్‌బిఐ డిప్యూటీ గవర్నర్ రవి శంకర్ ఓ సమావేశంలో వివరించారు. సిబిడిసి (ఇ-రూపీ) విస్తరణ కోసం యూపిఐతో కలిసి పనిచేసే అంశాన్ని పరిశీలిస్తున్నాం. ప్రస్తుతం దేశవ్యాప్తంగా చాలా మంది వద్ద క్యూఆర్ కోడ్‌లు ఉన్నాయి. ఇదే సమయంలో ప్రజల వద్ద, వ్యాపారుల వద్ద సిబిడిసి వంటి డిజిటల్ కరెన్సీ ఉంటే క్యూఆర్ కోడ్ ద్వారా నగదు లావాదేవీలు నిర్వహించవచ్చు. ఇప్పటికే 9 బ్యాంకులు ఈ విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. రాను న్న రోజుల్లో మరో మూడు-నాలుగు బ్యాంకులు కూడా ఆ దిశగా ప్రయత్నిస్తున్నా యని అన్నారు. సిబిడిసి అనేది నగదు కావడం మూలంగా ఆర్‌బిఐ యుపిఐ విధానం తరహాలో ఈ ప్రక్రియను వేగవంతం చేయకూడదని భావిస్తోంది. దీనివల్ల బ్యాంకుల్లో డిపాజిట్లపై ప్రభావం ఏర్పడుతుంది. తద్వారా వినియోగదారులు వినియోగం తగ్గిస్తారని రవి శంకరన్ తెలిపారు. ఆర్‌బిఐ గతేడాది డిసెంబర్ నుంచి డిజిటల్ రూపాయి సిబిడిసిని ప్రయోగాత్మకంగా ప్రారంభించింది. దశలవారీగా రిటైల్ విభాగంలోనూ దీన్ని అందుబాటులోకి తెచ్చిన ఇ-రూపీని ఎస్‌బిఐతో ఐసిఐసిఐ వంటి దిగ్గజ బ్యాంకులు కూడా అందుబాటులోకి తెచ్చాయి.

## హిందుస్థాన్ జింక్ మధ్యంతర డివిడెండ్

**ముంబై, జూలై 8:** హిందుస్థాన్ జింక్ లిమిటెడ్ 2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి డివిడెండ్‌ను ప్రకటించింది. ఒక్కో ఈక్విటీ షేరుకు రూ.7 మధ్యంతర డివిడెండ్‌ను ఇవ్వడానికి ఇటీవల జరిగిన బోర్డు మీటింగ్‌లో నిర్ణయించారు. కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో పేర్కొన్న దాని ప్రకారం, మధ్యంతర డివిడెండ్ చెల్లింపు తేదీ జులై 15, 2023గా పేర్కొంది. ఈ చెల్లింపు కారణంగా కంపెనీ మొత్తం రూ.2,957.72 కోట్లను తన షేర్‌హోల్డర్లకు చెల్లింపులు చేయనుంది. ఇంతకుముందు హిందుస్థాన్ జింక్ 2023 ఆర్థిక సంవత్సరంలో రూ.75.5 డివిడెండ్ ప్రకటించింది. గతమూడేళ్లలో కంపెనీ చేసిన అతితక్కువ మధ్యంతర డివిడెండ్ ప్రకటన కూడా ఇదే. హిందుస్థాన్ జింక్ లిమిటెడ్‌లో వేదాంత లిమిటెడ్ 64.92 శాతం వాటా కలిగి ఉంది. దీని ప్రకారం, వేదాంతలిమిటెడ్‌కు డివిడెండ్ రూపంలో రూ.1,920 కోట్లు లభిస్తాయి. హిందుస్థాన్ జింక్ షేర్లు ఈ యేడాది 4.7 శాతం పెరగ్గా, వేదాంత షేర్లు 11.1 శాతం పడిపోయాయి.



## ఇకపై మొబైల్‌తోనే క్యాష్ విత్‌డ్రా

**న్యూఢిల్లీ, జూలై 8:** డెబిట్ కార్డు మర్చిపోయినా, మొబైల్ ఉంటే చాలు ఏటిఎంలో డబ్బు విత్‌డ్రా చేసుకోవచ్చు. మొబైల్ ఫోన్ సాయంతో డబ్బు తీసుకొనే సదుపాయాన్ని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తీసుకొచ్చింది. యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ ద్వారా అన్ని ఏటిఎంలలో కార్డు రహిత నగదు ఉపసంహరణను ప్రవేశ పెట్టింది. దీంతో ఫోన్ పే, గూగుల్ పే వంటి యాప్స్ ద్వారా డెబిట్ కార్డు లేకపోయినా డబ్బు విత్‌డ్రా చేసుకోవచ్చు. ఫోన్ పే, గూగుల్‌పే వంటి యుపిఐ యాప్స్‌తో పాటు ఆయా బ్యాంకు యాప్స్‌ను కూడా వినియోగించొచ్చు. ఎస్‌బిఐ వినియోగదారులైతే, యోనో, ఐసిఐసిఐ బ్యాంకు హోల్డర్లయితే ఐమొబైల్ యాప్‌ను వినియోగించొచ్చు. ముందుగా సదరు ఎటిఎం యుపిఐ సదుపాయం పనిచేస్తుందో లేదో చూసుకోవాలి. మన ఫోన్‌లో ఇంటర్నెట్ సదుపాయం అందుబాటులో ఉందో లేదో చెక్ చేసుకోవాలి. తర్వాత ఎటిఎం స్క్రీన్‌పై విత్‌డ్రా సెక్షన్‌లో 'క్యూఆర్ క్యాష్ ఆప్షన్' ఎంచుకోవాలి. అప్పుడు తాత్కాలిక క్యూఆర్ కోడ్ జనరేట్ అవుతుంది. దీన్ని కేవలం ఒకసారి మాత్రమే వినియోగించుకొనేందుకు వీలుంటుంది. ఆ తర్వాత మీ యాప్‌లో ఉన్న క్యూఆర్ కోడ్ స్కానర్ ఆప్షన్ ఉపయోగించి ఎటిఎం స్క్రీన్‌పై ఉన్న క్యూఆర్‌కోడ్‌ను స్కాన్ చేయాలి. ఆ తర్వాత యుపిఐ పిన్ ఎంటర్ చేయడం ద్వారా లావాదేవీ పూర్తి చేయొచ్చు. నెలకు రూ.లక్ష వరకు యుపిఐ ఆధారంగా ఎటిఎంలో డబ్బు విత్‌డ్రా చేసుకోవచ్చని ఆర్‌బిఐ మార్గదర్శకాలను జారీచేసింది. బ్యాంకుల నియమ నిబంధనల ఆధారంగా రోజువారీ విత్‌డ్రా పరిమితులు ఉంటాయి. ఈ విత్‌డ్రా సమయంలో ఏదైనా అంతరాయం ఎదురై డబ్బు రాకున్నా వెంటనే దగ్గర్లో ఉన్న బ్యాంకులో తెలియచేయాలి. దీంతో కొద్దిరోజుల్లోనే ఆ డబ్బు తిరిగి మీ అకౌంట్‌లో జమ అవుతుంది.



## 2025 నాటికి దేశవ్యాప్తంగా ఇథనాల్ కలిపిన పెట్రోల్ పంపులు

**న్యూఢిల్లీ, జూలై 8:** దేశవ్యాప్తంగా ఇ20 పెట్రోల్‌ను విక్రయించే ఇంధన పంపుల సంఖ్యను పెంచే చర్యలు చేపడుతున్నట్లు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి అన్నారు. పెట్రోల్‌లో 20శాతం ఇథనాల్‌ను కలిపి విక్రయించే పెట్రోల్‌ను ఇ20గా పరిగణిస్తారు. 2025 నాటికి దేశవ్యాప్తంగా ఇ20 పంపులను అందుబాటులోకి తీసుకొస్తామని ఆయన తెలిపారు. ఈ యేడాది ఫిబ్రవరి మొదటి వారం నుంచి ఇ20 పెట్రోల్ పంపులను ప్రారంభించామని, ఇప్పటి వరకు మొత్తం 600 అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. మరో రెండేళ్లలో దేశంలోని అన్ని ప్రాంతాల్లో వీటిని విస్తరిస్తామని స్పష్టం చేశారు. 2013-14 సమయంలో పెట్రోల్‌లో ఇథనాల్ వాటా 1,53 శాతం నుంచి ఈ యేడాది మార్చి నాటికి 11.5 శాతానికి పెరిగింది. పరిమాణంపరంగా ఇథనాల్ కలిపిన పెట్రోల్ 38 కోట్ల లీటర్ల నుంచి 202-22 నాటికి 433.65 కోట్లకు చేరింది. బయో ఫ్యూయెల్ ఇంధనాన్ని విక్రయించే పెట్రోల్ పంపుల సంఖ్య 2016లో 29,890 నుంచి ఏకంగా 67,640కి పెరిగాయని మంత్రి పేర్కొన్నారు. కాగా 2025 నాటికి 20శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ విక్రయించాలని కేంద్రం లక్ష్యంగా ఉన్న విషయం విదితమే.

## హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వడ్డీరేట్ల పెంపు

**ముంబై, జూలై 8:** దేశంలోని అతి పెద్ద ప్రైవేట్ బ్యాంకు అయిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు రుణాలపై వడ్డీరేట్లను పెంచింది. బ్యాంకు నిర్ణయంతో రుణగ్రహీతలు ఇఎంఐని పెంచాల్సి వస్తోంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఎంసిఎల్‌ఆర్‌ని 15 బేసిస్ పాయింట్లు పెంచింది. ఓవర్‌నైట్ ఎంసిఎల్‌ఆర్ 15 బేసిస్ పాయింట్లు పెరిగి 8.25శాతానికి చేరుకుంది. అంతకుముందు 8.10 శాతంగా ఉంది. ఒక నెల ఎంసిఎల్‌ఆర్ 10 బేసిస్ పాయింట్ల పెంపుతో 8.20 శాతం నుంచి 8.30 శాతానికి పెరిగింది. మూడు నెలల రేటును 10 బేసిస్ పాయింట్లు పెంచి 8.60శాతానికి చేర్చింది. ఆరు నెలల రేటును 5 బేసిస్ పాయింట్లు పెంచి 80.90 శాతానికి పెంచింది. ఒక సంవత్సరం పైబడిన రుణాల ఎంసిఎల్‌ఆర్‌లో ఎటువంటి మార్పులేదు. యేడాది కాలపరిమితి కలిగిన ఎంసిఎల్‌ఆర్ ప్రస్తుతం 9.05శాతంగా ఉంది. ఎంసిఎల్‌ఆర్‌ను పెంచుతూ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు తీసుకున్న నిర్ణయం గృహ రుణ వడ్డీరేట్లను ప్రభావితం చేయదని బ్యాంకు తెలిపింది. ఎంసిఎల్ ఆర్ ఆధారంగా పాత వ్యక్తి గత రుణాలు, ఫ్లోటింగ్ ఆటో రుణాలు మాత్రమే వడ్డీరేటుపై ప్రభావం చూపుతాయి. బ్యాంకుల గృహ రుణాల రెపోరేటుతో అనుసంధానించి ఉంటాయి. ఎంసిఎల్ ఆర్‌ను పెంచుతూ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు నిర్ణయం తీసుకోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఎందుకంటే గత రెండు మానిటరీ పాలసీ కమిటీ సమావేశాల్లోఆర్‌బిఐ పాలసీ రేట్లలో ఎలాంటి మార్పు చేయలేదు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14